సప్తగిరి రియల్ ఎస్టేట్
క్లియర్ టైటిల్ డీలింగ్ మా ప్రత్యేకత.


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com


సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 194 వెల : 4 మంగళవారం 01 జూలై 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12







- మంటలు చెలరేగి పదిమంది దుర్మరణం
- వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు
- వివిధ ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స

## పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో

# భారీ పేలుడు

**సంగారెడ్డి,జూన్26:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9 గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి మిగతావి 2లో

# పాశమైలారం ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

● క్షతగాత్రులకు మెరుగైన వైద్యానికి ఆదేశం



**హైదరాబాద్,జూన్26:** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో పేలుడు ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాల న్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించిన వెంటనే వివరాలు ఆరా తీసారు. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడి పలువురు మిగతావి 2లో

# విధేయత..సీనియారిటికే ప్రాధాన్యం

● తెలంగాణ బిజెపి సారథిగా రామచంద్రరావు ● అందరినీ కలుపుకుని పోతానని వెల్లడి

● ప్రత్యక్ష ఎన్నికే మేలంటున్న రాజాసింగ్



**హైదరాబాద్,జూన్26:** తెలంగాణ భాజపా అధ్యక్షుడిగా ఎవరనే ఉత్కంఠకు తెరపడిం ది. ఈ పదవికి మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేరు ఖరారైంది. ఈ మేరకు నామినేషన్ వేయాలని పార్టీ అధిష్ఠానం ఆయన్ను ఆదేశించింది. మధ్యాహ్నం 2 గంటలకు రామచందర్‌రావు నామినేషన్ దాఖలు చేసారు. రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు ఎవరికి అప్పగించాలన్న విషయంపై భాజపా అగ్రనేతలు తీవ్ర మిగతావి 2లో

# అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

☛నక్సల్స్‌లో చర్చలు జరపాలంటే ప్రోత్సహించినట్లా..?

☛అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్



**/హైదరాబాద్,జూన్ 30:** కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమ వారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్ట్‌ల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్ట్‌ల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది' అంటూ్గ ÷ర్ అయ్యారు.శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ మిగతావి 2లో



# నేటి నుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

- తత్కాల్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి


**న్యూఢిల్లీ, జూన్ 30:** కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్‌బుకింగ్‌లో నిబంధనల అమలుపై రైల్వేబోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్ బుకింగ్‌లు అమలులోకి వస్తాయని తెలిపింది. జూలై 1నుంచి ఈ మార్పులు అమలు కానున్నాయని ఇప్పటికే ప్రకటించింది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి చేసిన రైల్వేశాఖ.. మిగతావి 2లో

# బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం

☛పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించండి

☛ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు ఉన్నాయి

☛కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం



**న్యూఢిల్లీ, జూన్ 30:** పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసిం ది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలిం చాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రది ంచడం అత్యవసరమని కమిటీ అభిప్రాయ పడింది. బనకచర్ల ప్రా జెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుం డా చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను నిపుణుల కమిటీ పరిశీలిం చింది. అయితే, 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన మిగతావి 2లో

# కర్ణాటకలో సిఎం మార్పు వ్యవహారం

- అంతా అదిష్టానం చేతిలో ఉందన్న ఖర్గే



**బెంగళూరు, జూన్ 30:** కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు జరగనుందని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు సీఎం పగ్గాలు కట్టబెట్టబోతున్నారని చర్చ మిగతావి 2లో

# ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

☛క్షతగాత్రులకు హరీష్ రావు పరామర్శ

☛మృతుల కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్



**హైదరాబాద్,జూన్ 30:** పరిశ్రమల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతోనే పాశమైలారం ప్రమాదం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ధ్వజమెత్తారు. పాశమైలారం పరిశ్రమ పేలుడు ఘటనపై మాజీ మంత్రి, హరీష్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. నేపాశమైలారం మిగతావి 2లో

# బిసిలంటేనే కాంగ్రెస్ పార్టీ

☛సిఎం రెడ్డి అయితే..అధ్యక్షుడు బిసి ☛బిజెపి బిసిలను వంచించిందన్న పొన్నం





**/హైదరాబాద్,జూన్ 30:** బీజేపీ పార్టీ బీసీల వ్యతిరేకని మరోసారి నిరూపించు కుందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముగ్గురు బీసీ ఎంపీలు ఉన్నా.. అలాగే అనేకమంది బీసీ సీనియర్ నేతలు ఉన్నా సరే.., అలాగే బీజేపీ అధ్యక్షుడు కావడానికి అన్ని అర్హతలు ఉన్నవారికి అధ్యక్ష పదవి ఇవ్వలేదని మండిపడ్డారు. గతంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి కనీసం సభాపక్ష నాయకుడుని కూడా బీసీలకు ఇవ్వలే దని ఆగ్రహించారు. తాజాగా మంత్రి బీసీల విషయమై స్పందిస్తూ.. బీసీల గురించి చర్చను లేవనెత్తారు. అంతే కాకుండా ఆయన బీజేపీ ఓ ఫ్యూడల్ పార్టీ అన్నారు. బీజేపీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరగలేదు. బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వెయ్యనివ్వకుండా అడ్డుకొని నిరంకుశత్వంగా వ్యవహరించారని అన్నారు. బీజేపీలో బీసీలకు అన్యాయం జరుగుతుందని మిగతావి 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పాశమైలారం ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పదిమిది మంది కార్మికులు మృతి చెందారు. ఘటనాస్థలంలో ఐదుగురు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. దీంతో క్షతగాత్రులకు సత్వర వైద్యం అందించాలని సిఎం ఆదేశించారు.

# అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

(మొదటి పేజీ తరువాయి)

రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ÷ర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎ ల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారం కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

# నేటి నుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

(మొదటి పేజీ తరువాయి)

జులై 1 నుంచి అమలులోకి తీసుకుని రావాలంటూ అన్ని జోన్‌ల మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేసింది. దీంతో అర్ధరాత్రి 12గంటల నుంచి పెంచిన రైల్వే ఛార్జీలు అమలులోకి రానున్నాయి. సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 500కి.మీ వరకు సాధారణ ఛార్జీలే ఉండనున్నాయి. 501 కి.మీ నుంచి 1500 కి.మీ వరకు టికెట్‌పై రూ.5; 201 కి.మీ నుంచి 2500 కి.మీ వరకు టికెట్‌పై రూ.10; 2501 నుంచి 3వేల కి.మీ వరకు టికెట్‌పై రూ.15 చొప్పున పెంచారు. ఆర్డినరీ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ఆర్డినరీ టికెట్లపై కి.మీకు అరపైసా చొప్పున పెంచగా.. మెయిల్/ఎక్స్‌ప్రెస్ (నాన్ ఏసీ) రైళ్లలో టికెట్లపై నాన్ ఏసీ ఫస్ట్, సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్ టికెట్లపై కి.మీకు ఒక పైసా చొప్పున పెంచారు. అలాగే, అన్ని రకాల రైళ్లలో ఏసీ అన్ని తరగతులకు కి.మీకు 2పైసలు చొప్పున పెంచుతున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీల్లో మాత్రం మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఇప్పటికే రిజర్వేషన్ చేసిన టికెట్లకు పెంచిన ఛార్జీలు అమలు కావని తెలిపింది.

# కర్ణాటకలో సిఎం మార్పు వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. రాజధాని బెంగళూరులో మీడియా ఈ అంశంపై ప్రశ్నించడంతో ఆయన సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రి మార్పు అంశం పార్టీ హైకమాండ్ చేతిలో ఉందని, పార్టీ హైకమాండ్‌లో ఏం జరుగుతుందనే విషయాన్ని ఏ ఒక్కరూ బయటికి చెప్పరని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఈ విషయంలో చర్య తీసుకునే హక్కు హైకమాండ్‌కు మాత్రమే ఉందని, కాబట్టి విషయాన్ని హైకమాండ్‌కే వదిలేద్దామని చెప్పారు. దీనిపై ఎవరూ అనవసరమైన సమస్యలు సృష్టించవద్దని ఆయన కోరారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు వార్తలు నిజమేనా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఖర్గే పైవిధంగా స్పందించారు. డీకే శివకుమార్ కర్ణాటక సీఎం కాబోతున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్‌ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం అదే విషయం చెప్పడంచర్చనీయాంశంగా మారింది. మరో రెండుమూడు నెలల్లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని హుస్సేన్ వ్యాఖ్యానించారు.

# సున్నం చెరువులో ఆక్రమణల తొలగించిన హైడ్రా

**హైదరాబాద్,జూన్ 30:** హైదరాబాద్ నగర పరిధి మాదాపూర్‌లోని సున్నం చెరువులో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 32 ఎకరాల విస్తీర్ణంలోని సున్నం చెరువులో భారీగా ఆక్రమణలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన

# పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# విధేయత..సీనియారిటీకే ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేర్లు బలంగా వినిపించాయి. ఈ క్రమంలో రామచందర్‌రావు పేరును ఖరారు చేశారు. ఆరెస్సెస్‌తో పాటు కొందరు సీనియర్ నేతలు ఆయన పేరును బలంగా ప్రతిపాదించినట్లు తెలిసింది. అధికార కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం, పార్టీని బలోపేతం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలను కొత్త అధ్యక్షుని ఎంపికలో పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఇకపోతే గత 40 ఏళ్లుగా పార్టీలో రామచంద్రరావు వివిధ హోదాల్లో పనిచేశారు. విద్యార్థి పరిషత్ నాయకుడిగా, లాయర్‌గా సేవలు అందించారు. ముందునుంచి పార్టీలో ఉంటూ సేవ చేసిన కారణంగా ఆయనను అధ్యక్ష పదవి వరించింది. అంతా కలిసికట్టుగా ముందుకెళ్తాం అని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు తెలిపారు. బిజెపి పార్టీలో ఆధిపత్య పోరు లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వివాద రహితుడుగా అవకాశం ఇచ్చిందని, 40 ఏళ్లుగా పార్టీకి చేస్తున్న సేవను అధిష్టానం గుర్తించిందని తెలియజేశారు. ఇప్పటికే ఆశావాహుల్లో అనేక మంది పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరును జాతీయ నాయకత్వం ఖరారు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నారు. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు వెల్లడించారు. ఇక తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నికకు సంబంధించి ఆది వారం నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ కేంద్రమంత్రి శోభా కరంద్లజే సమక్షంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. రామచందర్‌రావు నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీ నారాయణ స్వీకరించనున్నారు. పార్టీ విధేయుడిగా, సౌమ్యుడిగా గుర్తింపు పొందిన రామచందర్ రావుకే సంఘ్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది. మంగళవారం రామచందర్ రావు పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఇదిలావుంటే గోషామహల్ ఎమెల్యే మరోమరు సంచలన ప్రకటన చేశారు. తెలంగాణలో భాజపా అధ్యక్షుడి నియామకంపై ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలి. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం. తెలంగాణలో భాజపా అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలి' అని రాజాసింగ్ పేర్కొన్నారు.

# బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం

(మొదటి పేజీ తరువాయి)

తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయ పడింది. ఈ ప్రాజెక్టులో నీటి నిల్వపై కేంద్రంతో అధ్యయనం, రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమతులు, పర్యావరణ ప్రభావంపై అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతివ్వడానికి సాధ్యమవుతుందని నిపుణుల కమిటీ తేల్చి చెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటి అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది. కాగా, ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి చాలా ఫిర్యాదులు అందాయి. ఈ ప్రాజెక్టును మొదటి నుంచి తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. వెంటనే ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్రానికి ఫిర్యాదులు చేసింది. ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఏపీ పంపిన ప్రతిపాదనలను కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ పరిశీలించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కమిటీ.. అనుమతులు ఇవ్వడానికి తిరస్కరించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు ఇవ్వాలంటే గోదావరి ట్రిబ్యునల్ తీర్పు పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది. ప్రాజెక్ట్ పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించడం తప్పనిసరని పేర్కొంది. బనకచర్ల ప్రాజెక్ట్ గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమంటూ అనేక ఫిర్యాదులు వచ్చాయని కమిటీ వెల్లడించింది.

# ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

పారిశ్రామిక వాడలో ఘోర ప్రమాదంలో గాయపడినవారిని హరీష్ రావుతో పాటు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రావు కలిసి పటాన్ చెరులోని ధ్రువ ఆసుపత్రిని సందర్శించారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాదం జరిగి ఐదు గంటలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 150 మంది వరకు కార్మికులు ఉన్నారని, అయితే ఇప్పటివరకు 60 మంది ఆచూకీ లభించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. అస్పత్రిలో 11 మంది గాయపడిన వారు చికిత్స పొందుతుండగా.. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందన్నారు. వెంటనే మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందని.. దీనికోసం జిల్లాకు చెందిన ఎస్పీ, కలెక్టర్ లను ఫోన్ ద్వారా సంప్రదించి.. పరిస్థితి విషమంగా ఉన్న వారిని హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అంతేకాకుండా, ఈ ఘటనలో మరణించిన కార్మిక కుటుంబాలకు తక్షణమే రూ. కోటి ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వంను ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలు తమ బంధువుల ఆచూకీ లేక ఆందోళనకు గురవుతున్నాయని తెలిపారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కవిత విమర్శలు
- 17న రైల్ రోకో కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్,జూన్ 30:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా జూలై 17న రైల్ రోకో నిర్వహించిన తీరుతామని తేల్చిచెప్పారు. సోమవారం తన నివాసంలో సింగరేణి జాగృతి రూపొందించిన రైల్ రోకో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. బిసి సమాజం, తెలంగాణ జాగృతి, యుపిఎఫ్ పోరాటాలతోనే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు వేర్వేరు బిల్లులు పాస్ చేసిందని గుర్తు చేశారు. ఈ బిల్లులకు చట్టబద్ధత కల్పించేందుకు వెంటనే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకే తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జూలై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చామన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన రైల్ రోకో చేసి తీరుతామని తెలిపారు. రైల్ రోకోకు సింగరేణి జాగృతి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని వెల్లడించారు. బిసిల రిజర్వేషన్ల పెంపు, రైల్ రోకో అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. జూలై 16, 17, 18 తేదీల్లో ఎవరూ ప్రయాణాలు పెట్టుకోవద్దని ఎంఎల్‌సి కవిత మరోసారి విజ్ఞప్తి చేశారు. ÷ుంగరేణి కాలరీస్ సంస్థలో ఇంటర్నల్ సర్వేయర్ నోటిఫికేషన్ ఇవ్వాలని ఎంఎల్‌సి కవిత డిమాండ్ చేశారు. సింగరేణిలో పని చేస్తున్న కార్మికులు సర్వేయర్ కోర్సు పూర్తి చేసి డిజిఎంఎస్ నుంచి సర్టిఫికెట్లు అందుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సంస్థలో ఇంటర్నల్ సర్వేయర్ నోటిఫికేషన్ ఇవ్వలేదని, ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి సర్వేయర్ కోర్సు పూర్తి చేసిన వారి కోసం నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు.




# బిసిలంటేనే కాంగ్రెస్ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

మీ పార్టీ నాయకులే వాపోతున్నారు.. దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమాధానం చెప్తుందని ప్రశ్నించారు. ఇకపోతే, సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమ న్నారు. బీసీల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ.. ముఖ్యమంత్రి రెడ్డి ఉంటే, టీపీసీసీ అధ్యక్షుడిని బీసీని చేసుకున్నా మన్నారు. మేము ఒకవైపు కులగణన చేసుకొని బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ శాసన సభలో చట్టం చేసుకొని సామాజిక న్యాయం కోసం ముందుకుపోతుంటే.. బీజేపీ మరోసారి బీసీల గొంతు కోసిందని ఎద్దేవా చేశారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ బీసీల కోసం నినాదాన్ని ఎత్తుకున్నారన్నారు. తెలంగాణలో దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు న్యాయం జరిగేది కాంగ్రెస్‌తోనే సాధ్యం అంటూ తెలియచేశారు. గతంలో బీజేపీ అధ్యక్షుడు బీసీ నేత బండి సంజయ్ ఉంటే ఎన్నికల సమయంలో ఆయనను తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేసారని గుర్తు చేశారు.

# స్వేచ్ఛ ఆత్మహత్యలో పూర్ణ ప్రమేయం లేదు

- పూర్ణచందర్ అమాయకుడని భార్య స్వప్న వ్యాఖ



**హైదరాబాద్,జూన్ 30:** ప్రముఖ టీవీ చానల్ న్యూస్ యాంకర్ స్వేచ్ఛ వొటార్కర్ (40) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసులో నిందితుడు పూర్ణచందర్ భార్య స్వప్న తెరపైకి వచ్చారు. నా భర్త పూర్ణచందర్ నిర్దోషి, అమాయకుడని స్వప్న సంచలన వ్యాఖ్యలు చేశారు. పూర్ణ చందర్ ద్వారానే స్వేచ్ఛ తనకు పరిచయం అయిందన్నారు. అయితే, వారిద్దరి మధ్య సంబంధం గురించి ముందు తనకు తెలియదన్నారు. వారిద్దరి వ్యవహారం తెలిశాక పూర్ణను వదిలేశానని పేర్కొన్నారు. పూర్ణచందర్‌పై స్వేచ్ఛ కూతురు అరణ్య చేస్తున్న ఆరోపణలు అసత్యమని, అరణ్యను పూర్ణచందర్ సొంత కూతురిలా చూసుకున్నాడని స్వప్న వ్యాఖ్యానించారు. స్వేచ్ఛ నన్ను మానసికంగా టార్చర్ చేసిందని, స్వేచ్ఛ పూర్ణచందర్‌ను బ్లాక్‌మెయిల్ చేసిందని స్వప్న షాకింగ్ కామెంట్స్ చేశారు. నా పిల్లలను కూడా అమ్మా అని పిలవాలని భయపెట్టిందని స్వప్న వివరించారు. ÷ూగా, స్వేచ్ఛ వోటార్కర్ ఆత్మహత్య కేసులో పూర్ణచందర్‌ను పోలీసులు నిన్న అరెస్ట్ చేశారు. అతడి వేధింపుల కారణంగానే తమ కూతురు మరణించినట్టు చిక్కడపల్లి పోలీసులకు స్వేచ్ఛ తండ్రి ఫిర్యాదు చేయడంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఈ నేపథ్యంలోనే నిందితుడు పూర్ణచందర్ రాసిన లేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. స్వేచ్ఛ, నేను స్నేహితులుగా ఉండేవాళ్లం. ఐదేళు

# కెమికల్ ఫ్యాక్టరీలో బ్లాస్ట్



**పటాన్ చెరు** పాశమైలారంలోని సీగాచీ కెమికల్ ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలి పలువురు కార్మికులు మరణించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన గురించి సంగారెడ్డి కలెక్టర్, జిల్లా ఎస్పీలతో రేవంత్ ఫోన్ లో మాట్లాడారు.. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.. సహాయ కార్యక్రమాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. 20మందికిపైగా కార్మికులు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. కంపెనీలో మంటలు భారీగా ఎగిసిపడినట్లు తెలుస్తోంది. పరిశ్రమలో మరికొందరు కార్మికులు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో గాయపడిన కార్మికుల్ని హుటాహుటిన దగ్గరలో ఉన్న ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది.. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. కంపెనీలో చెలరేగిన మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు.పోలీస్ వాహనానికి ఘోర రోడ్డు ప్రమాదం.. బయలు దేరిన 15 నిమిషాల్లోనే దారుణం..ఈ ప్రమాదంపై ముఖ్యమంత్ రేవంత్ రెడ్డి ఆరా తీశారు.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారుల్ని ఆదేశించారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితిని జిల్లా కలెక్టర్, ఎస్పీలు పర్యవేక్షిస్తున్నారు. హైడ్రా నుంచి రెస్క్యూ టీమ్‌లు అక్కడికి చేరుకున్నాయి. భారీ క్రేన్లను కూడా అక్కడికి రప్పించారు.. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అలాగే ఈ ప్రమాదం తర్వాత దట్టమై పొగ, వాసనలు వస్తున్నాయి.. జనాలు ఆ ఫ్యాక్టరీ వైపు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు.కెమికల్ ఫ్యాక్టరీలో ఈ పేలుడు తీవ్రతకు రియాక్టర్ ఉన్న భవనం కుప్పకూలింది. పక్కనే ఉన్న మరో భవనానికి బీటలు వచ్చాయంటే ప్రమాద తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఘటన జరిగిన ప్రాంతాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఫ్యాక్టరీలో పేలుడు తర్వాత మంటలు చెలరేగగా.కొనసాగుతున్న రెస్క్యూ సీగాచి కెమికల్స్ లో రియాక్టర్ పేలుడు దాటికి పరిశ్రమలో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి.. కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు మంటల్లో చిక్కుకున్నారు. ప్రొడెక్షన్ భవనం కుప్పకూలింది.. కంపెనీ బస్సులు సైతం పాక్షికంగా దెబ్బతిన్నాయి. కంపెనీ నుంచి దట్టమైన పొగతోపాటు ఘాటైన రసాయన వాసనలు వెలుడుతుండడంతో స్థానికంగా వాయు కాలుష్యం ఏర్పడింది. వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. పరిశ్రమ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కార్మికుల కుటుంబ సభ్యులు పరిశ్రమ వద్దకు చేరుకుంటున్నారు. ఫైర్, డిజాస్టర్ రెస్క్యూ టీమ్ ఇంకా రెస్క్యూ కొనసాగిస్తున్నాయి. ఘటన స్థలానికి స్థానికులు ఎవరూ రావద్దని పోలీసుకు హెచ్చరికలు జారీ చేశారు. మీడియాకు సైతం ఆంక్షలు పెట్టారు.. కార్మికులు పరుగులు తీశారు. కొందరు కార్మికులు మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ ఘటన గురించి తెలియగానే కార్మికుల కుటుంబసభ్యులు ప్రమాదం జరిగిన కంపెనీ దగ్గరకు చేరుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. గతంలో కూడా పతాన్‌చెరు సమీపంలోని ఫ్యాక్టరీలలో ప్రమాదాలు జరిగాయి. గాయపడిన వారికి మెరుగైన వైద్యసాయం అందించాలని అధికారులను కోరారు. అలాగే మృతి చెందిన కార్మిక కుటుంబాలను ఆయన తన సానుభూతిని తెలిపారు.

# సిరిపురం పాల సంఘం ఎన్నికల బహిష్కరణ



**రామన్నపేట, జూన్ 30 :** రామన్నపేట మండలంలోని సిరిపురం ప్రాథమిక పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నికలను రైతులు బహిష్కరించారు. సోమవారం సిరిపురం గ్రామంలోని ప్రాథమిక పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం భవనంలో ఎన్నికల అధికారిగా కందిమల్ల జోగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ఏర్పాట్లు చేశారు. మొత్తం 63 ఓట్లు ఉండగా దీనిలో గత పాలకవర్గం అనర్హులైన, పాలు పోయని రైతుల పేర్లు నమోదు చేసి ఓటు హక్కు కల్పించారని, రోజు పాలు పోసే అర్హులకు ఓటు హక్కు కల్పించలేదని ఆరోపిస్తూ రైతులు ఓటింగ్‌లో పాల్గొనలేదు.అర్హులైన రైతుల పేర్లను నమోదు చేసి ఓటు హక్కు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ముందు తమకు న్యాయం చేయాలని రైతులు నిరసన వ్యక్తం చేశారు. పాల సంఘంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని నినందించారు. ఓటు హక్కును ఎవరూ వినియోగించుకోక పోవడంతో పాలకవర్గ కమిటీని రద్దు చేయడం జరుగుతుందని ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇది ప్రజా పాలనా లేక పోలీస్ పాలనా? : మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్



**ఇల్లెందు, జూన్ 30 :** ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసనలు కూడా తెలిపే హక్కు లేదా? ఇది ప్రజా పాలనా లేక పోలీస్ పాలనా అని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్ట్ నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు సోమవారం చలో పూసుగూడెం నిరసన కార్యక్రమానికి తరలి వెళ్లిన ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, పార్టీ వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్ ని పోలీసులు మార్గ మధ్యంలోనే అడ్డుకున్నారు. ఈ చర్యను నిరసిస్తూ వారు మాట్లాడారు. అపర భగీరథుడు మాజీ సీఎం కేసీఆర్ రూ.3,200 కోట్లతో సీతారామ ప్రాజెక్టని రూపకల్పన చేస్తే నేడు అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాజెక్టని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ వైఫల్యం మీద ప్రశ్నించినా అధికార పార్టీ కంటే ముందు పోలీస్ వారు ప్రత్యక్షం అవడాన్ని చూస్తుంటే బీఆర్ఎస్ అన్నా, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్నా వెన్నుల్లో కాంగ్రెస్ పార్టీకి వణుకు పుడుతుందన్నారు. ప్రజా పాలన అని చెప్పి పోలీసులతో పరిపాలన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సీతారామ ప్రాజెక్ట్ జలాలను ఇల్లెందు నియోజకవర్గానికి తరలించకుండా ఆంధ్రాకి తరలించి జలదోపిడి చేయాలని చూస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, పోలీస్ కేసులుత తమను ఆపలేవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవిలాల్ నాయక్, ఇల్లెందు మండలాధ్యక్షుడు శీలం రమేశ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర్ భావ్ సింగ్ నాయక్, పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, సోషల్ మీడియా విభాగం యువజన నాయకుడు గిన్నారపు రాజేశ్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, సోషల్ మీడియా అండ్ యువజన విభాగం ఎంటెక్ మహేందర్, పట్టణ నాయకులు నారపాక వసంతరావు, సుందరగిరి శీను, పట్టణ యువజన నాయకులు లలిత్ కుమార్ పాసి, తోటకూర శ్రీకాంత్, వంగ సునీల్, ఎస్.కె చాంద్ పాషా, మునిగంటి శివ, మండల యువజన నాయకులు భూక్య సురేశ్, మూలగుండ్ల ఉపేందర్ రావు, చిన్నారి, వార రమేశ్, కొండూరు రవికాంత్, మీరజ్ బేగ్, జయరాం, టేకులపల్లి మండల నాయకులు, మాజీ సర్పంచులు జబ్బ విజయలక్ష్మి, బానోతు రవికుమార్, ఆమెడా రేణుక, బానోతు నాగేందర్, మాలోత్ నివాస్, బోడ రమేశ్ పాల్గొన్నారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్‌లో ఉద్యోగాలు కల్పించాలని వీర్లపాలెం గ్రామస్తుల ఆందోళన



**దామరచర్ల,జూన్ 30 :** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలోని యాదాద్రి పవర్ ప్లాంట్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ వీర్లపాలెం గ్రామస్తులు సోమవారం ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు. తమ సమస్యలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌కు తెలిపేందుకు బయల్దేరిన సుమారు 400 మందిని దామరచర్ల శివారులో వాడపల్లి పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గ్రామస్తులు రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. మిర్యాలగూడ రూరల్ సీఐ ప్రసాద్, వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి గ్రామస్తుల సమస్యలను తెలుసుకుని రహదారిపై ఆందోళన చేయడం సరికాదని, స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో అధికారులతో చర్చిస్తామని తెలుపడంతో గ్రామస్తులు ఆందోళన విరమించి తాసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు.కార్యాలయం వద్ద గ్రామస్తులు ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నాయబ్ తాసీల్దార్ సైదులుకు అందజేశారు. గ్రామస్తుల సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని తెలుపడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. యాదాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు సమయంలో నిర్వహించిన ప్రజాభిప్రాయం సేకరణలో అధికారులు బాధిత వీర్లపాలెం గ్రామంలో ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని, కుటుంబానికి రూ.5 లక్షల నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇంతవరకు తమ గ్రామానికి ఎలాంటి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, పలుమార్లు అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

# ఎన్నికల హామీలు అమలు చేయాలి



**సిరిసిల్లటౌన్, జూన్ 30 :** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం శాంతియుత దీక్ష కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో నాయకులు ఈ దీక్షా శిబిరానికి మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, ప్రతీ నెల రూ.25వేల ఫించన్ అందించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉద్యమకారుల కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి రూ.10వేల కోట్లు కేటాయించాలన్నారు. ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపునకు కమిటీ ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో 20 శాతం కేటాయించాలని, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఉద్యమకారులను ఆదుకుం టామని అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా కనీసం తమ సమస్యలపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ డిమాండ్లను పరిశీలించి వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్, తంగళ్లపల్లి మండల కన్వీనర్ కందుకూరి రామాగౌడ్, నాయకులు బింగి ఇజ్జగిరి, మామిడాల రమణ, కొండ శంకర్, కొక్కుల ఆంజనేయులు, గుజ్జె దత్తాద్రి, సబ్బనిశాంత మోత్కు తార, కర్నె లక్ష్మి, చిలుక శారద పాల్గొన్నారు.

# కోల్‌కతా సామూహిక అత్యాచార నిందితుడుకోల్‌కతా:



**కోల్‌కతా** న్యాయ కళాశాలలో జరిగిన అత్యాచార ఘటన కేసులో 31 ఏళ్ల నిందితుడు మనోజిత్ మిశ్రాను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే అతనిపై గతంలోనూ కేసులు ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో అతను ఓ పోలీసును కొట్టాడు. ఆ తర్వాత అతనికి ఆ కేసులో బెయిల్ మంజూరీ చేశారు. ఓ ఏటీఎం వద్ద విధులు నిర్వర్తిస్తున్న గార్డుతో మనోజిత్ గొడవ పడ్డాడు. ఆ సమయంలో పోలీసుల్ని పిలిచాడు గార్డు. అక్కడకు వచ్చిన పీసీఆర్ ఆఫీసర్‌పై మిశ్రా చేయి చేసుకున్నాడు.గత ఏడాది సెప్టెంబర్‌లో ఓ విద్యార్థిని చంపేందుకు మనోజిత్ ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఆ ఘటన తర్వాత అతను కాలేజీ రావడం మానేశాడు. తృణమూల్ కాంగ్రెస్ ఛాత్ర పరిషత్ సౌత్ కోల్‌కతా డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మనోజిత్ మిశ్రా చేశాడు. సౌత్ కోల్‌కతా లా కాలేజీ క్యాంపస్ సామూహిక అత్యాచార ఘటనలో ప్రధాన నిందితుడు.సామూహిక అత్యాచార ఘటనపై విశ్లేషణ చేపట్టేందుకు బీజేపీకి చెందిన నలుగురు సభ్యులు నిజ నిర్ధారణ కమిటీ ఇవాళ కోల్‌కతా చేరుకున్నది. మాజీ కేంద్ర మంత్రులు సత్‌పాల్ సింగ్, మీనాక్షి లేఖీ, బిప్లబ్ కుమార్ దేబ్, మన్నన్ కుమార్ మిశ్రా ఉన్నారు. కాలేజీ వెళ్లేందుకు తమకు పర్మిషన్ దొరకలేదని బిప్లబ్ తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు ఈ ఘటనపై రిపోర్టు ఇవ్వనున్నట్లు చెప్పారు.అత్యాచార బాధితురాలి తరపున న్యాయవాది అరిందమ్ కంజిలాల్ వాదించారు. నిందితులకు 20 ఏళ్ల జైలు శిక్ష విధించాలన్నారు. బెంగాలీ పోలీసులు నిందితులను త్వరగా అరెస్టు చేసినట్లుతెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు కేయూ భూములు కేటాయించొద్దు : విద్యార్థి సంఘాల నాయకులు



**హనుమకొండ చౌరస్తా, జూన్ 30 :** కాకతీయ యూనివర్సిటీకి చెందిన భూములను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంటగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి కేయూ భూములు కేటాయించవద్దని విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. సోమవారం యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల బాధ్యులు ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, డీఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, పిడిఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, బీఆర్ఎస్వీ యూనివర్సిటీ ఇంచార్జి జెట్టి రాజేందర్, పీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జయసూర్య, బీఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు శివ, ఎఐడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షుడు మధు, ఎస్ఎస్‌యు జిల్లా అధ్యక్షుడు సాయిలు మాట్లాడారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి యూనివర్సిటీ భూములను కేటాయించడానికి పాలకమండలి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని, అన్యాక్రాంతానికి గురైన యూనివర్సిటీ భూములను తిరిగి స్వాధీనపర్చుకొని, హద్దులు నిర్ణయించి యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. కబ్జాలకు గురైన యూనివర్సిటీ భూము లను స్వాధీనం చేసుకుని యూనివర్సిటీకి అప్పచెప్పాల్సిన యూని వర్సిటీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు .వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చాలా ప్రాంతాలలో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ యూనివర్సిటీ భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టడం దుర్మార్గమన్నారు. అనంతరం పరీక్షల నియంత్రణాధికారి కట్ల రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర గర్ల్స్??కన్వీనర్ మాస్ సావిత్రి, డీఎస్ఎ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అజయ్, బీఆర్ఎస్వీ నాయకులు పస్తం అనిల్, కొత్తూరు రోహిత్, పాలబోయిన రాజు, జువాజీ, శ్రీజిత్ పాల్గొన్నారు.

# కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌కు అఖిలపక్ష నాయకుల వినతి



ఇల్లెందు, జూన్ 30 : ఇల్లెందు పర్యటనకు వచ్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌ను అఖిలపక్షం నాయకులు కలిసి పలు సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ జెకె 5 విస్తరణ పేరుతో మొదలు పెడుతున్న ఓసిలో తమ ప్రాంతం ఉందని, దీంతో ఇండ్లు, పొలాలు కోల్పోతూ నిర్వాసితులుగా మారుతున్నట్లు తెలిపారు. ఇక్కడ సర్వే చేసిన ఇళ్లకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలన్నారు. గతంలో జెకె 5 ఓసి నిర్వహణలో వారికి ఆర్ అండ్ ఆర్ వర్తింపజేసినట్లు తెలిపారు. అదే విధంగా తమకు అందివ్వాలని కోరారు.ఎఫెక్ట్ ఏరియాలో ఉన్న ప్రాంతాలను సింగరేణి దత్తత తీసుకోవాలని ముందుగా వాటిని ప్రభుత్వానికి అప్పజెప్పి పట్టాలు ఇప్పించాలన్నారు. అలాగే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు పిల్లలు ఉంటున్న క్వార్టర్స్ ను వారికి కేటాయించాలన్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్‌లో చేపట్టబోయే టెండర్లలో వారికి అవకాశం కల్పించాలన్నారు. స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఎఫెక్ట్ ఏరియాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సింగరేణి సంస్థకు దిశా నిర్దేశం చేయాలని వారు కలెక్టర్‌ను కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్ని ఇల్లులు పోతున్నాయని, వ్యవసాయ భూమి ఎంత పోతుందని అడుగగా 250 పైగా ఇండ్లు, వ్యవసాయ భూములు పోతున్నట్లు చెప్పారు. అలాగే దాదాపు 1,800 కుటుంబాలు ఎఫెక్ట్ ప్రాంతంలో ఉన్నాయని తెలిపారు. ఈ అంశాలను పరిశీలించి త్వరలో సింగరేణి అధికారులతో మాట్లాడనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చినట్లు కమిటీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సురేందర్, మాజీ సర్పంచ్ ధనసరి స్రవంతి, వడ్ల శ్రీను, యెట్టి హరికృష్ణ, చాందావత్ రమేశ్‌బాబు, ధనసరి రాజు, భాస్కర్, మంచాల వెంకటేశ్వర్లు, క్లింట్ రౌచ్, గుగులోత్ కృష్ణ ,సుల్తానా, మొగిలి, లాలు, నాని, శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

# తమ కొడుకు మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి’



**కొత్తగూడెంఅర్బన్, జూన్ 30 :** తమ కొడుకు మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత తల్లిదండ్రులు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. వివరాలిలా ఉన్నాయి. లక్ష్మీదేవిపల్లి మండలంలోని అశోక్‌నగర్ కు చెందిన హరి, ప్రశాంతి దంపతుల కుమారుడు సోమశేఖర్ (15) గడిచిన మే నెలలో ముర్రేడు వాగులో తమ బంధువుల పిల్లలతో కలిసి ఈతకు వెళ్లాడు. కాగా అదే వాగులో పలువురు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్ల కారణంగా షాక్‌కు గురై అక్కడికక్కడే చనిపోయాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ఈత రాక బాలుడు మృతిచెందినట్లు వెల్లడించారు. అయితే దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసిన బాలుడి తల్లిదండ్రులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.తమ కొడుకుకు ఈత వచ్చని తెలిపారు. తన కుమారుడికి ఈత వచ్చినప్పటికీ, ఈత రాక నీళ్లు మింగి చనిపోయాడని పోలీసులు ధ్రువీకరించి తమకు అన్యాయం చేశారని వాపోయారు. వాగులో నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన విద్యుత్ మోటార్ల షార్ట్ సర్క్యూట్ వల్లే తమ కుమారుడు చనిపోయాడని తెలిపారు. అక్రమంగా ఎవరైతే వాగులో విద్యుత్ మోటార్లు అమర్చారో వారిపై కేసు నమోదు చేయకుండా వదిలేశారని, కేసు రీ ఎంక్వయిరీ జరిపి తమ కుమారుడి మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కేసు దర్యాప్తులో నిర్లక్ష్యం వహించిన లక్ష్మీదేవిపల్లి పోలీసులపై శాఖ పరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన వారిలో మహిళా సంఘం నాయకురాలు రెంటపల్లి మాధవీలత ఉన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## 'అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలతో ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలి'



**మధిర, :** మధిర మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల వల్ల తలెత్తిన సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిష నర్ కు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భ ంగా పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేగ శ్రీనివాసరావు, మండల కార్యదర్శి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో వార్డుల వారీగా క్రమ పద్ధతిలో కాకుండా ఇష్టానుసారంగా పనులు చేపడు తున్నారన్నారు. పనుల్లో భాగంగా వార్డుల్లో సీసీ రోడ్లు తవ్వి రోజుల తరబడి గుంటలు పూడ్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.దీని వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బం దులకు గురి అవుతున్నారని, స్కూళ్లకు వెళ్లే పిల్లలు బస్సుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాత్రి వేళలో అత్యవస రంగా చికిత్స అవసరమైన వారికి ఎమర్జెన్సీ వెహికల్స్ రావడా నికి సమస్యగా ఏర్పడిం దన్నారు. ఈ కార్యక్ర మంలో యెన్నంశెట్టి అప్పారావు, వంకా యల పాటి నాగేశ్వరావు, దారావత్ మాదవి, చిదిరాల రాంబాబు, ఆళ్ల నాగబాబు, ఉమా మహేశ్వం రెడ్డి, కొత్తపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే వేముల వీరేశం



**కట్టంగూర్, జూన్ 30 :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుం దని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూర్ అంబేద్కర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి నిధులు రూ.6.56 లక్షలతో నిర్మించిన మౌలిక వసతుల మరమ్మతు పనులను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనంతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్ అందించడంతో పాటు విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం ఉంటాయ న్నారు. తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని ప్రణాళికయుతంగా ఆలోచించి ఆచరించాలన్నారు. ఏకాగ్రతతో చదివితే మరింత ముందుకు వెళ్లగలరని సూచించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు, ఇన్‌చార్జి ఎంఈఓ అంబటి అంజయ్య, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మా, హెచ్ఎం ఇందిరాదేవి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నాయకులు బచ్చులపల్లి గంగాధర్ రావు, రెడ్డిపల్లి సాగర్, మిట్టపల్లి శివ, మర్రి రాజు, ఐతగోని నర్సింహ్మా, శేఖర్, ఐతగోని ఝాన్సీ, మేడి విజయ్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌ను బెదిరించి డబ్బులు లాక్కున్న ఇద్దరు యువకులు రిమాండ్



**కాచిగూడ, జూన్ 30 :** జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరి యువకులను కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. రైల్వే సీఐ ఎల్లప్ప వివరాల ప్రకారం వెస్ట్ మారేడ్ పల్లి ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ కుమారుడు పెద్ది రాఘవేంద్రస్వామి అలియాస్ రాహుల్ (20)వృత్తిరీత్యా ఏసీ టెక్నీషియన్. నామాల గుండు ప్రాంతానికి చెందిన మురళి కుమారుడు దానకోండ్ల శశాంక్(19) వృత్తిరీత్యా ప్లాస్టిక్ కంపెనీలో సేల్స్ మెన్‌గా పని చేస్తున్నాడు.జూన్ 27వ తేదీ శుక్రవారం అంబర్‌పేటలోని బాపునగర్ ప్రాంతానికి చెందిన బానోతు సేవల్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. కాగా, ఐదు మంది వ్యక్తులు కలిసి జమై ఉస్మానియా రైల్వే స్టేషన్ పట్టాలపైకి భానోతు సేవల్‌ను తీసుకెళ్లి బెదిరించి అతని వద్ద నుంచి రూ.3,000 రూపాయలు, ఖరీదైన సెల్ ఫోను దొంగిలించారు. బాధితుడు ఆటో డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు సోమవారం ఇద్దరి దగ్గర ఖరీదైన సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు రైల్వే సీఏ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపారు.

## పేలుడులో సిగాచి వైస్ ప్రెసిడెంట్ ఎల్‌ఎన్ గోవన్ మృతి

**సంగారెడ్డి జిల్లా** లోని పాశమైలారం సిగాచి పరిశ్రమలో రియాక్టర్ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోగా.. 30 మందికిపైగా గాయపడ్డారు. పేలుడు ధాటికి మూడంస్తుల భవనం కుప్పకూలగా.. శిథిలాల్లో మరికొందరు చిక్కుకొని ఉంటారని అనుమానిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఘటన జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో దాదాపు 108 మంది కార్మికులు ఉన్నారని సమాచారం. గాయపడ్డ కార్మికుల్లో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. కార్మికులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ పేలుడులో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ సైతం మృతి చెందారు. ఆయన ప్లాట్‌లోకి వచ్చిన సమయంలోనే రియాక్టర్ పేలుడు సంభవించినట్లు తెలుస్తున్నది. ప్రమాదం ధాటికి ఆయన కారు పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాద స్థలాన్ని మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ పరిశీలించారు.పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని మంత్రి వివేక్ పేర్కొన్నారు. అధికంగా పని గంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేరస్తుందని చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఈ ఘటన దురదృష్టకరమని.. ఘటన జరిగిన తర్వాత అధికారులంతా వేగంగా స్పందించారన్నారు. ప్రమాదానికి కారణాలు ఇప్పుడే ఏమీ చెప్పలేమన్నారు. కంపెనీలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారవుతోందని.. గత 40 ఏళ్లుగా సంస్థ పని చేస్తుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో సోమవారం రియాక్టర్ పేలుడు సంభవించింది. ఆ తర్వాత పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఫ్యాక్టరీలో ఉన్న కార్మికులు గాయపడ్డారు. తీవ్ర గాయాలతో ఐదుగురు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో భవనానికి పగుళ్లు వచ్చాయి. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఎస్‌డీఆర్ఎఫ్, రెవెన్యూ, హైడ్రా సిబ్బందిని మోహరించారు.వైస్ ప్రెసిడెంట్ మృతితో కార్మికుల గుర్తింపులో ఆలస్యం జరుగుతున్నది. పరిశ్రమలో అత్యధికులు బిహార్, ఒడిశాకు చెందిన వారే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తున్నది. ముగ్గురు కాంట్రాక్టర్ల ద్వారా రోజువారీ పనులకు కార్మికులు వస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం పరిశ్రమ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సంఘటనా స్థలానికి కార్మికుల కుటుంబ సభ్యులు చేరుకున్నారు. తమ వారి ఆచూకీ చెప్పాలంటూ కార్మికుల కుటుంబాలు ఆందోళన చేస్తున్నాయి. పరిశ్రమలోకి చొచ్చుకు వెళ్లేందుకు కుటుంబాలు యత్నించగా.. పోలీసులు అడ్డుకొని వారికి నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు, కార్మికుల కుటుంబీకుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. మరో వైపు ఫ్యాక్టరీ వద్ద కార్మికుల కుటుంబాల రోదనలు మిన్నంటాయి.

# కేంద్రమంత్రి అమిత్ షాపై టీపీసీసీ చీఫ్ ఫైర్



**హైదరాబాద్,:** కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా ( చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్టుల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్టుల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది' అంటూ ఫైర్ అయ్యారు.శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ఫైర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను ఈరోజు (సోమవారం) కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

# బిహార్ ఎన్నికల్లో మహా కూటమితో కలిసి మజ్లిస్ పోటీ.

**- మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ**




**హైదరాబాద్:** బీజేపీ, ఎన్‌డీఏ కూటమిని ఓడించేందుకు బిహార్ అసెంబ్లీకి ఈఏడాది చివరలో జరిగే ఎన్నికల్లో పొత్తుకు సంబంధించి మహా కూటమి(మహా ఘట్బంధన్) నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఈసారిఎన్నికల్లో ఎన్‌డీఏను గద్దె దించే లక్ష్యంతో బిహార్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమామ్‌ప్రణాళిక రూ పొందిస్తున్నారని పేర్కొన్నారు .బీజేపీ, ఎన్‌డీఏలను నియంత్రించేందుకు ఆర్‌జేడీ, కాంగ్రెస్ పార్టీతో కూడిన మహాకూటమితో కలిసి పోటీ చేయాలని యోచిస్తున్నట్టు వివరించారు. క్రియాశీల కార్యకర్తల బలం ఉన్న సీమాంచల్‌లో మజ్లిస్ పోటీ చేస్తోందని తెలిపారు. మహా కూటమి పార్టీలు ఎన్నికల్లో తమతో కలిసిరాని పక్షంలో బిహార్‌లోని అన్ని నియోజకవర్గాల్లో మజ్లిస్ అభ్యర్థులు పోటీ చేస్తారని ఒవైసీ స్పష్టం చేశారు.ఐదేళ్ల క్రితం బీజేపీ ఎన్‌డీఏను నియంత్రించేందుకు తాము తీవ్రంగా ప్రయత్నించామని గుర్తు చేశారు. బిహార్ 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పేరిట ఓటర్ల జాబితా సవరణ తీరుపై ఒవైసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశా రు. సీమాంచల్ లాంటి ప్రాంతాల్లో వరద ముంపుతో అక్కడి నిరుపేదల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వలస వెళ్లారన్నారు. ఓట ర్ల జాబితా సవరణ పేరిట బర్త్ సర్టిఫికెట్, నివాస ధృవీకరణతో పాటు తలిదండ్రుల నివాస ధృవీకరణ పత్రాలు చూపాలంటే నిరు పేదలు ఎక్కడి నుంచి తీసుకొస్తారని ఆయన ప్రశ్నించారు. దీంతో వేలాది మంది నిరుపేదల పేర్లు ఓటర్ల జాబితాలో చేర్చక పోవ చ్చని, నిర ుపేదలు ఓటుహక్కు పొందలేరని ఒవైసీ ఆవేదన వ్యక్తం చేశారు.

# మా ప్రభుత్వం ఐదేళ్లు రాయిలా పటిష్టంగా ఉంటుంది : సిద్ధరామయ్య



**కర్ణాటక** ప్రభుత్వం లో అధికార కేంద్రం మారబోతోందని, సీఎం సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవిని వీడుతారని, ఆయన స్థానంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సీఎం కాబో తున్నారని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారానికి సిద్ధరామయ్య ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. తమ ప్రభుత్వం ఐదేళ్లు రాయిలా పటిష్టంగా ఉంటుం దని ప్రకటి ంచారు.తనకు, డీకే శివకుమార్‌కు మధ్య చీలికలు తెచ్చేందుకు ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయని, కానీ వారి ప్రయ త్నాలు ఫలించే అవకాశం లేదని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. సోమవారం మైసూరులో డీకే శివకుమార్‌తో కలిసి ప్రెస్ కాన్ఫ రెన్స్‌లో మాట్లాడారు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని నిరూపించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఇద్దరూ చేయిచేయి కలిపి పైకి లేపి చూపిం చారు.కాగా, డీకే శివకుమార్ కర్ణాటక సీఎం కాబోతున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్‌ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం అదే విషయంతమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని నిరూపించే ప్రయత్నం చేశారు. చెప్పడం చర్చనీయాంశంగా మారింది. మరో రెండుమూడు నెలల్లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని హుస్సేన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసని.. ప్రస్తుతం హైకమాండ్ శివకుమార్ గురించే యోచిస్తోందని అన్నారు.డీకే శివకుమార్‌కు అత్యంత సన్నిహితుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య రాష్ట్రంలో అధికార కేంద్రం మార్పు ప్రచారానికి తెరదించే ప్రయత్నం చేశారు.

# అదనపు కట్నం కోసం వేధింపులు. నవ వధువు బలవన్మరణం



**తమిళనాడు** అదనపు కట్నం కోసం అత్తింటి వేధింపులు తాళలేక నవ వధువు బలవన్మరణానికి పాల్పడింది. భర్తతో సంతోషంగా గడపాల్సిన ఆమె.. పెళ్లైన రెండు నెలలకే తనువుచాలింది. ఈ ఘటన తమిళనాడు రాష్ట్రంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుప్పూర్ కు చెందిన వస్త్ర వ్యాపారి అన్నాదురై కుమార్తె రిధన్య (27)కు, కవిన్ కుమార్ (28) అనే యువకుడితో ఈ ఏడాది ఏప్రిల్‌లో వివాహం జరిగింది. వివాహ సమయంలో రిధన్య తల్లిదండ్రులు కట్నం కింద 100 సవర్ల (800 గ్రాములు) బంగారం, రూ.70 లక్షల విలువైన వోల్వో కారు ను ఇచ్చారు. అయితే, పెళ్లై అత్తారింటికి వెళ్లిన రిధన్యకు అదనపు కట్నం కోసం వేధింపులు మొదలయ్యాయి.భర్త, అత్తమామలు.. రిధన్యను నిత్యం మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలు పెట్టారు. అత్తింటి వేధింపులు తాళలేక రిధన్య తనువు చాలించాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం మొండిపాలయంలోని ఆలయానికి వెళు తున్నానని చెప్పి కారులో బయల్దేరింది. మార్గం మధ్యలో ఓ చోట కారు ఆపి.. అందులోనే పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడింది. కారు చాలాసేపు అక్కడ ఆగి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కారులో రిధన్య మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు.ఆత్మహత్యకు ముందు రిధన్య తన తండ్రికి వాట్సాప్‌లో ఏడు ఆడియో సందేశాలు పంపినట్లు గుర్తించారు. అందులో తన ఆవేదనను వెళ్లగక్కింది. వేధింపులను భరించలేకపోతున్నానని, అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపింది. ఈ మేరకు తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పింది. 'నన్ను కవిన్‌కి ఇచ్చి పెళ్లి చేయాలని వాళ్లు ముందే పథకం వేశారు. వాళ్లు పెట్టే మానసిక హింసను భరించలేకపోతున్నాను. ప్రతి ఒక్కరూ జీవితం అంటే అంతే.. సర్దుకుపోవాలనే చెబుతున్నారు. కానీ, నా బాధను ఎవరూ అర్థం చేసుకోవడం లేదు.నేను జీవితాంతం మీకు భారంగా ఉండాలనుకోవట్లేదు. నేను ఏ తప్పు చేయలేదు. నాకు ఈ జీవితం నచ్చట్లేదు. అతను (భర్తను ఉద్దేశిస్తూ) నన్ను శారీరకంగా హింసిస్తుంటే.. అత్తమామలు మానసికంగా వేధిస్తున్నారు. ఇక నేను బతకలేను. నన్ను క్షమించండి నాన్నా' అంటూ తన ఆవేదనను తండ్రికి తెలియజేసింది. రిధన్య మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరోవైపు తమ కుమార్తెకు న్యాయం చేయాలని ఆమె బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు రిధన్య భర్త, అత్తమామలను అరెస్ట్ చేశారు. ఈ మేరకు వారిని విచారిస్తున్నారు.

# అబద్దాలు చెప్పడం బీజేపీ జాతీయ విధానం : సంజయ్ రౌత్



**మహారాష్ట్ర** త్రిభాషా విధానంపై అధికార, ప్రతిపక్షాల మధ్య వివాదం కొనసాగుతోంది. పాఠశాలల్లో త్రిభాషా విధానాన్ని అమలు చేసేందుకు అధికారపక్షం ప్రయత్నాలు చేస్తుండగా.. తాము వ్యతిరేకమని ప్రతిపక్షాలు నిరసన ప్రదర్శనలకు దిగుతున్నాయి. ఈ క్రమంలో త్రిభాషా విధానంపై గతంలో మాషేల్కర్ కమిటీ ఇచ్చిన నివేదికకు యూబీటీ శివసేన పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే అంగీకారం తెలిపారని బీజేపీ ఆరోపించింది.అయితే బీజేపీ ఆరోపణలను యూబీటీ శివసేన ఎంపీ సంజయ్ రౌత్ తిప్పికొట్టారు. అబద్ధాలు మాట్లాడటం బీజేపీ జాతీయ విధానంగా మారిపోయిందని, మహారాష్ట్రలో వాళ్లు ఈ విధానంతోనే పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. మాషేల్కర్ కమిటీ నివేదికకు ఉద్ధవ్ థాకరే అంగీకారం తెలిపి ఉంటే అందుకు సంబంధించిన ఆధారాలు బయటపెట్టవచ్చుగా అని మండిపడ్డారు.అసలు మాషేల్కర్ నివేదిక నాడు క్యాబినెట్ ముందుకు వచ్చిందా.. క్యాబినెట్‌లో దానిపై చర్చ జరిగిందా..? అని సంజయ్ రౌత్ ప్రశ్నించారు. ఏదైనా జాతీయ విధానం రాష్ట్రం ముందుకు వచ్చినప్పుడు దానిపై చర్చ జరగడం అనేది చాలా ముఖ్యమని, మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి అయిన దేవేంద్ర ఫడ్నవీస్‌కు ఈ విషయం కూడా తెలియదా..? అని రౌత్ ప్రశ్నించారు.కాగా, కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మహారాష్ట్రలోని ప్రాథమిక పాఠశాలల్లో కూడా హిందీని ఒక బోధనా భాషగా ప్రవేశపెట్టాలని ఫడ్నవీస్ సర్కారు ప్రయత్నిస్తోంది. అయితే ప్రాథమిక పాఠశాల స్థాయిలో హిందీని బలవంతంగా ఒక బోధనా భాషగా చేర్చడం కరెక్టు కాదని ప్రతిపక్ష శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నిరసనలకు దిగుతున్నాయి.

# కాంగ్రెస్ సభలో పాల్గొనడం తప్పుకాదు

**– డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత విజయ్‌కాంత్**



**చెన్నై:** కాంగ్రెస్ నిర్వహించిన సభలో డీఎండీకే తరుపున సుధీశ్ పాల్గొనడం తప్పుకాదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమలత విజయ్‌కాంత్ పేర్కొన్నారు. కోవైలో ఆమె ఆదివారం మీడియాతో మాట్లాడుతూ... కృష్ణగిరిలో నష్టపోయిన మామిడి రైతులకు మద్దతుగా సోమవారం తన అధ్యక్షతన ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.రాష్ట్రప్రభుత్వం ప్రజలకు ప్రాథమిక విద్య నుంచి డిగ్రీ వరకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందజేయాలని అప్పుడే రాష్ట్రం ప్రకాశవంతంగా ఉంటుందన్నారు. యేళ్ళ తరబడి కొనసాగుతున్న స్నేహం వల్లే తమ పార్టీ తరుపున సుధీశ్ కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారని, దీనికి రాజకీయాలతో ముడిపెట్టరాదన్నారు. 2026 జనవరి 9న కడలూరులో నిర్వహించనున్న డీఎండీకే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికల పొత్తులపై నిర్ణయం ప్రకటిస్తామన్నారు.రాష్ట్రంలో ఎన్డీయే కూటమికి ప్రాంతీయ పార్టీ నాయకత్వం వహించాల న్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ గత అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే తరుపున ప్రజలకిచ్చిన హామీల్లో ఒకటి కూడా పూర్తిగా నెరవేర్చ లేదని, మత్తులో తూలుతున్న రాష్ట్రానికి మంచి జరగాలంటే ప్రభుత్వం మారాల్సిందేనని ప్రేమలత అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కలవరపెడుతున్న వర్షాభావ పరిస్థితులు

- నదుల అనుసంధానంపై కానరాని చిత్తశుద్ధి
- పర్యావరణ పరిరక్షణలో పాలకుల నిర్లక్ష్యం

**న్యూఢిల్లీ,జూన్30:** వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృధాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయటపడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధా నించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. దేశ జనాభా పెరుగుతున్న క్రమంలో మన వ్యవసాయాన్ని బలోపేతం చేసుకునే దిశగా ఆలోచనలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్దం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపని గా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి.



వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్దిగా ఎదిగేలా చేయాలి. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు.

# ఉమ్మడి పౌరస్మృతిపై కానరాని కదలిక



- ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చిస్తారా..?
- మరోమారు ప్రజల్లో మొదలైన చర్చ

**న్యూఢిల్లీ,జూన్30:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌర స్మృతి బిల్లును తీసుకుని రాగలదా అన్నచర్చ సాగుతోంది. దీనిపై ఏకాభిప్రాయం మాత్రం రాదని విపక్షాల తీరును బట్టి తెలుస్తోంది. విపక్షాలు కూడా ఈ విషయంలో తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నాయి. అనంతరం దీనిని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి నివేదించడం ద్వారా ముందుకు తీసుకుని రావాన్న ప్రయత్నాలు సాగడం లేదు. ఇప్పటికే దీనిపై అనేక రాజకీయ పక్షాలు విమర్శల దాడిని పెంచాయి. అయితే గత సార్వత్రిక ఎన్నికలకు ముందే దీనిని తీసుకుని వస్తారని అనుకున్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలైలో ప్రారంభం కాబోతున్నాయి. ఉమ్మడి పౌరస్మృతి బిల్లును ఈ సమావేశాల్లోనే పార్లమెంటుకు సమర్పించి, అనంతరం దానిని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి నివేదించే అవకాశం ఉందని అంటున్నారు. సిబ్బంది, ప్రజా సమస్యలు, న్యాయ వ్యవస్థకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం షెడ్యూలు ప్రకారం, లా కమిషన్, లీగల్ అ÷ర్స్, న్యాయ మంత్రిత్వ శాఖలలోని లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంట్స్ ప్రతినిధుల అభిప్రాయాలను స్వీకరిస్తుంది. దేశంలోని అన్ని వర్గాలవారికి, ప్రతి ఒక్కరికీ ఒకే చట్టం అమలు కావాలని గతంలో మోడీ పదేపదే చెప్పారు. ఈ సున్నితమైన అంశంపై ముస్లింలను కొందరు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. యూసీసీని తీసుకురావాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న వారు మాత్రం దీనిని వ్యతిరేకిస్తున్నారన్నారు. ఒక దేశం రెండు రకాల వ్యవస్థలను ఎలా అమలు చేయగలదని ప్రశ్నించారు. బీజేపీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల్లో యూసీసీ కూడా ఉన్న సంగతి తెలిసిందే. భారత రాజ్యాంగంలోని అధికరణ 44 కూడా ఉమ్మడి పౌర స్మృతిని తీసుకురావాలని చెప్తోంది. మోదీ వ్యాఖ్యలతో గత రెండుమూడేళ్లుగా యూసీసీపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది.కాంగ్రెస్ సహా కొన్ని ప్రతిపక్ష పార్టీలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, మణిపూర్ హింసాకాండ వంటి సమస్యలు ఉన్నాయని, ఈ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే మోదీ యూసీసీ అంశాన్ని లేవనెత్తుతున్నారని దుయ్యబడుతున్నాయి. ఉమ్మడి పౌర స్మృతి అమల్లోకి వస్తే వివాహం, విడాకులు, దత్తత, వారసత్వం వంటి అంశాల్లో దేశంలోని ప్రజలందరికీ ఒకే రకమైన నిబంధనలు వర్తిస్తాయి. ప్రస్తుతం హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు, సిక్కులకు వేర్వేరు వ్యక్తిగత చట్టాలు అమలవుతున్నాయి. హిందూ చట్టాల ప్రకారం తల్లిదండ్రుల ఆస్తిలో వారసత్వ హక్కులు పురుషులతో సమానంగా మహిళలకు కూడా ఉన్నాయి. క్రైస్తవులకు వర్తించే చట్టం ప్రకారం క్రైస్తవ మహిళలకు ముందుగా నిర్ణయించిన వాటా మాత్రమే లభిస్తుంది. పిల్లలు, ఇతర బంధువులు ఉండటాన్ని బట్టి ఈ వాటా ఉంటుంది.

# వైద్యో నారాయణో హరిః







- నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

**న్యూఢిల్లీ,జూన్30:** వైద్యో నారాయణో హరిః అన్నది ఆర్యోక్తి. వైద్యుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడితో సమానం. ఎందుకంటే ప్రాణాపాయం నుంచి మనలను గట్టెక్కించేది అతడే గనుక. మనం భూమి మీద రావడానికి ముందే డాక్టర్ సహాయం అవసరమ వుతుంది. మనం పుట్టి, పెరిగి పెద్దయ్యాక కూడా వైద్యుని సహకారం ఖచ్చితంగా ఉంటుంది. అందుకే వైద్యోనారాయణ హరి అని అంటుంటారు పెద్దలు.. మనకు ఏ చిన్న రోగమొచ్చినా దాన్ని చిటికెలో నయం చేసే ఆపద్బాంధవుడు వైద్యుడే. మనలో ఎవరికైనా ప్రాణాపాయం కలిగినప్పుడు మన ప్రాణాల్ని కాపాడేం దుకు శాయశక్తులా కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తారు. అంతేకాదు మనలోని మానసిక స్థితిని బట్టి, మన ప్రవర్తనకు తగ్గట్టు వ్యవహరిస్తారు. మనకు ఎలాంటి బాధ కలగకుండా మనకు చికిత్స చేసేందుకు ప్రయత్నం చేస్తారు. మనం వ్యాధి నుండి త్వరగా కోలుకునేలా చేస్తారు. ఒకవేళ మనం వ్యాధి నుండి బయటపడలేని స్థితిలో ఉంటే, మిగిలిన జీవితాన్ని హాయిగా గడిపేందుకు వారి వంతు ప్రయత్నం చేస్తారు. ఇంతటి గొప్ప యోధులని గుర్తు చేసుకునేందుకే డాక్టర్స్ డే జరుపుకుంటారు. అయితే ఈ వైద్య దినోత్సవాన్ని డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ జయంతి రోజునే జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ బిధన్ చంద్ర రాయ్‌ను స్మరించు కునేందుకు జులై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకోవాలని, 1991 సంవత్సరంలో కేంద్రం నిర్ణయించింది. ఆయన ఒక గొప్ప వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న సమర యోధుడు. శాసన ఉల్లంఘన ఉద్యమంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారు. డాక్టర్ బిదన్ చంద్ర రాయ్, పశ్చిమ బెంగాల్‌కు రెండో ముఖ్యమంత్రిగా కూడా పని చేశారు. వైద్య రంగంలో ఎన్ని మార్పులకు శ్రీకారం చుట్టారు. తన జీవితాన్ని వైద్యరంగానికి అంకితమిచ్చారు. జులై ఒకటో తేదీన ఆయన జన్మించారు.. అయితే అదే రోజున ఆయన మరణించడం విశేషం. అందుకే మనదేశంలో ఆయన జ్ఞాపకార్థం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆయన వైద్య రంగంలోనే కాదు, రాజకీయాల్లో చాలా కీలక పాత్ర పోషించారు. 1947 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ గవర్నర్ గా కూడా పని చేశారు. 1948 సంవత్సరంలో జనవరి 23వ తేదీన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సామాన్య ప్రజలకు సైతం వైద్యం అందుబాటులో ఉండేందుకు ఆయన ఎంతగానో కృషి చేశా రు. కలకత్తాలో అనేక మెడికల్ కళాశాల లను ఏర్పాటు చేశారు. అంతేకాదు తను కలకత్తా కార్పొరేషన్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆర్టీ ఐ లైవ్ న్యూస్ ఛానల్ కు స్పందన

- మార్టిడిలో అర్ధరాత్రి కురిసిన భారీ వర్షలకూ ఇల్లుకూలి తృటిలో తప్పిన ప్రమాద ము న్యూస్ కు స్పందన
- గ్రామ కార్యదర్శి,గురుదాస్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సందర్శించి ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించిన అధికారులు



బెజ్జూర్ :జూన్ 30 :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం పరిధిలోని మార్తిడి జీపీ లో గత అర్ధ రాత్రి కురిసిన భారీ వర్షలకూ దుర్గం భగవాన్, తార బాయ్ మీడియను అశ్రయించిగోడును విన్నవి ంచారు. నివాసం ఉన్న ఇల్లు భారీ వర్షలా వల్లగోడ కూలిందని, ఎలాంటి ప్రమాదం జరుగ లేదని, తృటిలో పెను ప్రమాదం తప్పిందని తెలి పారు. పేద కుటుంబమునివాసం ఉన్న ఇల్లు కూలినందున దిక్కు తోచని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మమ్ములను ఆదుకొ నిఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని వేడుకొ ంటున్నారు. ఇట్టి సమాచారం ఆర్టీ లైవ్ న్యూస్ ఛానల్ సేకరించి ప్రచురితం చేయగా వెంటనే న్యూస్ కు స్పందించి గ్రామ కార్యదర్శి గురుదాస్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ బెజ్జూర్ సందర్శించి ఉన్నత అధికారులకు నివేదిక పంపించామని తెలిపారు.

# దొంగతనానికి వచ్చిన వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మంచిర్యాల పట్టణ పోలీసులు



మంచిర్యాల్: జూన్ 30, మంచిర్యాల్ జిల్లా ఇస్లాంపూర్ లోని ఓ ఇంట్లో దొంగతనానికి వచ్చిన వ్యక్తి పారిపోయే క్రమంలో విద్యుత్ తీగలు మెడకు చుట్టుకొని ప్రమాదవశాత్తు మృతి చెందాడు పట్టణం లోని ఇస్లాంపుర లోని ఓ ఇంట్లో దొంగతనానికి వచ్చిన వ్యక్తిని చూసి స్థానికులు అరుపులు కేక లు వేయడంతో దొంగ పారిపోయే క్రమంలో విద్యుత్ తీగలు మెడకు చుట్టుకొని ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుడు నిజామాబాద్ జిల్లా గాంధారి మండలం యాచారం కు చెం ది న మాలోత్ రమేష్ గా పోలీసులు గుర్తించారు. మంచిర్యాల పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ (సీపీ)కి ఉత్కృష్ట సేవా పతకనికి ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వం

- హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ అధికారులు



మంచిర్యాల: జూన్ 30, : మంచిర్యాల్ జిల్లా: రామగుండం పోలీస్ కమి షనర్ (సీపీ)కి ఉత్కృష్ట సేవా పతకనికి కేంద్ర ప్రభుత్వం ఎంపీగా చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ అధికారు లు, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ 2009 ఐపిఎస్ బ్యాచ్ కి చెందిన అంబర్ కిషోర్ ఝూ పోలీస్ శాఖలో వివిధ హొదాల్లో సుదీర్ఘకాలం పని చేశారు. ఆయన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఈ పథకానికి ఎంపిక చేసింది.
సిపి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపిక కావడంతో కమిషనరేట్ పరి ధిలోని పోలీస్ అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు.

# గుర్రంపోడులో మహిళా దారుణ హత్య



గుర్రంపోడు: జోన్ 30 :నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలో దారుణం చోటు చేసుకుంది. మహిళపై ఓ ఆర్ఎంపీ అఘూయిత్యానికి పాల్పడి మృతికి కారణమైన ఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జూనూ తల గ్రామానికి చెందిన మంకెన జ్యోతి(35) బ్రతుకుతెరువు కోసం మిర్యాల గూడలో తన భర్త, ఇద్దరు పిల్లలతో నివాసం ఉండేవారు. జ్యోతి తన అత్త అనారోగ్యం దృష్ట్యా జూనూతల గ్రామానికి వస్తూ పోతూ ఉండేది.ఇదే క్రమంలో అదే గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు మహేష్ తో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారి తీసినట్లు సమాచారం. ఆది వారం మిర్యాలగూడలో భర్తతో గొడవపడి జ్యోతి మల్లేపల్లికి వచ్చి మహేష్ తో కారులో వెళ్లినట్లు సమాచారం. మహేష్ జ్యోతీపై అత్యాచారం చేసి,ఏవో నాలుగు రకాల మాత్రలను బలవంతంగా మింగించి అనంతరం అపస్మారక స్థితిలోకి వెల్లాక ఇంజక్షన్ ద్వారా విష పదార్థాలను తన ఒంట్లోకి పంపించాడు.రాత్రి గుర్రంపోడు పోలీసులు పెట్రోలింగ్ వెళ్లిన సమయంలో కాచారం గ్రామ సమీపంలో నిలిపి ఉంచిన కారును గమనించారు. పోలీసులు వెళ్ళి చూడగా మహిళా అపస్మారక స్థితిలో ఉన్నట్టు గమనించి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
అనంతరం మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మహిళ మృతి చెందింది.ఆర్ఎంపీ వైద్యుడైన మహేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కేసుకు సంబంధించిన నిజా నిజాలు పోలీసుల విచారణ అనంతరం తెలిసే అవకాశం ఉంది.

# పార్టీ లకు అతీతంగా ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళులు మంజూరు చేయాలి

- కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్



గుర్రంపోడు: జూన్ 30, :నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన అర్హత ఉండి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు కానీ వారు నాగార్జున సాగర్ నియో జకవర్గం మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున నల్లగొండలోని కలెక్టరేట్ లో జరిగే గ్రీవెన్స్ డే లో అర్హుల జాబితా లిస్టు ఇచ్చి నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ కి లిస్టు ఇచ్చి పరిశీలించవలసిందిగా కోరిన మాజీ శాసనసభ్యులు భగత్ కుమార్, గుర్రంపోడు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు , అన్ని మండలాల అధ్యక్షులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ నది తీర ప్రాంత గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



జోగులాంబ గద్వాల .అల్లంపూర్ జూన్ 30 :నదీతీర గ్రామలలో, పర్యాటక ప్రదేశాలలో పోలీస్ శాఖను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ కర్ణాటక రాష్ట్రంలో ఎగువ ప్రాంతంలో కురుస్తున్న అధిక వర్షాల కార ణంగా పై నుండి కృష్ణ నదికి భారీగా వరద వస్తున్నందున జిల్లా లోని నది తీరా గ్రామల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఇప్పటికే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ సిబ్బందినీ నది తీరా ప్రాంతంలో అందుబాటులో ఉంచినట్లు జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి జూరాల డ్యాం నుండి లక్ష 56 వేల క్యూ సెక్ ల వరద వస్తున్నందున పోలీస్ శాఖ పరంగా చేపట్టవలసిన చర్యల గురించి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీచేశారు. ఎగువ ప్రాంతం కర్ణాటక రాష్ట్రం లో భారీ వర్షాలు కురుస్తునందున కృష్ణ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. అని,నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఎప్పటికప్పుడు వాగులు నదులు ఉధృతిని అంచనా వేస్తూ నది తీరా వ్యవ సాయ పొలాలలో అన్న రైతులను, గొర్రెలు , పశువుల కాప రులను అప్రమత్తం చేయాలనీ అన్నారు. అలాగే నది తీరానికి మరింత దగ్గర ఉన్న ఉన్న గ్రామాలలో టామ్ టామ్ వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని, నది ప్రవహక ప్రాంతాలలో ప్రధాన పుష్కర ఘాట్లు అయిన బీచూపల్లి, జూరాల డ్యా ఘాట్, గుంది మల్ల లోని పుష్కర ఘాట్ లలో పర్యాటకులు నదిలోకి వెళ్లకుండా హెచ్చరిక బోర్డు లు/ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు. బ్లూ కోల్ట్స్ సిబ్బందితో 24 గంటలు నది తీరా గ్రామల్లో గస్తీ ఏర్పాటు చేయాలనీ అధికారులను ఎస్పీ ఆదేశించారు.పోలీస్ అధికారులు నది తీరా గ్రామాల మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులతో ఎప్పటికప్పుడు వరద ఉధృతి గురించి అడిగి తెలుసుకొని ప్రమాద నివారణ చర్యలను చేపట్టడానికి సిద్దంగా వుండాలని సూచించారు. ఆనందం ను విషాదం చేసుకోవద్దు సెలవు రోజులలో, సాధారణ రోజులలో జిల్లా లోని జూరాల డ్యాం, బిచూపల్లి వంటి పర్యాటక ప్రదేశాలకు వచ్చే వారు వరదల సమయం లో చాలా అప్రమత్తంగా ఉండాలని, అక్కడి పోలీస్ వారి సూచనలను తప్పకుండా పాటించాలని, సెల్ఫీ ల మోజులో పడి, అజాగ్రత్తగా వెళ్లి సంతోషంగా ఉండే తమ కుటుంబాలను విషాదం చేసుకోవద్దని, ముఖ్యంగా యువత ఈ విషయంలో అజాగ్రత్తగా ఉండొద్దని ఎస్పీ సూచించారు.నది తీరా గ్రామల ప్రజలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తిన డయల్ 100 కి కాల్ చేయాలని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడుతూ, జిల్లా ప్రజల సంక్షేమం లో కూడా పోలీస్ అధికారులు ఎల్లపుడూ ముందు వరసలో ఉంటారని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# ఈలేగావ్ గ్రామానికి బీటీ రోడ్డు శంకుస్థాపన చేసిన

:-జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



మద్నూర్ :జూన్ 30, కామారెడ్డి జిల్లా డోంగ్లి మండల్ ఈలేగావ్ గ్రామానికి స్వతంత్రం నాటినుండి నేటి వరకు బిటి లేదు. ఈ గ్రామ ప్రజల బాధలను అర్థం చేసుకొని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు రూ.2 కోట్ల 20 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో సోమవారం రోజున శంకుస్థాపన చేశారు. మా బాధలు ఎమ్మెల్యే అర్థం చేసుకుని బిటి రో డ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిం చినందుకు కృతజ్ఞతలు అని గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు .గత ంలో ఎందరో ఎమ్మెల్యేలు వచ్చారు, వెళ్లా రు. కానీ ఇలేగావ్ గ్రామ ప్రజల బాధలు ఏ ఒక్క రు పట్టించుకోలేదని, ప్రజా సమస్యల పరిష్కా రమే నా లక్ష్యమని ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు తెలిపారు. బి టి రోడ్డు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి కావడానికి ఎమ్మెల్యే ప్రత్యేక ంగా చొరవ చూపుతానని హామీ ఇచ్చా రు. ఈ శంకు స్థా పన కార్య క్రమంలో డోంగ్లి మండల కాం గెస్ పార్టీ నా యకులు బీటి రోడ్డు నిర్మాణం కాం ట్రాక్టర్ బందు పటేల్ సంబంధిత శాఖ అధి కారులు ఇలేగావ్‌గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా జగన్నాథ రథయాత్ర


## హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజ్ కుమార్ రెడ్డి



నారాయణపేట 30 జూన్ :హరేరామ హరికృష్ణ మందిరం ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలోని శ్రీ బాలాజీ దేవాలయం వద్ద సోమవారం శ్రీ పూరి జగ న్నాథ్ స్వామి రథయాత్ర మహొత్సవాన్ని భకు ల జయజ యధ్వానాల మధ్య ఘనంగా నిర్వహి ంచారు. రథయాత్ర మహొత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి.. ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన రథ యాత్రలో పాల్గొని రథాన్ని లాగారు. రథయాత్ర మహొత్సవం సందర్భంగా రథయాత్ర జరు గుతున్న ప్రాంతాన్ని భక్తులతో కలిసి ఊడ్చి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రజల్లో భక్తిభావాన్ని నింపే ఎందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, మి స్కిన్ సంతోష్, నందుకుమార్, నాగురావు, చా మకూర నగేష్, వై.సంతోష్, అశోక్, నిర్వా హకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ పరవళ్లు నిండుకుండలా శ్రీశైలం జలాశయం

- జలాశయానికి కొనసాగుతున్న వరద ప్రవాహం
- కర్నాటక, మహారాష్ట్రలో కుండపోత వానలు
- ఆల్మట్టి నుంచి జూరాలమీదుగా వరదపోటు
- ప్రస్తుతం జల విద్యుత్ కోసమే నీటి విడుదల



నంద్యాల : ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా నదికి పెద్ద ఎత్తున వరద పోటెత్తుతోంది. దీంతో శ్రీశైలం జలాశయానికి వరద నీరు తరలివస్తోంది. 15 రోజులుగా ఏగువ ప్రాం తాల నుంచి వస్తున్న వరదలతో జలాశయం నిండుకుండలా మారింది. సోమవారం శ్రీశైలం ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1,56,554 క్యూసెక్కులుగా కొనసాగుతుంది. ఇంతవరకు అవుట్ ఫ్లో లేదు. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు జలాశయం 872.50 అడుగులకు చేరుకుంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటినిల్వ 215.7080 టీఎంసీలుకాగా ప్రస్తుతం 152.4941 టీఎంసీలుగా ఉంది. ఇక కేవలం 12.50 అడుగులు మాత్రమే జలాశయం నిండటానికి తక్కువగా ఉంది. ఈ నీరు జలాశయంలోకి వస్తే నేడో రేపో గేట్లెత్తే అవకాశం ఉన్నట్టు అధికారి వర్గాలు తెలిపాయి. కర్నాటక, మహారాష్ట్రలో భారీ వర్షాలు..ఏగువ ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్నాటకలో కురుస్తున్న వర్షాలతో తుంగభద్రా నది పొంగి పొర్లుతుంది. ఆల్మట్టి డ్యామ్ నుంచి జూరాల ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద వస్తోంది. ఇక.. శ్రీశైలం జలాశయంలోకి 1,56,554 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. కృష్ణా పరివాహక ప్రాజెక్టులైన జూరాల నుంచి 26,072 క్యూసెక్కులు, స్పిల్ వే నుంచి 1,30,482 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. సుంకేసుల హంద్రీనీవా నుంచి నీరు విడుదల కాలేదు. ఇంతవరకు విద్యుత్ ఉత్పత్తికి సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విద్యుత్ ఉత్పత్తికి 621 క్యూసెక్కుల నీటిని.. తెలంగాణకు 6904 క్యూసెక్కుల నీటిని వినియోగించినట్టు అధికారులు తెలిపారు..

# పచ్చ చానెల్ చేష్టలు బీఆర్ఎస్ కి ఊపు తెచ్చిందా

ఉమ్మడి ఏపీలో నుంచే చూస్తే కనుక అనేక చానళ్ళు రాజకీయ పార్టీలుగా విడిపోయాయి. అందులో మెజారిటీ చానళ్ళు అయితే టీడీపీకి అనుకూలంగా మైక్ సవరిస్తూ పోయాయి. వాటి అతి పోకడల వల్లనే టీడీపీకి కొన్ని సార్లు చేటు వచ్చిందని కూడా చెబుతారు. ఇక తెలంగాణా రాష్ట్రం కోసం ఉద్యమం సాగిన సమయంలో కొన్ని చానళ్ళు తెలంగాణా స్టాండ్ తీసుకు న్నాయి. ఇక 2014లో కేసీఆర్ అధికారంలోకి రావ డంతో గులాబీ పార్టీకి అనుకూలంగా అనేక చానళ్ళు తమ స్టైల్ రాత్రికి రాత్రే మార్చే శాయి.అలా మార్చలేని చానళ్ళు సౌండ్ తగ్గిం చాయి. ఇలా పదేళ్ళ కేసీఆర్ జమానా సాగింది. ఎపుడైతే మళ్ళీ కాంగ్రెస్ తెలంగాణాలో అధికారంలోకి వచ్చిందో నాటి నుంచే కొన్ని పచ్చ చానళ్ళకు ప్రాణం వచ్చినట్లు అయింది అన్న విశ్లేషణ ఉంది. దాంతో బిగ్ సౌండ్ చేస్తూ వచ్చాయి.ఈ క్రమంలో సహజంగానే అధికార పార్టీకి వత్తాసు పలకడం ఒక వైపు ఉంటే అది కాస్తా మరింత ఎక్కువై గులాబీ దండుకు యాం టీగా వార్తలు వండి వార్చడం మొదలైంది అని అంటున్నారు. ఇక తెలంగాణాలో ఫోన్ ట్యాపి ంగ్ ఇష్యూ బిగ్ పొలిటికల్ ఇష్యూగా ఉంది. దాంతో బీఆర్ఎస్ కొంత ఉక్కిరిబిక్కిరి అవు తోంది. అయితే దీని మీద వరుసగా వార్తా కథ నాలు వస్తున్నాయి. అవి శృతి మించి పోయా యని బీఆర్ఎస్ అంటోంది. వ్యక్తిత్వ హననానికి కొన్ని చానళ్ళు పాల్పడుతున్నాయని ఆ పార్టీ నేతలు మండిపడుతున్నారు.ఈ క్రమంలో ఒక చానల్ మీద దాడి జరగడం దానిని చంద్రబాబు పవన్ కళ్యాణ్ లాంటి వారు ఖండించడంతో బీఆర్ఎస్ కి సెంటిమెంట్ ని రగిలించే చాన్స్ వచ్చింది అని అంటున్నారు. వాస్తవంగా చూస్తే బీఆర్ఎస్ కి ఇపుడు తెలంగాణా సెంటిమెంట్ కావాలి. అయితే రేవంత్ రెడ్డి లేదు.

# బాన్సువాడలో (టీ యు ఎఫ్) పిలుపు మేరకు శాంతియుత దీక్ష చేపట్టిన

- తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం సభ్యులు



బాన్సువాడ:జూన్ 30, కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ లో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వం ఉద్యమకారుల ఇచ్చిన హామీ లను వెంటనే అమలు చేయాలని దీక్ష నిర్వహి ంచారు. 33 జిల్లాలలో మండల కేంద్రాలలో శాంతి యుత దీక్షచేపడుతున్నట్లు ఉద్యమ కారు ల కామారెడ్డి జిల్లా కన్వీనర్ ఉడుత గంగాధర్ గుప్తా తెలిపారు. సోమవారం రోజున ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు దీక్షలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పోరాటాలు చేసిన ఉద్యమ నాయకులు దీక్షలను పాల్గొనారు. రాష్ట్రంకోసం పోరా టాలు చేసిన నిజమైన ఉద్య మకారులను ప్రభుత్వం గుర్తించి 250 గజాల ఇంటి స్థలం, నెలవారి పెన్షన్,ఉచిత బస్సు పాస్, హెల్తకా ర్డులుకల్పించాలన్నారు. ప్రభుత్వం కల్పించే వాటిలో 20% రిజర్వేషన్ తో పాటు, మన ఆశయాలు, హక్కుల కోసం ఏకతాటిపై కివచ్చిసాధించుకుందాం అన్నారు. ఒక రోజు దీక్ష లో అందరు సమయ పాలన పాటించి, ఐక్య తను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మండలం నుంచి తెలంగాణ ఉద్యమ కారులు తుమ్ వార్ హన్మండ్లు మేస్త్రి, పాకల్ వార్ విఠల్, పైడకుల్ వార్ అంజయ్య, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్



కౌటాల:జూన్ 30, :రైతులకు ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుక ోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా లోని పెంచికల్ పేట మండల కేంద్ర ంలోని కృష్ణ, వెంకట సాయి విత్తనాలు, ఎరు గుల దుకాణాలలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఫర్టిలైజర్ దుకాణాలలో ఎరువులు, విత్తనాల స్టాకు, రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదరపు కలెక్టర్ మాట్లా డుతూ రైతులకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఎరువులు, విత్తనాలు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని, అదిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. దుకాణం ముందు స్టాకు నిల్వ, ధరల పట్టిక వివరాలు తప్పనిసరిగా ప్రదర్శి ంచాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకా రం యూరియా, డి.ఎ.పి., ఇతర మం దులు, విత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా, డి.ఎ.పి. కొరత లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షిం చాలని, రైతుల వద్ద నుండి ఫిర్యాదు వస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. నకిలీ/ నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుం టామని తెలిపారు. దుకాణాల నుండి ఎరు వులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులను చరవాణి ద్వారా సంప్రదించి కొనుగోలు ధరల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు మనోహర్, వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# రియాక్టర్ పేలుడు లో సిగాచి వైస్ ప్రెసిడెంట్ తో సహా 16 మంది మృత్యువాత

ప్రమాదస్థలంలో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతుండగా.. శిథిలాల కింద మరో రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి. స్పాట్ లో 8 మంది చనిపోగా, వికిత్స పొందుతూ మరో ఆరుగురు మృత్యు వాత పడ్డారు. మరో ఇద్దరు కూలిన భవన శిథిలాలు కింద కన్ను మూశారు.మరో 35 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో చాలామంది పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి వర్గాలు చెబుతు న్నాయి. కాగా ప్రమాద సమయంలో పరిశ్ర మలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమా చారం. క్షతగాత్రుల్లో మరో12 మంది పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు.పేలుడు ధాటికి మూడంస్తుల



భవనం కుప్పకూలగా. శిథిలాల్లో మరికొందరు చిక్కుకొని ఉంటారని అనుమానిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఘటన జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో దాదాపు 108 మంది కార్మికులు ఉన్నారని సమాచారం. గాయపడ్డ కార్మి కుల్లో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. కార్మికులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ పేలుడులో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ సైతం మృతి చెందారు. ఆయన ప్లాట్‌లోకి వచ్చిన సమయంలోనే రియాక్టర్ పేలుడు సంభవి ంచినట్లు తెలుస్తున్నది. ప్రమాదం ధాటికి ఆయ న కారు పూర్తిగా ధ్వంసమైంది.ప్రమాద స్థలాన్ని మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ పరిశీలించారు.పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని మంత్రి వివేక్ పేర్కొన్నారు. అధికంగా పని గంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేరస్తుందని చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఈ ఘటన దురదృష్టకరమని.. ఘటన జరిగిన తర్వాత అధికారులంతా వేగ ంగా స్పందించారన్నారు. ప్రమాదానికి కాం ణాలు ఇప్పుడే ఏమీ చెప్పలేమన్నారు.
కంపెనీలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారవుతోందని.. గత 40 ఏళ్లుగా సంస్థ పని చేస్తుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో సోమ వారం రియాక్టర్ పేలుడు సంభవించింది. ఆ తర్వాత పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఫ్యాక్టరీలో ఉన్న కార్మికులు గాయపడ్డారు. తీవ్ర గాయాలతో ఐదుగురు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు చికిత్స పొందుతూ చనిపోయారు. పేలుడు ధాటికి కార్మికులు దాదాపు వంద మీటర్ల దూరం ఎగిరిపడ్డట్లు పలువురు తెలిపారు.పేలుడు ధాటికి భవనం కూలిపోగా.. మరో భవనానికి పగుళ్లు వచ్చాయి. ప్రస్తుతం మోహరించారు.

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన క్యామ మల్లేష్



**చేర్యాల, జూన్ 30 :** ఇటీవల గాయపడి విశ్రాంతి పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వం రెడ్డిని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి క్యామ మల్లేష్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కోవడంతో పాటు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అలాగే చేర్యాల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, గుర్జకుంట, దానంపల్లి, పెదరాజుపేట గ్రామశాఖ అధ్యక్షులు బొమ్మగోని బాలరాజు, రాచకొండ కనకయ్య, గర్నెపల్లి రాము, నాయకులు ఎర్రోల్ల యాదగిరి, నంగి రామకృష్ణ, బొప్పనపల్లి అయ్యాలం తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు : ఎమ్మెల్యే తలసాని



**హైదరాబాద్ :** బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద కల్యాణ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అమ్మవారి కల్యాణా నికి లక్షలాది భక్తులకు రానున్నారని, ఉత్సవాల్లో కొత్త పద్ధతులకు తెరదీయొద్దన్నారు.ఎప్పుడూ అనుసరిస్తున్న విధానాలనే కొనసాగించాలని పేర్కొ న్నారు. రాజకీయాలకు అతీతంగా జరిగే పవిత్రకార్యం. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పది సం వత్సరాలు అమ్మవారి కల్యాణం వైభవంగా నిర్వ హించామని గుర్తు చేశారు. ప్రభుత్వం ఎలాంటి భేషజాలకు ఆటంకాలు కల్పించకుండా అందరి భాగస్వామ్యంతో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

# చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ రవీందర్



**కట్టంగూర్. :** చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్ అన్నారు. మండలంలోని మల్లారం గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ ప్రకారం ప్రతి ఒక్కరికీ హక్కులు కల్పించబడ్డాయని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హక్కులు ఎంత ముఖ్యమో, పౌరులకు బాధ్యతలు కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రజలందరూ సమానమేనని, కుల, మత, వర్ణ భేదం, వివక్ష, అంటరానితనం రూపుమాపాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, హక్కులను భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పిల్లలను పనికి పంపడం, బాల్య వివాహాలు, డ్రగ్స్ వాడడం, మూఢ నమ్మకాలపై చట్టపరంగా ఎలాంటి శిక్షలు ఉంటాయో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కుమార్ రెడ్డి, తాసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ భాగ్య, పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు రుణమాఫీ చేయాలి : కొంక లక్ష్మీనారాయణ



**భూదాన్ పోచంపల్లి, జూన్ 30 :** ప్రభుత్వం చేనేత కార్మికులకు రుణమాఫీ చేయాలని చేనేత నాయకుడు కొంక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం భూదాన్ పోచంపల్లిలో పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడుతూ.. చేనేత కార్మికుల రుణమాఫీకి ప్రభుత్వం జీఓ జారీ చేసినా నేటికీ రుణమాఫీ కాక నిబంధనల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. జియో ట్యాగ్ కలిగిన అర్హులైన చేనేత కార్మికులకు చేనేత సహకార సంఘంలో నూతనంగా సభ్యత్వాలు ఇచ్చిన తర్వాతే సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని, త్రిఫ్ట్ పథకంలో అర్హులైన వారు చాలామంది ఉన్నారని, వారందరికీ న్యాయం చేయాలని కోరారు. అభయ హస్తం పథకంలో అందరికీ యారన్ సబ్సిడీ ఇవ్వాలని, అర్హులైన వారందరికీ కొత్తగా జియో ట్యాగ్ నెంబర్లు తక్షణమే ఇచ్చి ప్రభుత్వ పథకాలు లబ్ధి చేకూర్చాలని కోరారు. దీక్షకు మద్దతుగా రాష్ట్ర చేనేత జన సమాఖ్య అధ్యక్షుడు చింతకింది రమేశ్, మాజీ కౌన్సిలర్ గుండు మధు, సిపిఐ పట్టణ కార్యదర్శి మిరియాల కృష్ణమూర్తి, బీఆర్ఎస్ నాయకులు చింతకింది కిరణ్, సీత శ్రవణ్, గుండు ప్రవీణ్, సిద్ధగోని ప్రభాకర్, సీత చంద్రయ్య పాల్గొన్నారు.

# ఆర్వల్లి గ్రామానికి నిధులు మంజూరీపై నాయకుల హర్షం



**సారంగాపూర్, జూన్ 30:** మండలంలోని ఆర్వల్లి గ్రామానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పలు అభివృద్ధి పనులు మంజూరు చేయడం పట్ల మాజీ వైస్ఎంపీపీ, గ్రామ నాయకులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మండల కేంద్రంలో శాలువాతో సన్మానించారు.ఆర్వల్లి గ్రామంలో డీ 53 కెనాల్ మీద బ్రిడ్జి డ్యామేజీ కావడంతో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి రూ.29లక్షలు, రెడ్డి సంఘం బిల్డింగ్ నుండి డీ 58 కెనాల్ వరకు తారురోడ్డుకు రూ.కోటి, స్మశానవాటిక నుండి 15 ఆర్ కెనాల్ వరకు తారురోడ్డుకు రూ. 74 లక్షలు, సీసీ రోడ్లకు రూ.85 లక్షలు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.56 లక్షలు, రెండు అంగన్వాడీ బిల్డింగ్స్కు రూ.24 లక్షలు, రెండు కిచెన్ షెడ్లు నిర్మానానికి రూ.10లక్షలు మంజూరు చేశారు. కాగా నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పోల్లు సురేంధర్, నాయకులు లక్కాడి లింగారెడ్డి, రెడ్డి తిరుపతి రెడ్డి, పడిగెల రవింధర్ రెడ్డి, ఎండబెట్ల మానిక్యం, జుంజురు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి సబితా సంచలన కామెంట్స్

**- కాంగ్రెస్ కండువా ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లు**
**- మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి ధ్వజం**



**హైదరాబాద్:** రాష్ట్రంలో ప్లానింగ్‌లేని పాలన నడుస్తోందని, కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇందిరమ్మ ఇళ్లు వచ్చే దుస్థితి నెలకొన్నదని ఎమ్మెల్యే పి.సబితారెడ్డి ధ్వజమెత్తారు. ఒక కాలనీని ఎంత ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తామో రాష్ట్రాన్ని సైతం అదే తరహాలో అభివృద్ధి చేయాల్సి ఉంటుందని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో తలాతోకాలేని పాలన కొనసాగుతున్నదని ఆమె ఎద్దేవా చేశారు.ఆదివా రం బడంగ్‌పేట్ కార్పొరేషన్ నాదర్‌గుల్ 31వ డివిజన్‌లోని గ్రీన్‌రిచ్‌కాలనీలో ఎమ్మెల్యే పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం కాలనీవాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రజా సంక్షేమం కన్నా రాజకీయమే ప్రధానంగా మారిందని, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తూ పనులు జరగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, అధికారులను వేధించడం మంచి పద్ధతి కాదని ఆమె హితవు పలికారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వంతో కొట్లాడైనా సరే నిధులు తీసుకువచ్చి పనులు చేయిస్తానని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో కౌన్సిల్ బీఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ సూర్లగంటి అర్జున్, మాజీ కార్పొరేటర్లు పెద్దబావి శోభాఆనంద్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, లిక్కి మమతాకృష్ణారెడ్డి, బోయపల్లి దీపికాశేఖర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసరాజు, కర్రె బల్వంత్, నరేశ్, సాయి పాల్గొన్నారు

# సున్నం చెరువులో ఆక్రమణలను తొలగించిన హైడ్రా



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో మరోసారి హైడ్రా అధికారులు బుల్డోజర్లకు పనిచెప్పారు. మాదాపూర్‌లోని సున్నం చెరువులో ఆక్రమణలను తొలగించారు. 32 ఎకరాల విస్తీర్ణంలోని సున్నం చెరువులో భారీగా ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించిన అధికారులు.. సోమవారం తెల్లవారుజామునే బుల్డోజర్లు, జేసీబీలతో అక్కడికి చేరుకున్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన గుడిసెలను కూల్చివేశారు. అదేవిధంగా చెరువు సమీపంలో అక్రమంగా వేసిన బోరు మోటార్లను తొలగించారు.సున్నం చెరువు పరిధిలోని భూగర్భ జలాలను వినియోగించొద్దని ఇటీవల హైడ్రా సూచించిన విషయం తెలిసిందే. చెరువును పునరుద్ధరించే క్రమంలో హైడ్రా ఇక్కడి భూగర్భ జలాలు ఎంతటి ప్రమాదకరస్థాయిలో ఉన్నాయనే అంశంపై పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ద్వారా పరీక్షించింది. తాగునీటిగా సరఫరా చేస్తున్న వాటర్‌ట్యాంకర్లలోని నీటి నమూనాలపై అధ్యయనం చేసింది సీసం, కాడ్మియం, నికెల్ వంటి లోహాల మోతాదు ఈ నీటిలో అధికంగా ఉన్నాయని, ఇవి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని పీసీబీ హెచ్చరించినట్లుగా హైడ్రా తన ప్రకటనలో పేర్కొంది. ఈ నేపథ్యంలో అక్రమంగా నీటిని తరలిస్తున్న పలు వాటర్ ట్యాంకర్లను సీజ్ చేసిందికాగా, సున్నం చెరువు పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలు గత మంటళవారం హైడ్రాకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. తమ నివాసాలను ఖాళీ చేయాలంటూ నోటీసులు ఇవ్వడంతోపాటు సర్వే చేపట్టడాన్ని వ్యతిరేకించారు. ఈ క్రమంలో తాజాగా హైడ్రా అధికారులు తమ గుడిసెలను తొలగించడంతో వారు నిరాశ్రయులు అయ్యారు. నిలువ నీడలేకుండా చేయడంతో తాము ఎక్కడికి వెళ్లాలంటూ రోధిస్తున్నారు. కాగా, రూ.10 కోట్ల వ్యయంతో సున్నం చెరువులో హైడ్రా అభివృద్ధి పనులను చేపట్టింది.

# సిగాచి ఫార్మా మృతులకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి : హరీశ్‌రావు




**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన అగ్ని ప్రమాద ప్రదేశాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఇతర నాయకులతో కలిసి మాజీ మంత్రి హరీశ్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో మాట్లాడి.. అక్కడ అందిస్తున్న సహాయక చర్యల గురించి తెలుసుకున్నారు.అనంతరం మాజీ మంత్రి హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ఘటన జరిగి ఐదు గంటలు గడుస్తున్నా సహాయక చర్యలు అందించడంలో, కుటుంబ సభ్యులకు వివరాలు తెలుపడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తంచేశారు. భారీ పేలుడు జరిగి 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చెప్పారు.ఇంకా ఆయన మాట్లాడుతూ.. 'అధికారులు చెప్పిన వివరాల ప్రకారం.. ప్రమాదం జరిగిన సమయంలో ఫార్మా కంపెనీలో మొత్తం 140 మంది పని చేస్తున్నట్లు తెలుస్తున్నది. నాలుగు అంతస్తుల భవనం కుప్పకూలింది.8 మంది మృతి చెందగా, దాదాపు 26 మందిని పలు ఆసుపత్రులకు తరలించారు. మిగతావారి పరిస్థితి తెలియరావడం లేదు. ఎంతమంది బయటికి రాగలిగారు అనేది అర్థం కాని పరిస్థితి. కుటుంబసభ్యులు వచ్చి ఆందోళన చెందుతున్నారు. తమవారి జాడ చెప్పాలని అధికారులను వేడుకుంటున్నారు. కుటుంబ సభ్యులకు వివరాలు తెలిపే ప్రయత్నం చేయాలని కలెక్టర్, ఎస్పీ గారిని కలిసి చెప్పాను.' అని అన్నారు.'ఇతర రాష్ట్రాల వారు ఇక్కడ పని చేస్తున్నారు. వారి కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ప్రమాదం జరిగి 5 గంటలు గడుస్తున్నా, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. కంట్రోల్ రూమ్ పెట్టాలని, కామన్ ఫోన్ నెంబర్ పెట్టాలని అధికారులకు సూచించాను. ప్రమాదం జరిగి 5 గంటలు అవుతున్నది. ఏం చేస్తున్నరు? వివరాలు తెలియక కుటుంబసభ్యులు ఆవేదన చెందుతున్నరు? ప్రమాదంలో చిక్కుకున్న వారి జాడ వెతికేందుకు ఎన్డీఆర్ఎఫ్ అద్భుతంగా పని చేస్తున్నది. కానీ ఇర్రెస్పాన్సిబుల్‌గా ప్రభుత్వం, అధికార యంత్రాంగం పని చేస్తున్నది. ప్రత్యేక అధికారులను పెట్టుకోండి, అటెండెన్స్ లిస్ట్ పెట్టుకోండి.' అని మాజీ మంత్రి అధికారులకు సూచించారు. 'డ్యూటీలో ఎంత మంది ఉన్నరు అంటే కలెక్టర్ ఒక లెక్క, ఎస్పీ ఒక లెక్క చెబుతున్నారు. 5 గంటల నుంచి ఏ వివరాలు లేవు. బాధ్యతారాహిత్యంగా పని చేస్తున్నది ఈ ప్రభుత్వం. అసలు కార్మిక శాఖ, ప్రభుత్వం ఏం చేస్తున్నది. ఇక్కడకు వచ్చే కుటుంబసభ్యులు ఎవరిని కలవాలో చెప్పండి. హ్యాండ్ మైక్ పెట్టుకుని గైడ్ చేసే బాధ్యత లేదా..? గాయపడ్డ వారిని ప్రైమరీ కేర్ ఆసుపత్రుల్లో జాయిన్ చేస్తున్నారు. 30 శాతం కాలితే డేంజర్, కార్పొరేట్ ఆసుపత్రులకు వారిని ఎందుకు పంపడం లేదు..? ఏఐజీ, కేర్, అపోలో ఆసుపత్రులకు పంపండి.మొదటి గంటలో ట్రీట్మెంట్ అందితే ప్రాణాలు కాపాడవచ్చు. నిర్లక్ష్యంతో గోల్డెన్ అవర్ మిస్ చేస్తున్నారు.' అని హరీశ్‌రావు విమర్శించారు.'క్షతగాత్రులకు మంచి వైద్యం అందించడంలో ప్రభుత్వం ఫెయిల్. కుటుంబాలకు సమాచారం అందించడంలోనూ ఫెయిల్. ఎంత మంది డ్యూటీలో ఉన్నారో గుర్తించడంలో ఫెయిల్. పారిశ్రామిక వాడలో వరుసగా ఇది మూడో సంఘటన. గతంలో జరిగిన సంఘటనలో ఐదుగురు చనిపోయారు. వరుస అగ్ని ప్రమాదాలు జరుగుతుంటే ఏం చేస్తున్నారు..? ఏడాదిలో మూడో సంఘటన జరగటం దురదృష్టకరం.ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది. సేఫ్టీ మెజర్స్ తీసుకోవడంలో ఫెయిల్. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరపాలి.ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే కాపాడే విధంగా చర్యలు రూపొందించాలి. చనిపోయిన కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, క్షతగాత్రులకు మంచి వైద్యం అందించి రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి' అని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు : ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ రూరల్, జూన్ 30 : అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. సోమవారం దేవరకొండ మండలంలోని గన్యానాయక్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేరాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ విద్యా, వైద్యంపై చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. అలాగే రూ.5 లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.10 లక్షలకు పెంచి పేద ప్రజల వైద్యానికి తోడ్పాటును అందిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు వెన్నంటే ఉందని, రైతు భరోసా ద్వారా రైతన్నల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయడం జరిగిందన్నారు. రైతు మొఖంలో చిరునవ్వు చూడటమే తమ ప్రభుత్వ ద్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ, మార్పాకుల అరుణ సురేశ్, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ముల్కనూరు సహకార సంఘంపై వ్యక్తిగత విమర్శలు వద్దు : అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి




**భీమదేవరపల్లి, :** సహకార రంగంలో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం పై వ్యక్తిగత విమర్శలు చేయవద్దని సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఇటీవల ఐదు డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు ఏకగ్రీవమైన విషయం విదితమే. ఇందులో భాగంగా సోమవారం ముల్కనూరు ప్రధాన కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు సమావేశమై అధ్యక్షుడిగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గజ్జి వీరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహకార ఎన్నికల అధికారి కోదండరాములు సమక్షంలో అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా వారు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సహకార సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత కాశీ విశ్వనాథ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. సభ్యులు వ్యక్తిగత నిర్ణయాలకు తావివ్వకుండా సమిష్టి నిర్ణయాలతో అభివృద్ధి కాంక్షించాలని సూచించారు. సహకార సంఘం చేపడుతున్న క్రయవిక్రయాలపై సంఘం కొనసాగుతున్న తీరుపై సభ్యుల సలహాలు, సూచనలను తీసుకుంటామని చెప్పారు. 1956లో స్థాపించబడిన ముల్కనూరు సహకార సంఘం విధి విధానాలను గూర్చి కొత్త తరానికి చెప్పాల్సిన బాధ్యత ప్రతి సభ్యుడిపై ఉందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన యువకులకు సహకార సంఘాల సూచనలు, విధివిధానాలు తప్పక చెప్పాలన్నారు.ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందన్నారు. మార్కెట్ లోకి వెళుతున్న ఉత్పత్తులపై నాణ్యత ప్రమాణాలను పాటిస్తామని హామీ ఇచ్చారు. సంఘం కార్యకలాపాల్లో తప్పులు జరుగుతున్నట్లు మీ దృష్టికి వస్తే తప్పక మాకు చెప్పాలని కోరారు. ముల్కనూరు సహకార సంఘం బలోపేతానికి సభ్యులు మరింత కృషి చేయాలని కోరారతనపై నమ్మకంతో సంఘ అధ్యక్షులుగా 39వ సారి ఏకగ్రీవం చేసిన సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బొల్లంపెల్లి కుమారస్వామి, గసవేన శ్రీనివాస్, గుర్రాల భాస్కర్ రెడ్డి , కాసిరెడ్డి వసంత, ఆంబాల రాములు, బేల కనకమ్మ, కర్రె మహేందర్, కంది రవీందర్ రెడ్డి, మండ శ్రీనివాస్, చవ్వల్ల బుచ్చయ్య, ఈర్ల మూగయ్య, గుగులోతు భాశు, బొల్లపెల్లి వీరారెడ్డి, జీఎం మారుపాటి రాంరెడ్డి, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌పై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం



**హైదరాబాద్:** ఉపఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై గులాబీ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ అన్నారు. వెంగళరావునగర్ డివిజన్ సిద్ధార్థనగర్ కమ్యూనిటీహాల్‌లో స్థానిక కార్పొరేటర్ దేదీప్య అధ్యక్షతన ఆదిమాగంటి కుమారుడు వాత్సల్యనాథ్, కుమార్తెలు అక్షర నాగ, దిషిరా, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, రావుల శ్రీధర్‌రెడ్డి, సోహైల్ భాయ్, మాగంటి సోదరుడు మాగంటి వజ్రనాథ్, తదితరులు నివాళులర్పించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులను గోపీనాథ్ చేపట్టారని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ అన్నారు.థీమ్ పార్క్‌కు, కమ్యూనిటీ హాల్ కు మాగంటి జనరల్ బాడీ సమావేశంలో లెవనెత్తాలని ఆయన కార్పొరేటర్‌కు సూచించారు. ఎన్టీఆర్ తరువాత కేసీఆర్‌ను మించిన నాయకుడు ఎవరూ లేరని తన భర్త దివంగత నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎప్పుడూ చెప్పేవారని ఆయన సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో దినేష్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ రెన్యువల్ చేయాలి సాకే రామాంజనేయులు



**అనంతపురం** :నార్పల మండల తహసిల్దార్ కు సేవ్ ఆర్ డి టి జే ఏసి నార్పల కమిటీ కన్వీనర్ సాకే రామాంజనేయులు ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏమంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ అనంతపురం ఉమ్మడి జిల్లాలో గత 56 సంవత్సరాల నుండి ఆర్డిటి సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకి విద్య వైద్య ఉపాధి వ్యవసాయ రంగాల వారికి అనేక సేవా కార్యక్రమాలతో పాటు వికలాంగులు వితంతులు ఒంటరి మహిళ ఇలా అనేక మందికి అనేక సేవా కార్యక్రమాలను అందిస్తున్నది ఇలాంటి సంస్థ మీద కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ను మంజూరు చేయకుండా నిలుపుదల చేయడం జరిగింది. వాటి వల్ల రాయలసీమలో ఉన్నటువంటి గ్రామాలు అనేక రకాల ఇబ్బందులు గురవుతున్నారు. అక్షరాస్యతా శాతాన్ని పెంచడంలో నిరుద్యోగ సమస్యలు తగ్గించడంలో సమస్త చాలా కృషి చేసిందివీటిని గమనించి ఎఫ్ సి ఆర్ ఏ మంజూరు చేయుటకు పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో ప్రభుదాస్ సోధన పల్లి సూర్యనారాయణ సిద్దిరాచర్లవీర నారప్ప తదితరులు పాల్గొన్నారు

## మాయదార్లపల్లిలో ఆర్,ఓ,వాటర్ ప్లాంట్ ప్రారంభం






**కుందుర్పి జూన్ 30** : మండల పరిధిలోని మాయదార్లపల్లి గ్రామంలో సోమవారం నాబార్డ్ వాటర్ షెడ్ ప్రాజెక్టులో భాగంగా ఆ గ్రామంలో ఆర్,ఓ, ప్లాంట్ ను ప్రారంభం చేశారు. నాబార్డ్ ప్రాజెక్టు జిల్లా అధికారైన డిడియం అనురాధ అధికారి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభం చేశారు. నాబార్డ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నాగరాజు నేతృత్వంలో ఈ పనులు నిర్వహిస్తారు. ఈ గ్రామంలో రూ, కోటి 90 లక్షలతో పనులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి యస్,ఎ,డి,యల్, కోఆర్డినేటర్ రుద్రయ్య, సిబిఓ,కోఆర్డినేటర్ ,భాస్కర్ బాబు, సిఎఆర్ఎ ప్రాజెక్టు కోఆర్డినేటర్ హనుమంత రెడ్డి,కుందుర్పి మండల టీం లీడర్,వెంకటేష్ హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ. గ్రామం లో వాటర్షెడ్ ప్రాజెక్టులో చెక్ డాములు, బండింగ్, జీవనోపాదుల లోన్లు కార్యక్రమాలు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు హాజరు కావడం జరిగింది.

## బడుగు బలహీన వర్గాల పై దాడులు అరికట్టాలి జై భీమ్ రామాంజనేయులు





**అనంతపురం** : మడకశిర లో జై భీమ్ రామాంజనేయులు ప్రెస్ మీట్ లో సాకే ఓబులేసు భారతీయ భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు మద్దతుతో అన్ని ప్రజా సంఘాలు కలిసి రావాలని ప్రజలకి తెలియ జేశారు ఈ సందర్భంగా జై భీమ్ రామాంజనేయులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో బడుగు బలహీన వర్గాల పైన జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు అణచి వేతలు ఈ పాలకవర్గాలు చేస్తున్నారని నిరసనగా జులై 14 తారీఖున సత్యసాయి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం దగ్గర జరగబోయే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని మడకశిర దళిత లీడర్ హనుమంతు అధ్యక్షతన ఆధ్వర్యంలో నిర్వహణ ప్రారంభించినట్లు తెలియజేశారు

## గూగూడు కుల్లాయి స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి శైలజానాథ్



**అనంతపురం** : నార్పల మండల పరిధిలోని గూగూడు గ్రామంలో జరుగుతున్న గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం మాజీ మంత్రి వైసిపి సింగనమల సమన్వయ కర్త గూగూడు కుల్లాయి స్వామి, ఆంజనేయ స్వామిని దర్శనం చేసు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రికి ఆలయ అర్చకులు దేవాదాయశాఖ అధికారులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు ఆయనతోపాటు వైసీపీ సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ నాగేశ్వరరావు, బండ్లపల్లి ప్రతాపరెడ్డి ఎంపిటిసిలు రాజారెడ్డి, శంకర్యాదవ్, నార్పల మండల కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్ సింగనమల మండల కన్వీనర్ పూల ప్రసాద్, మాజీ కన్వీనర్ నిట్టూరు రంగనాథ్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ లోకనాథ్ రెడ్డి వైసీపీ నాయకులు మోరుసు రమణారెడ్డి థియేటర్ భాస్కర్ రెడ్డి, గూగూడు శివ శంకర్ రెడ్డి, శివయ్య గోపాల్ రాజశేఖర్ రెడ్డి శేఖర్ లతీఫ్ మాజీ కోఆప్షన్ సభ్యురాలు సాబిర తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్ ను కలిసిన దేగల కృష్ణమూర్తి



**అనంతపురం** :జాతీయ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వై వి బి రాజేంద్రప్రసాద్ నుఈరోజు కృష్ణాజిల్లా ఉయ్యూరులోని ఆయన సొంత నివాసంలో అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా దేగల కృష్ణమూర్తి వై వి బి రాజేంద్రప్రసాద్ ను పంచాయతీలకు రావలసిన సర్పంచుల నిధులు. 15వ ఆర్థిక సంఘం నిధులు మరియు నరేగా నిధులు త్వరగా విడుదల చేయడానికి కృషి చేయాలని ఆయనకు తెలియజేస్తూ వినతి పత్రం సమర్పించడమైనది ఈ కార్యక్రమం అనంతపురం తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి అధికార ప్రతినిధి నిట్టూరు శివాజీ పాల్గొనడం జరిగింది

# మీరు కూలుస్తారా మమ్మల్ని కూల్చమంటారు

**గంగవరం** : కోర్టు ఉత్తర్వులు పాటించడం తెలియకపోతే పూజ హక్కును మాకు కల్పించండి. ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16) డిమాండ్. అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం చిన్న గార్లపాడు గ్రామంలో కంగాల అబ్బాయి దొర అధ్యక్షతన ఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశం జరిగింది.(274/16) ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ. కోర్టు. ప్రభుత్వాలు. ఏజెన్సీ చట్టాల ప్రకారం ఏజెన్సీలో అక్రమ కట్టడాలను కూల్చకుండా రోడ్డు మైండింగ్ పేరు తోటి కొసరు కొసరుగా కూల్చుతూ. మరి కొన్ని చోట్ల దొంగకి తాళాలు ఇచ్చినట్లు మనకు మీరే జరుపుకోండి అని నాన్ ట్రైబల్ కే అవకాశం కల్పించడంతో నిబంధన ప్రకారం ఎక్కడ కూడా అక్రమ కట్టడాలు జరగడంలేదని కావున అధికారుల్లారా మీరు కలుస్తారా లేక మమ్మల్ని కలవమంటారా. అని అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. గౌరవ సుప్రీంకోర్టు హైకోర్టు అలాగే ప్రభుత్వ జీవోలు ఏజెన్సీ చట్టాలు ప్రకారం ఎక్కడ కూడా ఇన్ని అడుగులు ఇంతవరకు మార్కింగ్ తీసుకోవాల్సిందే అని పేర్కొనలేదని అధికారులు కాసులు కోసం. ప్రజా ప్రతినిధులు గిరిజన యాత్రలో ఓట్లు కోసం చట్ట నిబంధనలను ప్రకారం కూల్చకుండా తప్పుడు తడకలుగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు జిల్లా కలెక్టర్ రోజుకో మాట మాట్లాడడం మొదట్లో 50 అడుగులు 100 అడుగులు అంటూ స్టేట్మెంట్లు ఇచ్చిన కలెక్టర్ గారు చివరికి 30 అడుగులు వరకు కూలుస్తామంటూ చెప్పడం విడ్డూరంగా ఉందని అసలు ఈ కొలతలు ప్రకారం కూల్చని ఏ కోర్టు తీర్పు ఇచ్చింది ఒక చేతపత్రం ద్వారా తెలియజేయాలని ఆయన కలెక్టర్ గారికి కోరారు రాజకీయ పార్టీలు కూడా దొంతుకు దొంతి అన్నట్లుగా. ఒకవేళ కూల్చడం వల్ల పేదలకు అన్యాయం జరుగుతుందని అంటారు. ఒకరేమో కోల్చడం ఆలస్యం చేస్తున్నారని. మరి కొంతమంది ఏమో కొంత మినహాయింపు ఇవ్వాలని ఇవ్వాలని మరీ కొందరు ప్రజా ప్రతినిధులు ఏమో అందరికీ సమానంగా కూల్చాలని స్టేట్మెంట్లు ఇవ్వడం హాస్య స్పందన గా ఉందని విమర్శించారు. కోర్టు ఉత్తర్వులు పాటించని ప్రతి అధికారి కూడా భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చించారు. ఇకపై అక్రమ కట్టడాలను కూల్చివేత ప్రక్రియ ఉద్యమం తీవ్రత రం చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి ఆదివాసులకు ఐక్య సిసి ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజాప్రతినిధులు కార్యాలయాల్లో ఇల్లులు ముట్టడి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. రోడ్డు మైనింగ్ ప్రక్రియ ఆర్ అండ్ బి అధికారులు పంచాయితీ అధికారులు రెవెన్యూ అధికారులు ఒక వరంగా మారిందని అన్నారు దీని ఆధారంగా చేసుకుని లక్ష రూపాయలు దండుకున్నారని ఆయన ఆరోపించారు. మరి కొంతమంది నాన్ డ్రైవర్ కి.రాజకీయ నాయకులకు మధ్యవర్తులకు వహిస్తూ మీ దుకాణాలు మీ ఇల్లు కూల్చి వేయకుండా మేము సెటిల్మెంట్ చేస్తామంటూ డబ్బులు దండుకున్నారని నాన్ ట్రైబల్ మిత్రులారా ఇటువంటి మోసాలు నమ్మి దయచేసి మీ డబ్బులు వృధా చేసుకోకండ. నమ్మొద్దని ఇప్పుడు కాకపోయినా ఎప్పటికైనా కోర్టు ఆదేశాల ప్రకారమే అన్ని అక్రమ కట్టడాన్ని కూల్చివేయా ల్సిందేనని కాబట్టి వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఆయన పిలుపును పలికారు. ఇకనైనా మైదాన ప్రాంతంలో నుంచి వచ్చి గిరిజన యాత్ర వలసల వెయ్యాలని ఈ సందర్భాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు తొలగించిన అక్రమ దుకాణాలందరినీ ఏజెన్సీ ప్రాంతం నుంచి వాళ్లు సొంత మైదానం ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. అలాగే కోర్టు నిబంధనలను ప్రకారం అక్రమాలు పోల్చడం చేతకాకపోతే ఆదివాసులకే పోల్చడానికి ప్రత్యేక అధికారులు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు. మోడిద నూకరాజు డివిజన్ ప్రధాన కార్యదర్శి. జోడి ప్రదీప్ కుమార్ దొర. డివిజన్ నాయకులు పీటా ప్రసాద్. మండల నాయకులు జోడి ఏడుకొండల రావు దొర. కలుముల ప్రసాద్ దొర. పండు దొర. కారం సతీష్ కుమార్ దొర. పరదా శివరామకృష్ణ దొర. తదితరులు పాల్గొన్నారు. కొజ్జా శ్రీను ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి...






# విద్యా సంవత్సరం మొదలు అయినా ప్రారంభం కానీ డిగ్రీ అడ్మిషన్లు నోటిఫికేషన్: జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి

**అనంతపురం** :ఉన్నత విద్యశాఖ మరియు ఉన్నత విద్యా మండలి మధ్య కోల్డ్ వార్ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆపాలని ప్రభుత్వం పాలన ఏడాది పూర్తి అయిన ఇప్పటికీ రాష్ట్రంలో 8 యూనివర్సిటీలలో ఇంచార్జ్ వైస్ ఛాన్సర్ డిగ్రీలో డబుల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలిడిగ్రీ అడ్మిషన్లు తక్షణమే ప్రారంభించాలిఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి అనంతపురం నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళాయి స్వామి పాల్గొన్నారు ఈ సందర్భంగా కుల్లాయి స్వామి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటికీ ఇంతవరకు డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్ ప్రారంభం కాలేదని మండిపడ్డారు ఇంటర్ ఎగ్జామ్స్ పూర్తి అయ్యి డిగ్రీ చేరాలని విద్యార్థులు ఆశతో ఉన్నప్పటికీ ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించలేదని పేర్కొన్నారు. ఉన్నత విద్యా మండలి లో ఇద్దరి మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ వల్ల విద్యార్థి జీవితాలు నష్టపోతున్నారని పేర్కొన్నారు తక్షణమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధు మూర్తి ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ వల్ల అడ్మిషన్లు నిలిచిపోవడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది యూనివర్సిటీలకే నేటికి ఇన్చార్జి పరిపాలనే కొనసాగిస్తున్నారని మండిపడ్డారు ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ తమ పార్టీలో ఉన్నటువంటి నాయకులకు నామినేటెడ్ మరియు డైరెక్టర్లు చైర్మన్ ల పదవులు వస్తున్నాయి కానీ నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తును తీర్చిది ద్దేటువంటి యూనివర్సిటీలకు వైస్ ఛాన్సర్ నియమించడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిందని పేర్కొన్నారు చాలా విశ్వవిద్యాలయాల్లో విసీల మొదలుకొని అనేక కీలక స్థానాలలో ఇన్చార్జిలే కొనసాగడం వల్ల పాలనపై తీవ్ర ప్రభావం పడుతుందని మండిపడ్డారు. ఇన్చార్జిలు విసీలు నియమించిన తర్వాత ఆరు నెలల్లో రెగ్యులర్ విసిలను నియమించాలి కానీ ఉన్నత విద్యలో ఇద్దరి మధ్య జరుగుతున్న వార్ వల్ల నేటికీ వైస్ ఛాన్సులర్ల నియమించడం కూడా వెనకడుగులో ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ఉన్నత విద్యాశాఖ పైన దృష్టి పెట్టి ఉన్నత విద్యాశాఖలో జరుగుతున్న వారం తక్షణమే ఆపి డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్లను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఉన్నత విద్యలో ఏ కోర్సులు ఉండాలా లేదా అన్న నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నత విద్యామండలి సంస్థపైఉంటుందన్నారు,కానీ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు కమిషనర్ వీరిద్దరూ అధికారులు డైరెక్టుగా విద్యాసంస్థలకు వెళ్లి విద్యార్థులను ఎంక్వయిరీ చేశారు. డిగ్రీ విద్యా సంవత్సరం ఈరోజు ప్రారంభమైతే ఎవరిని మీరు ఎంక్వయిరీ చేశారని ప్రశ్నించారు. ఇంకా హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఎందుకని పేర్కొన్నారు. ఇద్దరు వ్యక్తులకు సరిపోవడం వల్ల ఉన్నత విద్యలో చాలా సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. డిగ్రీలో డబ్బులు మేజర్ విధానం విద్యార్థులు తమకు ఇష్టమైనటువంటి కోర్స్ వైపు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు కేవలం సింగిల్ మేజర్ విధానాన్ని ఏర్పాటు చేయడం వల్ల చాలా మంది విద్యార్థులు నష్టపోతారని పేర్కొన్నారు ఇప్పటికే కొన్ని జిల్లాలలో సర్వేలు చేసినప్పటికీ మెజారిటీ అభిప్రాయం డబుల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు కానీ ఉన్నత విద్యలో కొంతమంది అవగాహన లోపం వలన సింగిల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని చూస్తున్నారని తక్షణమే విద్యార్థులకు లాభం చేకూరేటువంటి డబుల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు డిగ్రీ అడ్మిషన్లను తక్షణమే ప్రారంభించాలని పేర్కొన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర అధ్యక్షులు మంజునాథ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ సహాయ కార్యదర్శి చందు పవన్ విజయ్ చిన్న కార్తీక్ సుమంత్ పాల్గొన్నారు




# అక్రమ కట్టడాలను కూల్చివేత ప్రక్రియలో చర్యలు తీసుకోండి

**రంపచోడవరం** : ఆదివాసి సంక్షేమ పరిషత్ 274/16. ఆధ్వర్యంలో ఐటీడీఏ రంపచోడవరం ఎదురుగా నిరసన అనంతరం పిఓ గారికి వినతి పత్రం..

సోమవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్(274/16) ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట నిరసన తెలియజేసి ప్రజా గ్రీవెన్స్ నందు ఐటిడి ప్రాజెక్టు ఆఫీసర్ వారికి అక్రమ కట్టడాలను కూల్చివేత ప్రక్రియలో జరుగుతున్న అవక తవకాలపై అక్రమ మైనింగ్ పై. గిరిజన యాత్రల భూ అక్రమణాలపై టక్స్ అన్న చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిస్థితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీను మాట్లాడుతూ గౌరవ న్యాయస్థాన ఉత్తరాలు మేరకు ప్రభుత్వం జీవోలో ఆదేశాల మేరకు అలాగే ఏజెన్సీ ప్రాంతంలో. 1/70. చట్టం మరి ఇతర ఏజెన్సీ చట్టాల ప్రకారం ఏజెన్సీ ప్రాంతానికి మొత్తం ఆక్రమించుకొని ప్రభుత్వ ఆదివాసి భూములను దూరక్రమంగా కబ్జా చేసి ఏజెన్సీ చట్టాలను విరుద్ధంగా స్థిర నివాసాలు ఏర్పాటు చేసి వ్యాపారాలు వ్యవసాయాలు చేస్తున్న నాన్ ట్రైబల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రంపచోడవరం డివిజన్లో అడ్డతీగల మండలం కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా కొసరి కొసరిగా అక్రమ కట్టడాలను కూల్చాలని అలాగే దేవీపట్నంలోని ఇందుకూరుపేట రాజవొమ్మంగి మండల కేంద్రం వై రామవరం మండల కేంద్రంలో అక్రమ కూల్చడానికి మార్కింగ్ వేసి అక్రమ కట్టడాన్ని కూల్చకుండా నాన్ ట్రైబల్ నుంచి స్థానిక పంచాయతీ రెవెన్యూ అధికారులు మరియు కొంతమంది రాజకీయ నాయకులు డబ్బులు వసూలు చేసి కూల్చే ప్రక్రియను నిలుపుదల చేశారని ఈ విషయంపై స్థానిక అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిఓ గారికి ప్రభుత్వాన్ని కోరారు. డివిజన్లో మరికొన్ని ప్రాంతాల్లో అక్రమ కట్టడాలు గురించి ప్రక్రియ అసలు మొదలు. అక్రమ కట్టడాలను కూల్చివేత మారేడుమిల్లిలో ఒకలాగా రంపచోవడంలో ఒకలాగా అడ్డతీలలో ఒకలాగా కూల్చారని ఇది పూర్తి చట్ట విరుద్ధమని ఎవరికీ నచ్చినట్లు వాళ్లు కూలిస్తే ఇంకా కోర్టు ఆదేశాలకు. ఆదేశాలకు ప్రభుత్వ ఉత్తర్వులకు గౌరవం ఎక్కడుందని ఇదంతా కూడా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని కోర్టు ఉత్తర్భాలు ఉల్లంఘించిన ప్రతి అధికారిపై కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించిన ప్రతి అధికారిపై కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాక రంపచోడవరం డివిజన్ లోపల అక్రమ మైనింగ్ ముఖ్యంగా రంపచోడవరం మండలంలో నరసాపురం గ్రామంలో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ పై పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగింది. నరసాపురం మెటల్ క్వారీ సుమారు పది ఎకరాల ఉంటుందని అక్కడ 2019 నుంచి ఇప్పటి అక్రమ మైనింగ్ కొనసాగుతుందని కొవ్వూరుకు చెందిన ఓ గిరిజన యాత్రల స్థానిక బినామీలను లైసెన్స్ లేకుండా ఎన్ ఓ సి నువ్వు లేకుండా కోట్ల రూపాయలు మైనింగ్ ప్రభుత్వానికి టాక్స్ కట్టకుండా అటు గ్రామ అభివృద్ధి ఎటువంటి నిధులు చెల్లించకుండా ఉంటున్నారని. అసలు ఆ క్వారీల చట్టంగా నిబంధన ప్రకారం ఎటువంటి బ్యాంకు ఎకౌంట్లు లేదని దీని మూలాన దుర్వినియోగం జరుగుతుందని ఆ క్వారీపై ఇప్పటివరకు పిఓ గారికి తెలియజేశారు. దీనిపై పిఓ గారు స్పందిస్తూ తక్షణమే ఎంక్వైరీ వేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఏజెన్సీలో చుట్టూ అమలు అవ్వాలన్నది. అక్కులు దక్కాలి అన్నది ఆదివాసులు మేలుకోవాలని. పార్టీతో సంబంధం లేకుండా ఉద్యమిస్తేనే ఫలాలు పొందగలమని తెలియజేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రమ కట్టడాలు కూల్చివేత ఆగకుండా ముందుకు సాగాలంటే గ్రామస్థాయి నుంచి ఉద్యమం మొదలు అవ్వాలని స్థానిక ప్రభుత్వ అధికారులు. ప్రజా ప్రతినిధులు. పార్టీ నాయకులు నాన్ ట్రైబల్ కి కొమ్ము కాస్తున్న ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తామని తెలియజేశారు. ఇటువంటి ఆదివాసి ద్రోహులు వలెనే మొదట్లో అక్రమ కట్టడాలను కూల్చివేత వేగంగా ఉన్న అధికారులు చేపడుతుంటే. అక్రమ కట్టడాలను తొలగింపు ప్రక్రియను తూతూ మంత్రం గా కొనసాగే విధంగా తూతూ మంత్రం అక్రమ కట్టడాలను తొలగింపు ప్రక్రియను అక్రమ కొనసాగిందని అన్నారు. గిరిజన యాత్రల కొమ్ము కాస్తున్నటువంటి ప్రజా ప్రతినిధులు స్థానిక అధికారులు ఆదివాసి ద్రోహు లని విమర్శించారు. భూ కబ్జాలకు పాల్పడేవారు అంతకులతో సమానమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం అరసం దగ్గర విషమని. కానీ ప్రభుత్వాలు ఆదేశాల మేరకు స్థానిక అధికారులు పనిచేయకపోవడం సిగ్గుచేటు అని స్వయంగా ముఖ్యమంత్రి గారే భూ అక్రమణాలపై ఉక్కు పాదం మోపాలని చెప్తే ఏజెన్సీ ప్రాంతంలో మాత్రం1/70. చట్టాన్ని అమలు చేయకుండా ఏజెన్సీ చట్టాలను నాన్ ట్రైబల్ తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. ఆదివాసి చట్టాలు కేవలం పేపర్ చట్టాలుగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా. న్యాయస్థానాలు. ప్రభుత్వ జీవోలు ఆదేశాల మేరకు మరియు ఏజెన్సీ చట్టాలు నిబంధనలు మేరకు ఏజెన్సీ ప్రాంతంలోని భూ అక్రమణాలపై కఠిన చర్య తీసుకోవాలని అక్రమ కట్టడం తొలగింపు ప్రక్రియను అన్ని ప్రాంతాల్లో వేగవంతం అవ్వాలని కొలతలతో సంబంధం లేకుండా అన్ని అక్రమ కట్టడాలను కూల్చివేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకుంటే ఆదివాసులే అక్రమ కట్టడాలను కూల్చివేతకు హెచ్చించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు. డివిజన్ అధ్యక్షులు మోదీదీ నూకరాజు. డివిజన్ నాయకులు పీటా ప్రసాద్. చోడి ఏడుకొండల దొర. కంగాల అబ్బాయి దొర. కడపల శ్రీనుబాబు. చిలకల గణేష్ రావు. వెన్నెల చిన్నారావు. మామిడి ఈశ్వరరెడ్డి. కారు శివలింగ బాబు. కారు చందర్రావు తదితరులు పాల్గొన్నారు.





# అల్లూరి జిల్లాలో విత్తనాలు పంపిణీ



**అడ్డతీగల 01:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో అడ్డతీగల మండలంలో కోనలవ గ్రామ పంచాయతీలో రైతు సేవ కేంద్రం అడ్డతీగల మండలం సోమవారం నాడు రైతు సేవ కేంద్రం కోన లోవ నందు. 90% రాయితీపై ఖరీఫ్ 2025-26. విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఎం టి ఓ.1318. బిపిటి 5204. రకాల మొత్తం.57. క్వింటాల రైతు సేవ కేంద్రంలో ప్రస్తుతం అందుబాటులో ఉంది. ప్రతి సంవత్సరం ఈ రైతు ఈ రైతు సేవ కేంద్రం ద్వారా కోన లోవ. వీరభద్రపురం. గౌరయ్యపేట. దొర మామిడి. కొట్టం పాలెం. కినపర్తి. లంగుపర్తి. గ్రామాలకు ఈ రైతు సేవ కేంద్రం ద్వారా అందజేయడం జరిగింది. విత్తనాలకు పరిశీలించి రైతులకు అందచేస్తున్నామని. అగ్రికల్చర్ ఆఫీసర్ తరుణ్ తెలిపారు. గౌరవ సర్పంచ్ భూముల అర్జమ్మ. పిచా చట్టం చైర్మన్ గొడుగుల వీరబాబు. ఎంపీటీసీ వీర కృష్ణ. పంచాయతీ సెక్రెటరీ. ఎక్స్ సర్పంచ్ అరివేల దొంగబాబు. రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కి భూములు ఇచ్చిన రైతులను ఆదుకోవాలి సిపిఐ డిమాండ్





**తాడిపత్రి :**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ సంఘమైన రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి రంగా నాయుడు ఆధ్వర్యంలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద సిమెంట్ ఫ్యాక్టరీకి భూములు ఇచ్చిన ప్రతి రైతులను వెంటనే ఆదుకోవాలని భూములు ఇచ్చిన రైతులకు కుటుంబంలో ఫ్యాక్టరీలో పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలి ఆ రైతుకు పింఛన్ ఫ్యాక్టరీ యజమానం నెల నెల పింఛన్ ఇవ్వాలి అలాగే ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల రామ్కో సిమెంట్ ఫ్యాక్టరీ చుట్టుపక్కల పంట రైతుల పొలాలు పూర్తిగా కాలుష్య కూరలో చిక్కుకొని పంట దిగుబడి రానందున ఆ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫ్యాక్టరీ చుట్టుపక్కల ఉన్న పండ్లతోట రైతులకు కూడా పంట నష్ట పరిహారం ఫ్యాక్టరీ యజమాన్యం ఇవ్వాలి అని ధర్నా కార్యక్రమం చేపట్టడంతో ఫ్యాక్టరీ యాజమాన్యం ఒక వారం రోజులు గడువు ఇయ్యండి మీ న్యాయమైన కోరికలన్నీ తీరుస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమంఉపసంహరించుకోవడం జరిగినది.ఈ ధర్నా కార్యక్రమానికి తాడిపత్రి పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్ర మం మద్దతు తెలిపి ధర్నా కార్యక్రమం లో తాడిపత్రి పట్టణ సిపిఐ సమితి నుంచి పట్టణ సహాయ కార్యదర్శులు శ్రీరాములు నాగేంద్ర రమణ నాగార్జున ఈరన్నారాయణ తదితరులుపాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి గుడి దగ్గర 89వ సోమవారం అన్నదానం





**తాడపత్రి :**పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 89వ సోమవారం అన్న ప్రసాద కార్యక్రమం మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటు వంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 89వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినదని.ఈ కార్యక్రమం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగుతున్నది.ఈ కార్య క్రమంలో దాతలు ఆర్. ఓబులేసు ఎం వి సుబ్బయ్య బండి రాజశేఖర్ రెడ్డి తిరునగరి ఆంజనేయస్వామి మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమంలో భాగం కావడం జరిగింది

# తాడిపత్రి డివిజన్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ పదవీ విరమణ



**యాడికి , జూన్ 30:**ఈ రోజుతాడిపత్రి డివిజన్ లో ప్రభుత్వ నేత్రవైద్యాధికారి గా వైద్య సేవలు అందించిన శ్రీ గాదిరాజు మధుసూదనరాజు గారు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పదవీ విరమణ చేశారు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం లో భాగంగా దాదాపు 40 సంవత్సరాలపాటు ఉమ్మడి రాష్ట్రం లోని వివిధ జిల్లాలలో ఆయన పనిచేశారు.1993 నుండి నేటి వరకు 32 సంవత్సరాలు గా తాడిపత్రి నియోజకవర్గం లో గుత్తి గుంతకల్లు పరిధిలో, తాడిపత్రి ఆసుపత్రి లో విజన్ సెంటర్ లో ముఖ్య మంత్రి ఈ ఐ కేంద్రం లో , దృష్టి మరియు కంటి వెలుగు కార్యక్రమాలలో కంటి వైద్య అధికారిగా నిరవధికంగా సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారులు డా.సాయి సుమంత్ రెడ్డి, మలేరియా ఆఫీసర్ శ్రీనివాసులు, సి హెచ్ వో జుబేదా, హెచ్ ఎస్ ఏ ఆర్ పి గౌడ్, మద్దిలేటి, శరత్ తదితరులు సిబ్బంది ఆయనను అభినందించారు.

# స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన రద్దు చేయాలి విద్యుత్ చార్జీలు తగ్గించాలి సిపిఎం డిమాండ్



**అనంతపురం :**
పుట్లూరు మండలం కడవకల్లు గ్రామంలో వైయస్సార్ సర్కిల్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన రద్దుచేసి విద్యుత్ చార్జీలు తగ్గించాలని కరపత్రాలు విడుదల చేయడమైనది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శిఎస్ సూరి మాట్లాడుతూ ఇంటికి స్మార్ట్ మీటర్లు వద్దు కరెంట్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ పేద రైతులు కూలీలు కరెంటు చార్జీలు చాలా ఎక్కువగా వస్తున్నాయని విద్యుత్ చార్జీలు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని దీనికి సిపిఎం పార్టీ మండల కమిటీ కడవకల్లు గ్రామంలోని వైయస్సార్ సర్కిల్లో పోస్టర్లు విడుదల చేయడం జరిగింది మండల నాయకులు సిపిఎం మండల కార్యదర్శి ఎస్ సూరి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి పెద్దయ్య భాస్కర్ రెడ్డి జె పెద్దయ్య వి కుళ్ళాయప్ప నాగముని రంగయ్య గంగయ్య వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు

# వైద్యో నారాయణో హరిః !

**(01 జూలై "జాతీయ వైద్యుల దినోత్సవం" సందర్భంగా)**

వైద్యులు దేవుళ్లతో సమానం. అమ్మానాన్నలు జన్మనిస్తే అనారోగ్య సమయంలో ప్రాణాలు నిలుపుతూ వైద్యులు పునర్జన్మనిస్తారు. స్వచ్ఛమైన తెల్లని కోటు, ఆత్మీయ చెరగని చిరునవ్వు, మొక్కవోని నిబ్బరం, అలుపెరుగని అంకిత భావం, విసుగెరుగని వృత్తి నిబద్ధత, స్వస్థత వర్షించే స్పర్శలు, రోగుల పాలిటి దైవ హస్తాలు, ధైర్యాన్ని నూరిపోసే వాక్చాతుర్యాలు, కరుణ కుమ్మరించే సుగుణాలు లాంటి అనేక ఆదర్శ వ్యక్తిత్వ లక్షణాలు కలిగిన వైద్యులు మన ముందు కనిపిస్తున్న దైవ స్వరూపాలు. వైద్యులు వేసే ప్రతి అడుగు, మాట్లాడే ప్రతి పదం, చేసే ప్రతి చికిత్స, ఇచ్చే ప్రతి సలహా లాంటివి అన్నీ రోగులకు ఆరోగ్య భాగ్యం కలిగించడానికే అంకితం అని తెలుసుకోవాలి. వైద్యుల మానవీయ సంబంధాలు, పాటించే జీవన/వృత్తిపరమైన విలువలు, ఆధునిక వైద్య శాస్త్ర పరిజ్ఞానం, అపార త్యాగ గుణం, తన శ్రేయస్సును పక్కనపెట్టి రోగుల శ్రేయస్సుకు పాటుపడే నిస్వార్థ జీవి ఓ అసాధారణ వైద్యుడు. కరోనా లాంటి విపత్తుల సమయంలో తమ ప్రాణాలను అడ్డుపెట్టి కోట్ల మందికి పునర్జన్మను ఇచ్చిన వైద్యుల అమూల్య సేవలకు తత్సమాన్ని లేదు, వైద్యుడికి ప్రత్యామ్నాయం లేదు.

**జాతీయ వైద్యుల దినోత్సవం-2025:**
పశ్చిమ బెంగాల్ 2వ సిఎంగా సేవలు అందించిన భారత రత్న డా: బిధన్ చంద్ర రాయ్ లేదా డా : బి. సి. రాయ్ జన్మదినం (01 జూలై 1882), వర్ధంతి (01 జూలై 1962) సందర్భంగా భారత దేశవ్యాప్తంగా 01 జూలై రోజున "జాతీయ వైద్యుల దినోత్సవం (నేషనల్ డాక్టర్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రఖ్యాత ఫిజీసియన్‌గా వైద్య సేవలు అందించిన డా: బి సి రాయ్ చొరవతో ఇండియన్ మెడికల్ కౌన్సిల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్లు ప్రారంభం కావడం విశేషం. త్యాగ నిరతి, వృత్తి నిబద్ధత, ప్రేమ మూర్తి అనే పదాలకు నిదర్శనం వైద్యులు మాత్రమే. 2025 జాతీయ వైద్యుల దినోత్సవం ఇతివృత్తంగా "తెర వెనుక : వైద్యం చేసే వారికి నయం చేయడం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

**వైద్యుల ప్రధాన విధులు:**
పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగం లాంటి ప్రధాన సమస్యలు భారతీయులకు అనారోగ్య సమస్యలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా పలు సవాళ్లను ఎదుర్కొంటూనే, అధిక పని గంటలు పని చేస్తూ, శారీరక అలసట, మానసిక ఒత్తిడిని పక్కన పెట్టి రోగులకు వైద్యం చేయడంలోనే దృష్టిని కేంద్రీకరించే వైద్యుల మానసిక స్థితిని అర్థం చేసుకున్న వారికి డాక్టర్లపై అపారమైన ప్రేమాభిమానాలు జనిస్తాయి. పౌర సమాజ ఆరోగ్యమే ఆయనకు ఆనందానిస్తుంది. రోగులకు వ్యాధి నయం అయితే వైద్యులు అపూర్వ విజయంగా భావిస్తారు.రోగుల వేదనలు తన మనసును కలిచి వేస్తాయి. అధిక పని గంటలు, విశ్రాంతి లేని వృత్తి నిబద్ధతలను ప్రదర్శించే వైద్యులు రోగుల పాలిటి ఆపన్నహస్తాలు, ఆయురారోగ్య ప్రదాతలు. రోగాలను నయం చేయడం మాత్రమే కాకుండా ఆత్మ విశ్వాసం నింపే అద్భుత మాటలు, సకాలంలో రోగ లక్షణాలను బట్టి వైద్య చికిత్స చేయడం, దీర్ఘకాలిక రోగాలకు ఉపశమనం కల్పించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని వివరించడం, వ్యాధుల వ్యాప్తి పట్ల అవగాహన కల్పించడం, రోగాల నివారణకు మార్గాలను చూపడం, భావోద్వేగ మద్దతు ఇవ్వడం, రోగులకు తగు సూచనలు చేయడం, అత్యవసర వైద్య సేవలను అందించడం, ఆరోగ్యకర పౌర సమాజాన్ని నిర్మించడం, రోగికి మానసిక/శారీరక సాంత్వన కల్పించడం లాంటి లక్ష్యాలతో వైద్యులు అద్వితీయ అసమాన సేవలను అందిస్తున్నారు.

**జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమాలు:**
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మన కుటుంబ వైద్యులను కలిసి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలపడం, తగు రీతిలో డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేయడం, ప్రేమగా బహుమతులు అందజేయడం, సామాజిక మాద్యమాల్లో వైద్య వృత్తి పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, మన ఊరు వాడల్లో వైద్యులను సన్మానించుకోవడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించవచ్చు.భవిష్యత్తుపై ఆశలను కలిగించడం, రోగుల శ్రేయస్సుకు పాల్పడడం, రోగుల్లో విశ్వాసం నింపడం లాంటివి నిరంతరం తమ విధులుగా భావిస్తున్న ఆదర్శ వైద్యులకు వందనాలు, వారి సేవలకు శతకోటి కృతజ్ఞతలు. ప్రతి 1,000 మంది జనాభాకు ఒక వైద్యుడు, ముగ్గురు నర్సులు ఉండాలి. నేడు భారతంలో ప్రతి 1,456 మందికి ఒక వైద్యుడు, 1.7 నర్సులు మాత్రమే ఉన్నారు. మన దేశంలో వైద్యులు, నర్సుల కొరత ఉండడంతో వైద్యం అందరికీ అందడం లేదు.పొడిగించబడిన పని గంటలు,భావోద్వేగ సమస్యలు, శారీరక అలసట,మానసిక ఒత్తిడి,పరిమిత వనరులు, చట్టబద్ధమైన సమస్యలు, విలువలతో కూడిన వృత్తి నిబద్ధతలు లాంటి సవాళ్ల నడుమ వైద్యవృత్తి ఒక చాలెంజిగ్ వృత్తిగా మారుతున్నది. రోజురోజుకు వృత్తిలో వస్తున్న సాంకేతిక మార్పులను ఆకళింపు చేసుకుంటూ ప్రాణాలను కాపాడాలనే ఏకైక లక్ష్యంతో తమ జీవితాలను ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి అంకితం చేస్తున్న వైద్యులు సదా ప్రశంసనీయులు, అభినందనీయులు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఆర్థిక క్రమశిక్షణ బోధిస్తున్న చార్టర్డ్ అకౌంటెంట్లు

**(01 జూలై "జాతీయ చార్టర్డ్ అకౌంటెంట్ల దినోత్సవం" సందర్భంగా)**

సాధారణంగా చార్టర్డ్ అకౌంటెంట్ల(సిఏ)ను "ఆర్థిక వైద్యులు" లేదా "ఫైనాన్సియల్ డాక్టర్స్" అని కూడా పిలుస్తారు. ప్రైవేట్ ప్రాక్టీస్ చేసినా లేదా బహుళ జాతి కంపెనీలో పని చేసినా చార్టర్డ్ అకౌంటెంట్లు తమ విధి నిర్వహణలో భాగంగా ఆయా సంస్థల ఆర్థిక స్థిరత్వానికి దోహదపడతారు. 01 జూలై 1949 రోజున "ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఏఐ)" అనబడే రెండవ అతి పెద్ద అకౌంటింగ్ సంస్థ ఏర్పడిన సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 01 జూలై రోజున దేశవ్యాప్తంగా "జాతీయ చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవం" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. ఐసిఏఐలో సభ్యులుగా ఉన్న భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్లను నియంత్రించడం, వారి యోగక్షేమాలు చూడడం, వారి రంగంలో వస్తున్న మార్పులను అవగాహన పర్చడం లాంటి ముఖ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. నేడు భారత దేశవ్యాప్తంగా 3.5 లక్షల 'సిఏ'లతో నిబద్ధతతో కొనసాగుతున్నది.

**చార్టర్డ్ అకౌంటెంట్ల ప్రాధాన్యం:**
నేడు 76వ జాతీయ చార్టర్డ్ అకౌంటెంట్ల దినోత్సవం జరుగుపు కుంటున్న వేళ వ్యాపార/ప్రభుత్వ/ప్రభుత్వేతర సంస్థ ఆర్థిక పారదర్శకత, ఫైనాన్షియల్ రిపోర్టింగ్, ప్లానింగ్, ఇంటర్నల్ కంట్రోల్, కార్పొరేట్ గవర్నెన్స్, ఆదాయ పన్నుల సంస్కరణలు, కార్పొరేట్ ఆర్థిక లావాదేవీలు, ఆడిటింగ్, ఆర్థిక నిర్ణయాల్లో సలహాలు ఇవ్వడం,ఆర్థిక విశ్లేషణలు,రిస్క్ మేనేజ్‌మెంట్, కార్పొరేట్ చట్టాల అమలు,సరైన జమ ఖర్చులను చూపడం లాంటి పలు విధులను వృత్తి విలువలతో నిర్వహించడానికి వెన్నెముకగా 'సిఏ'లు నిలుస్తున్నారు. జాతీయ సిఏల దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా సిఏల సేవలను కొనియాడడం, దేశ ఆర్థిక ప్రగతిలో వారి పాత్రను సామాన్య జనాలకు అవగాహన పర్చడం, ఉత్తమ సిఏలను సన్మానించడం, యువతను సిఏ వృత్తి వైపుకు ఆకర్షించడం,ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతను మెరుగు పరచడం, ఐసిఏఐ సంస్థ ప్రగతిని గుర్తించడం, సామాజిక మాద్యమాల్లో ప్రచారం చేయడం, సెమినార్లు లేదా వెబినార్లను నిర్వహించడం,సిఏలకు కృతజ్ఞతలు తెలుపడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు.2025 జాతీయ సిఏల దినోత్సవం ఇతివృత్తంగా "ఆర్థిక శ్రేష్ఠతను సాధించడం (ఎంపవరింగ్ ఫైనాన్షియల్ ఎక్సలెన్స్" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. నేటి డిజిటల్ ఏఐ యుగంలో సిఏలు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడం, ఏఐ టెక్నాలజీ వాడుకోవడం,బ్లాక్‌చైన్,డాటా అనాలిసిస్ వాడుకోవడం తప్పనిసరి కానుంది. ఇలాంటి అత్యాధునిక టెక్నాలజీని సిఏలకు పరిచయం చేయడానికి ఐసిఏఐ స్వచ్ఛందంగా చొరవ తీసుకుంటున్నది. అంకితభావం, వృత్తి నిబద్ధతను ప్రదర్శిస్తున్న సిఏలు దేశ ఆర్థిక వ్యవస్థలకు మూల స్థంభాలుగా నిలుస్తున్నాయి. 01 జూలైన మన చుట్టు ఉన్న సిఏలను కలిసి కృతజ్ఞతలు తెలియజేద్దాం, వారి శ్రమకు తగిన గుర్తింపును ఇద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ప్రమాదకరంగా ఉన్న 11 కె.బి సర్వీస్ వైర్లను మార్పు చేయండి డివైఎఫ్ఐ

**కర్నూలు జిల్లా :**ప్రమాదకరంగా ఉన్న లెవెన్ కెవీ సర్వీస్ వైర్లను మార్పు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ డిమాండ్ చేశారు.ఈరోజు కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర, నగేష్ మాట్లాడుతూ కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో ప్రమాదకరంగా లెవెన్ కెబి సర్వీసు వైర్లు ఉన్నాయని అన్నారు. మిద్దెల పైన మనిషి నిలబడితే తగిలెంత కింద వైర్లు ఉన్నాయని ఎప్పుడైనా ప్రజలకు హాని కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాల క్రితం ప్రజల వ్యతిరేకతతో సర్వీస్ వైర్లు ఏర్పాటు చేశారని తెలియజేశారు. ఆరోజు మొత్తం మట్టి మిద్దెలు ఉన్న కారణంగా సమస్య కనిపించలేదని.మట్టి మిద్దెలు ఆర్చి మిద్దెలు గా మారినప్పటి నుంచి ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు తెలియజేశారు.బాధిత ప్రజలందరూ పేద మధ్యతరగతి వారిని ఉండడానికి కాసింత స్థలం తప్ప ఎలాంటి ఆధారం లేనటువంటి ప్రజలని తెలియచేశారు. కుటుంబాలు పెరిగాయని కొడుకులకు కూతుర్లకు పెళ్లిళ్లు చేశాము ఉండే ఇల్లు సరిపోవటం లేదు పైన ఒక రూమ్ కడదామంటే కూడా అవకాశం లేదని గ్రామ ప్రజలు బాధపడుతున్నారని తెలియజేశారు.శుభకార్యాలు జరిగినప్పుడు ఇంటి ముందు స్థలం లేక పైన ఏర్పాట్లు చేసుకోవడానికి ఎలాంటి అవకాశం లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నామని తెలియజేశారు.వర్షాకాలం ప్రారంభమైతే ఇళ్లకు ఆనుకుని ఉన్న తీగలు ఇల్లంతా షాకు వస్తుందని తెలియజేశారు.ఇంటి నిర్మాణాలు చేపట్టలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అనేకసార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోలేదని అన్నారు. అందుకోసమే ఈ రోజు గ్రామ ప్రజలతో కలిసి ఆందోళన చేశామని ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.అనంతరం ప్రజా పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ నవ్య గారికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు హుస్సేనయ్య డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ బాషా నాయకులు హరి కిషన్ రెడ్డి విశ్వనాథ్ రఘువరన్ గోవర్ధన్ గ్రామ ప్రజలు ఇబ్రహీం వెంకటేశ్వర్లు షాలుబాషా శ్రీరాములు దామోదర్ మద్దిలేటి పెద్ద నాగన్న వలి భాష తదితరులు పాల్గొన్నారు



# బాలికల విద్యను భ్రష్టు పట్టిస్తున్న కూటమి ప్రభుత్వం

**చంద్రగిరి :**వైయస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఓబుల్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు ఉన్నత విద్య అందకుండ వ్యూహాత్మక కుట్ర చేస్తున్నారు ఇందులో భాగంగా హైస్కూల్ ప్లేస్ (ఇంటర్ కాలేజీ విద్య)కు ఏసరు పెట్టిన కూటమి ప్రభుత్వం విటిలో పని చేస్తున్న దాదాపు 1000 మంది స్కూల్ అసిస్టెంట్లు బదిలి తిరిగి ఆయా ఖాళీలను అడ్మిషన్ల అనంతరం కూడా భర్తీ చేయాలని విద్యాశాఖ పాఠాలు చెప్పే వారు లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పలితంగా పిల్లలంతా ప్రైవేట్ కార్పొరేట్ కాలేజిలకు వెళ్లేలా స్కెచ్ గత వైయస్ జగన్ ప్రభుత్వంలో మండలానికి ఒక హైస్కూల్ ప్లస్ ఏర్పాటు మండలానికి రెండు జూనియర్ కాలేజీలు ఉండాలి అనే ఉద్దేశంతో 2022 లో రెండు విడతలో 504 హైస్కూల్ ప్లస్లను ఏర్పాటు చేశారు అయితే వైయస్ జగన్ పై అక్కసుతో నాటి ప్రభుత్వంలోని విద్యా సంస్కరణలను ఒక్కకటిగా రద్దు



చేస్తుంన్నారు అని విమర్శించారు..చంద్రగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందనడానికి ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ ఈసెట్ రిజల్ట్స్ వచ్చి దాదాపు 45 రోజులు అవుతున్నా ఇప్పటికీ కౌన్సిలింగ్ ప్రారంభం కాలేదు మరోవైపు ఈరోజు నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు క్లాసులు ప్రారంభం అవుతున్నాయి ఇంజినీరింగ్ రెండో ఏడాదిలో అడ్మిషన్లకోసం 34వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షలు రాస్తే అందులో 31,922 మంది ఉత్తీర్ణత సాధించారు గతనెల మే 15న ఫలితాలు వెలువడినా ఇప్పటికీ కౌన్సెలింగ్ ప్రక్రియపై షెడ్యూల్ విడుదలచేయకపోవడం ఆ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాకపోవడం విద్యావ్యవస్థలో నెలకొన్న దారుణ పరిస్థితులకు మరో నిదర్శనం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడం మీద ఉన్న శ్రద్ధ విద్యాశాఖ పైన ఉండాలి అని నారా లోకేష్ గారిని డిమాండ్ చేస్తున్నము. ఈ కార్యాక్రమం లో వైయస్ఆర్ విద్యార్థి , యువజన సంఘాల నాయకులు యశ్వత్ రెడ్డి,హరీష్, సాయిరాయల్,శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడానికి ముందుంటాం జై బీమ్రా రావ్ భారత్ పార్టీ ఉరవకొండనియోజకవర్గం ఇంచార్జ్ రామప్ప నాయక్

**అనంతపురం :** కూడేరు జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు కూడేరు మండలంలో ఉన్నటువంటి కూడేరు జర్నలిస్ట్ పిల్లలకు ఉచితంగా నోట్ బుక్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ రామప్ప నాయక్ మాట్లాడుతూ జర్నలిస్ట్ కుటుంబాలకు ఏ ఆపద వచ్చిన ఆదుకోవడానికి జై భీమ్రావు భారత్ పార్టీ సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్న జర్నలిస్ట్ లకు ఈ ప్రభుత్వాలు గుర్తించడం లేదు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై వీర నాగరాజులు. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి వేమన జైభీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చేదుగా ఉండే ఈ ఆహారాలను దూరం పెట్టకండి.. వీటితో ఎన్నో లాభాలు ఉంటాయి..!

ప్రస్తుత తరుణంలో చాలా మంది కేవలం తీపి రుచికే అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు. తీపి పదార్థాలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టం ఉంటుంది. అందుకనే ఇతర రుచులు ఉండే ఆహారాలను తక్కువ తింటుంటారు. అయితే వాస్తవానికి తీపి పదార్థాలను అతిగా తినడం మంచిది కాదు. ఆయుర్వేదం కూడా రోజూ మనం అన్ని రకాల రుచులు కలిగిన ఆహారాలను తినాలని చెబుతుంటుంది. కనుక అన్ని రుచులను మనం ప్రతి రోజూ తీసుకోవాల్సి ఉంటుంది.అయితే కొందరు చేదు రుచిని పక్కన పెడుతుంటారు. చేదుగా ఉండే ఆహారాలను కనీసం ముట్టుకోరు. కానీ వీటిని తింటే అనేక ప్రయోజనాలు కలుగు తాయని ఆయుర్వేదం చెబుతోంది. చేదుగా ఉండే ఆహారాలను కూడా తరచూ తినాల్సి ఉంటుంది. ఈ పదార్థాలు మనకు కలిగే పలు వ్యాధులను నయం చేస్తాయి. ప్రస్తుత తరుణ ంలో చాలా మంది కేవలం తీపి రుచికే అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు. తీపి పదార్థాలు అం టే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టం ఉంటుంది. అందుకనే ఇతర రుచులు ఉండే ఆహారాలను తక్కువ తింటుంటారు.



**ఉసిరికాయలు..**

ఉసిరికాయలు అంటే చాలా మందికి ఇష్టమే. చాలా మంది నేరుగా వీటిని తింటుంటారు. కొందరు వీటితో పులిహోర, పచ్చడి, పప్పు వంటివి చేస్తుంటారు. అయితే ఉసిరికాయల్లో సహజంగానే పులుపు అధికంగా ఉంటుంది. కానీ వాస్తవానికి ఇవి కాస్త చేదు రుచిని కూడా కలిగి ఉంటాయి. కనుక ఉసిరికాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. దీని జ్యూస్‌ను కూడా తాగవచ్చు. ఉసిరికాయల్లో విటమిన్ సితోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. శరీరంలోని వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఉసిరికాయలు యాంటీ ఏజింగ్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక వీటిని తీసుకుంటే చర్మ కాంతి పెరుగుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. కలబంద రసం కూడా కాస్త చేదు రుచిని కలిగి ఉంటుంది. కనుక దీన్ని కూడా ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది.

**కలబంద, పసుపు..**

కలబందలో విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కలబంద రసాన్ని తాగుతుంటే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇక పసుపును మనం నిత్యం వంటల్లో వేస్తుంటాం. ఇది కూడా చేదు రుచినే కలిగి ఉంటుంది. పసుపుతో టీ తయారు చేసి తాగవచ్చు. లేదా పాలలో పసుపు కలిపి తాగవచ్చు. పసుపులో యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. పసుపులో ఉండే కర్ క్యుమిన్ అనే సమ్మేళనం రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీంతో వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది.

**వేపాకులు..**

వేపాకులు చేదుగా ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ వీటిని కూడా తరచూ తినాలి. ముఖ్యంగా రోజూ ఉదయాన్నే పరగడుపునే వేపాకులను తింటే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. చర్మం ఆరోగ్యంగా ఉండడంతో పాటు షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. కాకరకాయ కూడా చేదుగా ఉంటుందనే విషయం తెలిసిందే. దీన్ని తీసుకుంటున్నా కూడా షుగర్, కొలెస్ట్రాల్, అధిక బరువును తగ్గించుకోవచ్చు. దీంతో బీపీ కూడా అదుపులోకి వస్తుంది. ఇక చేదుగా ఉండే మరొక పదార్థం మెంతులు. వీటిని రాత్రి పూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. అనేక రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు.ఇలా పలు రకాల చేదు ఆహారాలను తరచూ తింటుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# అనేక వ్యాధులను తగ్గించే కరక్కాయ.. దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?

ఆయుర్వేదంలో త్రిఫలాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్న సంగతి తెలిసిందే. త్రిఫలాలు అంటే.. కరక్కాయ, తానికాయ, ఉసిరికాయ లను త్రిఫలాలుగా పిలుస్తారు. ఈ మూడింటినీ సమ పాళ్లల్లో కలిపి తయారు చేసిన త్రిఫల చూర్ణాన్ని ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఆయుర్వేదంలో త్రిఫలాల కు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్న సంగతి తెలిసిందే. త్రిఫలాలు అంటే.. కరక్కాయ, తానికాయ, ఉసిరికాయలను త్రిఫలాలుగా పిలుస్తారు. ఈ మూడింటినీ సమ పాళ్లల్లో కలిపి తయారు చేసిన త్రిఫల చూర్ణాన్ని ఔషధంగా ఉపయోగిస్తుంటారు. అయితే త్రిఫలాల్లో ఒకటైన కరక్కాయను నేరుగా తీసుకోవచ్చు. దీన్ని త్రిఫల చూర్ణంలో భాగం చేయాల్సిన పనిలేదు. కరక్కాయను పొడి చేసి నేరుగా తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పలు రకాల వ్యాధులను తగ్గించేందుకు కరక్కాయ ఎంతగానో పనిచేస్తుంది. కరక్కాయను ఏ విధంగా ఉపయోగిస్తే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.



**జీర్ణ వ్యవస్థకు..**

కరక్కాయను తినడం వల్ల మన జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. కరక్కాయ జీర్ణక్రియను పెంపొందిస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కరక్కాయ సహజసిద్ధమైన డిటాక్సిఫైర్‌లా పనిచేస్తుంది. శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతుంది. దీని వల్ల అనేక రోగాల బారి నుంచి బయట పడవచ్చు. ఆరోగ్యంగా ఉంటారు. కరక్కాయను తరచూ తీసుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు, క్రిములకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

**వాపులు, నొప్పులు..**

కరక్కాయలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని తీసుకుంటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ లేదా గౌట్ ఉన్నవారికి కరక్కాయ ఎంతగానో మేలు చేస్తుంది. ఆయా వ్యాధుల నుంచి బయట పడవచ్చు. కరక్కాయ మన శ్వాసకోశ వ్యవస్థకు కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది దగ్గు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. వాపుల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. దీంతో ముక్కు దిబ్బడ కూడా తొలగిపోతుంది. కరక్కాయ మన హృదయ సంబంధ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. దీంతో శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె కండరాలు బలంగా మారుతాయి. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

**లివర్ ఆరోగ్యానికి..**

కరక్కాయ లివర్ ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరుస్తుంది. లివర్ శుభ్రంగా మారేలా చేస్తుంది. దీన్ని తింటుంటే లివర్‌లోని వ్యర్థాల, టాక్సిన్లు బయటకుపోతాయి. ఫ్రీ ర్యాడికల్స్, టాక్సిన్ల వల్ల లివర్‌కు కలిగే నష్టం నివారించబడుతుంది. అలాగే చర్మాన్ని సంరక్షించే గుణాలు కూడా కరక్కాయలో ఉంటాయి. మొటిమలు, గజ్జి, తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలను కరక్కాయ తగ్గిస్తుంది. కరక్కాయలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీని వల్ల వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ఇలా కరక్కాయతో మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు. దీన్ని పొడిగా చేసి కూడా ఉపయోగించవచ్చు. లేదా చిన్న ముక్కను నోట్లో వేసుకుని చప్పరిస్తూ రసం మింగవచ్చు. ఇలా కరక్కాయను తీసుకుంటే పైన తెలిపిన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈ కొత్త ఏడాదిలో ఈ తప్పులు మాత్రం అస్సలు చేయకండి!

కొత్త ఏడాది వస్తోందంటే చాలు.. మనలో చాలామంది ఏవేవో తీర్మానాలు చేసేస్తూంటాం. జనవరి మొదలు ఇది చేసేద్దాం.. అది చేసేద్దాం అని ఎన్నో కలలు, దృఢ నిర్ణయాలు తీసుకుంటాం. అయితే వాటిల్లో 80 శాతానికిపైగా నిర్ణయాలు మొదటి నెల ముగిసేలోగానే అటకెక్కేస్తాయి. కొత్త ఏడాది వస్తోందంటే చాలు.. మనలో చాలామంది ఏవేవో తీర్మానాలు చేసేస్తూంటాం. జనవరి మొదలు ఇది చేసేద్దాం.. అది చేసేద్దాం అని ఎన్నో కలలు, దృఢ నిర్ణయాలు తీసుకుంటాం. అయితే వాటిల్లో 80 శాతానికిపైగా నిర్ణయాలు మొదటి నెల ముగిసేలోగానే అటకెక్కేస్తాయి. అలాంటి వాటిల్లో డబ్బులు ఆదా చేయాలనేది కూడా ప్రధానంగా ఉంటుంది. కానీ ఖర్చు చేసే విషయంలో మాత్రం వెనక్కి తగ్గం. అలా అదనపు ఆదాయం, ఖర్చుల నియంత్రణలో క్రమశిక్షణ పాటించకపోతే ఇబ్బందులు తప్పవు. అందుకే ఈ నూతన సంవత్సరంలో ఈ పొరపాట్లు అస్సలు చేయకండి.

**ప్లానింగ్‌పై అశ్రద్ధా..**

ప్రతీ ఒక్కరికీ ప్లాన్ తప్పక అవసరం. ఈ ఏడాది ప్రపంచమంతటా ఉద్యోగ కోతలు, మాంద్యం, ద్రవ్యోల్బణమే. ఏ రంగం లో పనిచేస్తున్నా.. వీటి ప్రభావం నుంచి బయట పడే అవకాశం మాత్రం లేదు. అందుకే వచ్చే ఏడాది ఆరంభంలో మనం చేసే కొద్దిపాటి ప్లానింగ్ మనల్ని, మన కుటుంబ సభ్యుల్ని కాస్త నిబ్బరం గా ఉంచుతుంది. చక్కని ఆర్థిక ప్రణాళికతో రాబోయే సమస్యల్ని సులభంగా అధిగమించవచ్చు.

**బీమా కవరేజీ**

ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని దుస్థితిలో ఇప్పుడు మానవ జాతి పడిందంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. ఆరోగ్యంగానే ఉన్నాం.. ఏమవుతుందిలే అన్న దీమా అస్సలు పనికిరాదు. కరోనా దెబ్బకు ఎంతోమంది మంచంపట్టారు. అందుకే ఆరోగ్య బీమాలు తప్పనిసరి. ముఖ్యంగా ఫ్యామిలీ ఫ్లోటర్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని కనీసం పది లక్షలకైనా తీసుకోవాలి. జీవిత బీమా విషయంలో కూడా అజాగ్రత్త వద్దు. మనీబ్యాక్ గురించి వెంపర్లాడకుండా ప్యూర్ టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోండి. మీ ఏడాది జీతానికి పదిరెట్ల కవరేజీ ఉండేలా చూసుకోండి. అంటే మీకు ఏడాదికి రూ.6 లక్షల జీతం ఉంటే.. రూ.60 లక్షలకు పాలసీ తీసుకోండి.

**అత్యవసర నిధి**

గడిచిన 2-3 ఏండ్లుగా ప్రతీ ఒక్కరి ఆదాయంలోనూ ఒడిదుడుకులు సాధారణమైపోయాయి వ్యయ నియంత్రణలో భాగంగా సంస్థలు ఉద్యోగులను తొలగిస్తుండగా, మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితితో వ్యాపారాలు మందగించిన పరిస్థితి. అందుకే 6 నెలలకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం. నెలనెలా ఇంత మొత్తం ఖచ్చితంగా ఉండి తీరాల్సిందే అని అనుకునేంత నగదునైనా సరే పక్కన ఉంచుకోండి. దీనివల్ల ఆకస్మిక ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కుతాం.

**ఆర్థిక క్రమశిక్షణ**

ఆర్థిక క్రమశిక్షణ అందరికీ తప్పనిసరి. అదుపు తప్పిన ఖర్చులు పతనానికే దారితీస్తాయి. మితిమీరిన రుణాలు మిమ్మల్ని అప్పుల ఊబి లోకి దింపడమేగాక, మీ రుణ చరిత్రనూ మసకబారుస్తాయి. ముఖ్యంగా క్రెడిట్ స్కోర్ రిస్కులో పడుతుంది. అయితే అప్పుల బాధ, క్రెడిట్ కార్డ్ డిఫాల్ట్స్, ఈఎంఐ బౌన్సులు లేకపోతే క్రెడిట్ స్కోర్ సురక్షితమే. కానీ ఈ స్కోర్ పడిపోతూ వస్తోందంటే.. మీలో ఆర్థిక క్రమశిక్షణ కట్టు తప్పుతోందని అర్థం. అందుకే కనీసం మన క్రెడిట్ స్కోర్ 800కంటే పైనే ఉండేలా చూసుకోవాలి. ఎంత ఎక్కువగా ఈ స్కోర్ ఉంటే.. అంత ఈజీగా, తక్కువ వడ్డీరేట్లకే మనకు రుణాలు లభిస్తాయని అర్థం.

**ఇంటి కొనుగోలు**

నూతన సంవత్సరంలో సొంతింటి కల సాకారాన్ని కూడా లక్ష్యంగా పెట్టుకోవచ్చు. అదనపు ఆదాయాలపై దృష్టిపెట్టి ఈ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకెళ్లండి. అయితే స్థోమతకు మించి ఇండ్ల కొనుగోళ్లకు దిగడం ప్రమాదకరం. మీ బడ్జెట్‌లో కొనుక్కోవడం ఉత్తమం. ఇక గత ఆరు నెలల్లో ఆర్బీఐ 2.25 శాతం వడ్డీరేట్లను పెంచింది. దీంతో ఇప్పటికే ఇండ్ల రుణాలు తీసుకున్నవారిపై పెను భారమే పడింది. అయితే మీ హౌజింగ్ లోన్ టెన్యూర్ ఎంత పెరిగిందో ఒక్కసారి చెక్ చేసుకోండి. పెరిగిన భారం తగ్గించుకోవడానికి సాధ్యమైనంత వరకు ప్రీ-పేమెంట్స్ చేయండి.

**పెట్టుబడులుజి**

మనం ఖర్చు చేయగా మిగిలిన ఎంతోకొంత మొత్తాలను పెట్టుబడులుగా పెడ్తాంటాం. అయితే రియల్ రేట్ ఆఫ్ రిటర్న్ ఎంత ఉందో ఎప్పుడైనా గమనించారా? ఫిక్స్డ్ డిపాజిట్ల ద్వారా ఏడాదికి 8 శాతం వడ్డీ లభిస్తోందని అనుకుందాం. ఇందులో నుంచి ద్రవ్యోల్బణం కింద 6 శాతం తీసేయాల్సి ఉంటుంది. పైన చెప్పిన పరిస్థితుల్లో రియల్ రేట్ ఆఫ్ రిటర్న్ కేవలం 2 శాతం మాత్రమే. అందుకే ఇన్‌ఫ్లేషన్‌ను బీట్‌చేసేలా రిటర్నులు ఉండాలి. ఇందుకోసం మన వయస్సు ఆధారంగా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులను పెట్టడం లాభదాయకం.

# ధ్రువ ప్రాంతాల్లోనే ఓజోన్ పొర ఎందుకు క్షీణిస్తోంది.. కారణమిదే!

ఈ విశ్వం అనంతమైనదని మనకు తెలుసు. కోటానుకోట్ల గ్రహాలు అందులో తేలుతూ ఉంటాయనీ తెలుసు. కానీ ఇప్పటివరకూ వాటిలో.. ఎక్కడా బుద్ధిజీవులు ఉన్నట్టు శాస్త్రవేత్తలు నిరూప ించలేకపోయారు. ఇంత ప్రత్యేకత పుడమికే ఎందుకు ఉంది? ఈ విశ్వం అనంతమైనదని మనకు తెలుసు. కోటానుకోట్ల గ్రహాలు అందులో తేలుతూ ఉంటాయనీ తెలుసు. కానీ ఇప్పటివరకూ వాటిలో ఎక్కడా బుద్ధిజీవులు ఉన్నట్టు శాస్త్రవేత్తలు నిరూపించలేకపోయారు. ఇంత ప్రత్యేకత పుడమికే ఎందుకు ఉంది? అన్న ప్రశ్నకు 'రేర్ ఎర్త్ హైపోథిసిస్' అనే సిద్ధాంతం జవాబు చెబుతుంది. జీవం ఏర్పడటానికీ, తెలివితేటలు సంతరించుకోవడానికీ, మనుగడ కొనసాగించడానికీ చాలా సంక్లిష్టమైన వాతావరణం కావాలి. ఏదో ఒక్క పరిస్థితి అనుకూలించినంత మాత్రాన ఇది జరగదు. సూర్యుడి నుంచి భూమి ఉండే దూరం, ఆ భూమి వాలుగా తిరగడం, గురుత్వాకర్షణ శక్తి, ఇక్కడి నేల తీరు, నీటి లభ్యత, వాయువుల శాతం అన్నీ కలిసి అరుదైన జీవులు బతికేందుకు కావాల్సిన వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. ఈ పరిస్థితులలో ఓ ముఖ్యమైన వ్యవస్థ- ఓజోన్ పొర. ఈ రక్ష ఛత్రం లేకపోతే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలు మనను తాకుతాయి. నిలువునా దహించేస్తాయి. భూమి నిలువెల్లా మండిపోతుంది. సున్నితమైన మనుషుల చర్మాల మీద ఆ ప్రభావం మరింత ప్రతికూలం. ఒక్కమాటలో చెప్పాలంటే వెల్డింగ్ మంట కింద నేరుగా నిలబడినట్టే! తల్లి గర్భంలోని మాయపొరలా మనల్ని సంరక్షిస్తున్న ఆ ఓజోన్ పొరకు మన చేజేతులారా చిల్లులు పెట్టేస్తున్నాం. ఇది కచ్చితంగా మానవాళి స్వయంకృతాపరాధమే! ఓజోన్ అనే మాట మనకు కొత్త కాదు. ఓ నలభై ఏళ్ల నుంచి రకరకాల కథనాలు వింటూనే ఉన్నాం. ఓజోన్ పొర చిల్లుపడిందనీ, దానికి మానవ తప్పిదాలే కారణాలనీ చదువుతున్నాం. కొన్ని పరిశ్రమలు, కొద్ది దేశాలు కారణంగానే ఇలా జరిగిందన్న బలమైన అభిప్రాయం ఏర్పడింది. కానీ, ఇంట్లో మన మానాన మనం టీవీ చూస్తూ, పని సాగిస్తూ, వంట చేస్తూ, పడుకుంటూ బుద్ధిగా, భద్రంగా ఉండే మన చర్యలు నేరుగా ఆ ఓజోన్ పొరకు చిల్లు పెడుతున్నాయంటే నమ్మలేం, ఒప్పుకోం! కానీ ఇది నిజం. సమష్టిగానూ, ప్రత్యక్షంగానూ మనం చేసే చాలా పనులు ఓజోన్ పొరకు విఘాతం కలిగిస్తున్నాయి. ఈ విషయం గురించి మరింత ప్రచారం చేసేందుకే ఏటా సెప్టెంబరు 16న 'ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు.

**సంతృప్తికరమైన గతం!**

1970లలో కొంతమంది శాస్త్రవేత్తల పరిశోధనతో ఈ ప్రయాణం మొదలైంది. అప్పటికే నిత్యజీవితంలో భాగమైపోయిన 'సీఎఫ్‌సీ' అనే వాయువులు నేరుగా వాతావరణంలోకి కలిసిపోయి, ఓజోన్ పొర వరకూ వెళ్తున్నాయనీ అక్కడి ఓజోన్ అణువులను విచ్ఛిన్నం చేస్తున్నాయని వారు కనుగొన్నారు. ఈ విషయాన్ని పరిశోధించిన కొందరికి నోబెల్ బహుమతి దక్కింది. ఈ విషయాన్ని అటు ప్రభుత్వాలు ఇటు పర్యావరణ వేత్తలు తీవ్రంగా పరిగణించడంతో ఓజోన్ పొరకు విఘాతం కలిగించే రసాయనాలను నియంత్రించాలనే ఆచరణ మొదలైంది. 1987లో కెనడాలోని మాంట్రియల్ నగరంలో జరిగిన 'ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం' సమావేశంలో కార్యాచరణకు ప్రణాళిక సిద్ధం చేశారు. అయితే, చాలామందికి ఐక్యరాజ్యసమితి పరిధుల మీదా, ప్రభావం మీదా తీవ్రమైన అపనమ్మకాలు ఉంటాయి. ఈ మాంట్రియల్ ప్రొటోకాల్‌ను అందుకు జవాబుగా భావిస్తుంటారు. కానీ, ఈ విషయంలో అందుకు భిన్నంగా జరగడం విశేషం. ఐరాస సభ్యదేశాలన్నీ ఒక్కతాటి మీదకు రావడమే కాకుండా నాటి ఒప్పందాన్ని చాలా నిబద్ధతతో అమలు చేశాయి. 1980లలో కనిపించిన ఓజోన్ పొర చిల్లు చాలావరకు పూడుకుపోవడమే ఇందుకు నిదర్శనం. 1987 సెప్టెంబర్ 16 నాడు ఈ మాంట్రియల్ ఒప్పందానికి నాంది పలికారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఏటా అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుతున్నారు.

**వెంటాడే శత్రువు సీఎఫ్‌సీ**

రిఫ్రిజిరేటర్లను కనిపెట్టిన కొత్తలో వాటిలో పదార్థాలను చల్లబరిచేందుకు అమోనియా, మీథేన్, సల్ఫర్ డయాక్సైడ్ లాంటి వాయువులను ఉపయోగించేవారు. వీటివల్ల అగ్ని ప్రమాదాలు జరగడం, ఫ్రిజ్‌లో పెట్టిన పదార్థాలు వాసన రావడం లాంటి సమస్యలు ఉండేవి. ఇందుకు విరుగుడుగా క్లోరిన్, ఫ్లోరిన్, కార్బన్ అణువులను కలిపిన సీఎఫ్‌సీలను రూపొందించారు. వీటి తయారీ తేలిక, ప్రమాదాలు తక్కువ. కాబట్టి 1930ల నుంచి విచ్చలవిడిగా వీటి వాడకం మొదలైంది. ఈ సీఎఫ్‌సీకి హైడ్రోజన్ కలిపితే వచ్చే హెచ్‌సీఎఫ్‌సీలు కూడా వినియోగంలోకి వచ్చాయి. ఓ రకంగా వీటి ఆవిష్కరణ సంచలనమే. ఎయిర్ కండిషనర్ లాంటి పరికరాల పనితీరును అవి మార్చేశాయి. సీఎఫ్‌సీ అంటే కేవలం ఒకే పదార్థం కాదు ఇందులో చాలా రకాలుంటాయి.వీటి అణువుల కలయికలో మార్పులు, చేర్పులు చేస్తూ క్లోరోడైఫ్లోరోమీథేన్, క్లోరోఫ్లోరోమీథేన్, బ్రోమోక్లోరోడైఫ్లోరోమీథేన్ ఇలా రకరకాల రసాయనాలను సృష్టించారు. వీటి వాడకం కేవలం ఫ్రిజ్‌లు, ఏసీలకు మాత్రమే పరిమితం కాలేదు. మంటలను ఆర్పేందుకు, ప్యాకింగ్ చేసేందుకు,



యంత్రాలను శుభ్రం చేసేందుకు ఇలా చాలా సందర్భాలలో వినియోగించడం మొదలుపెట్టారు. ఫోమ్ తరహా నిర్మాణం ఏర్పడేందుకు (బ్లోయింగ్ ఏజెంట్), బాటిల్ లోపల ఉన్న ద్రవం వాయువు రూపంలో బయటికి వచ్చేందుకు (ఏరోసోల్) సీఎఫ్‌సీలను విచ్చలవిడిగా వాడేశారు. దీనర్థం మన పరుపుల్లో వాడే ఫోమ్, డియోడరెంట్లకి వాడే స్ప్రే, కుర్చీలకు వాడే ప్లాస్టిక్ అన్నిటిలోనూ సీఎఫ్‌సీ ఉండేదన్నమాట. ఇంత అమాయకంగా కనిపిస్తూ, విశ్వవ్యాప్తం అయిపోయిన సీఎఫ్‌సీలు ఓజోన్‌కు చిల్లుపెడతాయనే ఆవిష్కరణ ప్రపంచానికి ఓ షాక్!

**అనూహ్యమైన నష్టం!**


1980ల నాటికి సీఎఫ్‌సీలతో తయారయ్యే పదార్థాలు కొన్ని లక్షల టన్నులకు చేరుకున్నాయి. ఇవి ఓజోన్ పొరను విచ్ఛిన్నం చేస్తాయనే వాదన ఆశ్చర్యంగా ఉండవచ్చు కానీ జరిగింది అదే. సీఎఫ్‌సీ అణువులు భూమి ఉపరితలాన్ని చేరుకోగానే, సూర్యరశ్మి వల్ల అందులోని క్లోరిన్ అణువు విడిపోతుంది. ఇక ఓజోన్ అనేది మూడు ఆక్సిజన్ అణువుల కలయిక . సీఎఫ్‌సీ నుంచి విడిపో యిన క్లోరిన్ అణువు, లోని ఒక ఆక్సిజన్ కణంతో కలుస్తుంది. దాంతో $O_3$ కాస్తా $O_2$ గా మారిపోయి వాతావరణంలో కలిసిపోతుంది. ఇది ఒకసారి జరిగితే పెద్ద సమస్య కాకపోవచ్చు. మళ్లీ మళ్లీ క్లోరిన్ అణువు విడిపోవడం, అక్కడ ఉన్న ఓజోన్ అణువులను విచ్ఛిన్నం చేయడం ఇలా దాదాపు లక్షసార్లు జరుగుతుందట. అంటే! ఒకే ఒక్క సీఎఫ్‌సీ అణువు వల్ల లక్ష ఓజోన్ అణువులు నాశనం అయిపోతాయి. సీఎఫ్‌సీల కోసం వాడే మరో రసాయనమైన బ్రోమిన్ మరింత ప్రమాదకరమని చెబుతారు. ఇక్కడ మనం గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే ఓజోన్ పొర అని పేరు ఉన్నంత మాత్రాన అది వ్యాపించి ఉన్నంతమేరా దట్టంగా ఓజోన్ అణువులు ఉంటాయని కాదు. అవి ఆ పొరలో తేలుతూ ఉంటాయంతే! ఓ 15 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఆ పొరలోని ఓజోన్ అణువులను కనుక దగ్గరికి నొక్కితే కేవలం మూడు మిల్లీమీటర్ల మందాన మాత్రమే ఆ పొర ఉంటుంది. దీన్నిబట్టి అవి ఎంత అపురూపమో అర్థమవుతుంది.

**నిరంతరం యుద్ధం!**

1970ల నాటికి కానీ సీఎఫ్‌సీల వల్ల జరిగే హాని గురించి లోకానికి తెలియలేదు. అప్పటికే ఆ సాంకేతికతతో వాడే కొన్ని లక్షల ఫ్రిజ్‌లు, ఏసీలు లోకాన్ని ముంచెత్తాయి. పైగా సీఎఫ్‌సీలతో రూపొందించిన పాత వస్తువులను రీసైకిల్ చేసినప్పుడు కూడా కొంత నష్టం జరుగుతుంది. అందుకే ఈ రసాయనాలను పూర్తిగా నిషేధించిన తర్వాత కూడా వాటి ప్రభావం మరో 50 ఏళ్ల వరకూ ఉంటుందని అంచనా. పైగా ఈ సీఎఫ్‌సీ సాంకేతికత మీద ఆధారపడే డ్యూపాంట్ లాంటి కొన్ని సంస్థలు మొదట్లో తమ ఉత్పత్తులు హానికరమనే విషయాన్ని ఒప్పుకోలేదు. కానీ, ఓజోన్ పొర ఎన్నడూ లేనంత దారుణంగా పలచబడిందనే శాస్త్రవేత్తల హెచ్చరికతో ఐరాసలోని సభ్యదేశాలు మాంట్రియల్ ఒప్పందానికి సిద్ధపడక తప్పలేదు. ఆ తర్వాత క్యోటో ప్రొటోకాల్, కిగాలి అమెండ్‌మెంట్ లాంటి మరిన్ని ఒప్పందాలతో సీఎఫ్‌సీ, హెచ్‌సీఎఫ్‌సీ, (hydrochlorofluorocarbons)ల మీద ఉక్కుపాదం మోపాయి. ఇదంతా ఒక్కరోజులో జరిగింది కాదు. అలా సాధ్యమూ కాదు. కొన్ని దశాబ్దాల మేర పరుచుకున్న ప్రయాణమిది. ఇప్పటికీ అనధికారికంగా చైనాలో వీటి వినియోగం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. వైద్యం లాంటి అత్యవసర పరిస్థితుల్లోనూ వీటి వినియోగం ఉంది. కానీ, మునుపటితో పోలిస్తే వాటి ఉనికి దాదాపు 99 శాతం తగ్గిపోయినట్టు గణాంకాలు చెబుతున్నాయి.

**ఓజోన్ పల్చబడితే..**

సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల నుంచి రక్షించే ఓజోన్ పొర కనుక పల్చబడితే భూమ్మీద ఉన్న సకల జీవరాశుల మీదా కచ్చితమైన, స్పష్టమైన ప్రభావం ఉంటుంది. మనుషులులో ఇది చర్మవ్యాధులు, క్యాన్సర్, శుక్లాలు, కంటిచూపు కోల్పోవడం, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం లాంటి సమస్యలకు దారితీస్తుంది. ఎలాంటి రక్షణా లేని జంతువుల శరీరాల మీద దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. నీటిలో తేలియాడే చిన్న నాచులాంటి పదార్థాలను 'ఫైటోప్లాంక్టన్' అంటారు. చిన్న చేపలు వీటిని తినే బతుకుతాయి. వాటిని తిని పెద్ద చేపలు ఇలా సముద్ర జీవుల ఆహార వలయానికి ఈ ఫైటోప్లాంక్టన్స్ చాలా కీలకం. అతినీలలోహిత కిరణాలు వీటిని నాశనం చేస్తాయి. ఫలితంగా సముద్రంలో జీవరాశి తగ్గిపోతుంది. చెట్ల మీద అతినీలలోహిత కిరణాల ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. ఆకుల పరిమాణం తగ్గిపోవడం, అవి సూర్యరశ్మి నుంచి ఆహారం తయారుచేసుకోలేకపోవడం కనిపిస్తుంది. పూలు, పండ్ల ఉత్పత్తి తగ్గిపోతుంది. త్వరగా చీడపీడలకు




గురవుతాయి. ఓజోన్ పొర పల్చబడటం వల్ల కలిగే నష్టాల జాబితా చాలా పెద్దదే. ఒక్కమాటలో చెప్పాలంటే మాత్రం అది ప్రాణాంతకం!

**అయినా మనిషి మారలేదు!**

సీఎఫ్‌సీలను నిషేధించేసినంత మాత్రాన, ఓజోన్ పొర క్షేమంగా ఉన్నట్టు కాదు. తెలిసో, తెలియకో, పట్టించుకోకనో మనం చేసే పనులు, వాడే ఉత్పత్తులు నేరుగా ఓజోన్ పొరకు ఎక్కుపెడుతున్నాయి. ఉదాహరణకు క్లోరిన్ వాడకం! నీళ్లలో బ్యాక్టీరియాను చంపడం దగ్గర నుంచీ, కాగితం తయారీ వరకూ చాలా చోట్ల క్లోరిన్ ఉపయోగిస్తారు. నిస్సందేహంగా ఇది పర్యావరణానికి ప్రమాదకరమే. ఇక బ్రోమిన్ పరిస్థితి కూడా ఇంతే! రంగులు, పురుగుమందులు, మందులు లాంటి ఉత్పత్తులలో బ్రోమిన్ వాడకం విచ్చలవిడిగా కనిపిస్తుంది. ఇప్పటి ఏసీలలో, ఫ్రిజ్‌లలో సీఎఫ్‌సీలు లేవని సంబరపడిపోవడానికి వీల్లేదు. వాటిని విచ్చలవిడిగా వాడటం వల్ల చాలా కరెంటే ఖర్చవుతుంది. మరి ఆ విద్యుత్తును ఎలా ఉత్పత్తి చేస్తున్నాం? ఇప్పటికీ లోకంలో 80 శాతం విద్యుత్తు బొగ్గు, గ్యాస్ లాంటి పరిమిత వనరుల నుంచే తయారుచేస్తున్నారు. వీటిని విద్యుత్తు కిందకి మార్చే ప్రక్రియలో కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులు అంతులేనంతగా వెలువడుతున్నాయి. ఓజోన్ పొరకు చిల్లు పెడుతున్నాయి. డియోడరెంట్ల నుంచి పురుగుమందుల వరకూ' ఏరోసోల్' అనే సాంకేతికత మీదే ఆధారపడుతున్నాం. ఇలా బటన్ నొక్కగానే, అలా ద్రవం బయటకు చిమ్మాలని మన అంచనా. కానీ, ఈ ప్రక్రియ కోసం చాలా హానికారక రసాయనాలను వాడతారని గమనించం. అంతేకాదు. బాటిల్ నుంచి బయటకు వచ్చిన సూక్ష్మమైన 'ఏరోసోల్స్' గాలిలో తేలియాడుతూ ఉంటాయి. సూర్యకాంతిని అడ్డుకోవడం నుంచి దుమ్మును చేర్చుకోవడం వరకూ ఇవి సవాలక్ష సమస్యలకు దారి తీస్తున్నాయి. రోజురోజుకూ మాంసాహారం పట్ల ఆసక్తి పెరిగిపోతున్నది. అప్పుడప్పుడు తినే అలవాటును మించి మాంసాహారాన్ని భుజిస్తున్నారు. కార్బన్ డై ఆక్సైడ్ కంటే ప్రమాదకరమైన నైట్రస్ ఆక్సైడ్, మీథేన్ పెరిగిపోవడానికి ఇది ముఖ్య కారణం. ఓ అంచనా ప్రకారం మనం ఉత్పత్తి చేస్తున్న మొత్తం నైట్రస్ ఆక్సైడ్‌లో 65 శాతం పశువుల పెంపకం నుంచే వెలువడుతున్నది.

**చిన్నచిన్న చర్యలతో చెక్!**

ఇంధన వనరుల్ని అది కరెంటు కావచ్చు, పెట్రోల్ కావచ్చు! ఎంత తక్కువగా వాడితే అంత మంచిది. చాలామంది బ్యాటరీ వాహనాలు వాడుతున్నాం కదా అని సంబరపడుతుంటారు. కానీ దాన్నికూడా విద్యుత్తుతో చార్జ్ చేయాల్సిందే కదా! ప్రభుత్వాలు సహజమైన లేదా తక్కువ రసాయనాలతో పనిచేసే ఉత్పత్తులను ప్రోత్సహించాలి. ఉదాహరణకు అయస్కాంత క్షేత్ర ఆధారంగా రూపొందించే రిఫ్రిజిరేటర్లలలో ఎలాంటి రసాయనం వాడాల్సిన పనీ లేదు. వాటికి విద్యుత్ కూడా చాలా తక్కువ ఖర్చవుతుంది. మన ఇళ్లలో వాసనలు పోయేందుకు, మరకలు వీడేందుకు ఘాటైన కెమికల్స్ వాడే అలవాటు పెరిగిపోయింది. వీటిలో క్లోరిన్ లాంటి పదార్థాలు చాలా ఎక్కువగా, ప్రమాదకర స్థాయిలో ఉండే అవకాశం ఉంది. వాడిపారేసే (సింగిల్ యూసేజ్) ఉత్పత్తుల వాడకం తగ్గించడం వల్ల వృథా తగ్గడమే కాకుండా, ప్లాస్టిక్ లాంటి పదార్థాల స్థాయి తగ్గుతుంది. భూమికి భారం, కష్టం ఉండవు. రంగులైనా, సుగంధ ద్రవ్యాలైనా, ఆహార పదార్థాలైనా%ÉÜ% మన నిత్య జీవితంలో వాడే ప్రతి ఉత్పత్తీ వీలైనంత సహజంగా ఉండేట్లు చూసుకుంటే చాలు. మాంట్రియల్ ఒప్పందం పుణ్యమా అనిఐరాసలోని సభ్యదేశాలన్నీ తీసుకున్న చొరవ వల్ల 1990ల నాటికి ఓజోన్ పొర మళ్లీ పుంజుకోవడాన్ని గమనించారు. కానీ ఇంతకు ముందు అనుకున్నట్టు ఓసారి వాతావరణంలోకి చేరిన సీఎఫ్‌సీల ప్రభావం కొన్ని దశాబ్దాల వరకూ ఉంటుంది. అందుకే ఓజోన్ పొర ఆరోగ్యకరమైన స్థాయికి చేరుకోవడానికి మరో 50 ఏళ్లు పడుతుందని అంచనా! అది సాధ్యమా కాదా అన్నది మన చేతుల్లోనే ఉంది.

**ధ్రువ ప్రాంతాల్లోనే ఎందుకు?**

ఓజోన్ పొర అంటార్కిటిక్ దగ్గర మాత్రమే పల్చబడటం చూసి మొదట్లో ఇది సహజ పరిణామం అని వాదించేవారు. అక్కడ ఉండే ఉష్ణోగ్రతల వల్ల ఓజోన్ పొర కొంత పల్చబడే మాట వాస్తవమే. కానీ అక్కడ స్తబ్దుగా, అతిశీతలంగా ఉండే వాతావరణంలో క్లోరిన్, బ్రోమిన్‌ల ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుం దని తేలింది. అంతేకాదు అక్కడి చీకటి వాతావరణంలో సీఎఫ్‌సీ అణువులు నెలల తరబడి పేరుకుని ఉంటాయి. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఎప్పుడైతే ఒక్కసారిగా సూర్యరశ్మి వాటిని తాకుతుందో ఓ విస్ఫోటనం లాంటి చర్యకు దారితీస్తుంది. ఫలితంగా ఓజోన్ చిల్లు అక్కడే కనిపిస్తున్నది.

# టీమిండియా కోసం ఇంగ్లండ్ లెజెండ్

ఇంగ్లండ్ పర్యటనను పరాభవంతో మొదలు పెట్టిన టీమిండియా.. ఇప్పుడు ప్రతీకారంతో రగిలిపోతోంది. లీడ్స్ టెస్టులో ఓటమి గిల్ సేనను నిరాశలో ముంచేసింది. అయితే వెంటనే తేరుకొని ప్రాక్టీస్ మొదలుపెట్టిన భారత జట్టు.. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే రెండో టెస్ట్ కోసం జోరుగా సన్నద్ధమవుతోంది. స్టోక్స్ సేన బెండు తీసి సిరీస్‌ను 1-1తో సమం చేయాలని చూస్తోంది. ఈ తరుణంలో మెన్ ఇన్ బ్లూకు అండగా నిలబడుతున్నాడో ఇంగ్లండ్ స్టార్. సొంతజట్టుకు వ్యతిరేకంగా, గిల్ సేనకు అనుకూలంగా పని చేస్తున్నాడు. అతడు ఎవరనేది ఇప్పుడు చూద్దాం..మైండ్‌సెట్ ముఖ్యం..భారత జట్టు ఆటగాళ్లకు సాయం చేస్తున్నాడు ఇంగ్లండ్ దిగ్గజం కెవిన్ పీటర్సన్. స్పిన్నర్లకు అంతగా అచ్చిరాని ఇంగ్లీష్ కండీషన్స్‌లో వికెట్లు ఎలా తీయాలో నేర్పిస్తు న్నాడు. ఈ విషయాన్ని స్వయంగా చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ బయటపెట్టాడు. 'కెవిన్ పీటర్సన్ నాకు కొన్ని సలహాలు ఇచ్చాడు. ఇంగ్లండ్‌లో ఎలా రాణించాలో చెప్పాడు. ఇక్కడి ఫీల్డింగ్ పొజిషన్స్, పిచ్‌ల గురించి అర్థం అయ్యేలా వివరించాడు. ఎలాంటి మైండ్‌సెట్‌తో బౌలింగ్ చేయాలో సూచించాడు' అని కుల్దీప్



చెప్పుకొ చ్చాడు.దూకుడు మంత్రంతో ఇంగ్లండ్ పిచ్‌లపై వికెట్లు తీయాలంటే అటాకింగ్ అప్రోచ్‌తో ముందుకెళ్లాలని పీటర్సన్ సూచించాడని కుల్దీప్ తెలిపాడు. ఫీల్డ్ పొజిషన్స్ దగ్గర నుంచి బంతులు సంధించడం వరకు అన్నింటా దూకుడుగా ఉంటే సత్ఫలితాలు వస్తాయని చెప్పాడని పేర్కొన్నాడు. బ్యాటర్లను ఎలా ఔట్ చేయాలనే దాని మీదే దృష్టి పెట్టాలని సజెషన్ ఇచ్చాడని తెలిపాడు కుల్దీప్. దీంతో సొంత జట్టుకు వ్యతిరేకంగా, భారత్‌కు అనుకూలంగా పీటర్సన్ వ్యవహరిస్తున్నాడని కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అయితే మరికొందరు మాత్రం పీటర్సన్ ప్రొఫెషనల్ క్రికెటర్ అని, కుల్దీప్ రాణించాలనే ఉద్దేశంతోనే అతడు సలహా ఇచ్చాడని చెబుతున్నారు. కాగా, లీడ్స్ టెస్ట్‌లో ఆడని కుల్దీప్.. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో బరిలోకి దిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

# యాక్సిడెంట్ తర్వాత డాక్టర్‌ను రిషభ్ పంత్ అడిగిన తొలి ప్రశ్న అదేనట

టీమిండియా స్టార్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ రిషభ్ పంత్ ప్రస్తుత ఇంగ్లండ్ సిరీస్‌లో అదరగొడుతున్నాడు. తొలి టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు చేశాడు. ఎన్నో రికార్డులను నెలకొల్పాడు. పంత్‌కు గతంలో ఓ భారీ ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. 2022లో జరిగిన కారు ప్రమాద ంలో పంత్ త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డాడు. వెంటనే అతడిని సమీపంలోని ఆస్పత్రికి తరలిం చారు. వైద్యులు అతడికి శస్త్ర చికిత్స చేసి కాపాడారు .యాక్సిడెంట్ అయి హాస్పిటల్‌కు తీసుకెళ్లగానే డాక్టర్‌ను చూసిన పంత్.. 'నేను మళ్లీ క్రికెట్ ఆడగలనా' అని ప్రశ్నించాడట. ఈ విషయాన్ని పంత్‌కు చికిత్స అందించిన డాక్టర్ దిన్షా పార్దీవాలా తెలిపారు. పంత్‌కు జరిగిన ఘోరమైన యాక్సిడెంట్ గురించి దిన్షా వెల్లడిం చారు. 'హాస్పిటల్‌కు తీసుకొచ్చే సమయానికి పంత్ కుడి మోకాలు భాగం పక్కకు జరిగిపో యింది. కుడి చీలమండకు కూడా పెద్ద గాయం అయింది. అతడి శరీరంలో పలు చోట్ల గాజు పెంకులు ఉన్నాయి. చర్మం చీరుకుపోయింది అలాంటి పరిస్థితుల్లో హాస్పిటల్‌కు వచ్చిన పంత్.. 'నేను మళ్లీ ఆడగలానా' అని అడిగాడు'



అని డాక్టర్ గుర్తు చేసుకున్నారు.'అంత పెద్ద ప్రమాదం నుంచి అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డాడు. ఆ ప్రమాదంలో అతడి రక్తనాళాలు దెబ్బతినలేదు. దీంతో ప్రధాన అవయవాలకు ఇబ్బంది కలగలేదు. మోకాలికే పెద్ద దెబ్బ తగిలింది. చర్మం బాగా చీరుకుపో వడంతో కదలడానికి చాలా ఇబ్బంది పడ్డాడు. బ్రష్ చేయడానికి కూడా చాలా కష్టపడేవాడు. పంత్ మోకాలికి సర్జరీ చేసి నాలుగు లిగ్మెంట్లను అమర్చాం' అని డాక్టర్ తెలిపారు. దాదాపు రెండేళ్లు విశ్రాంతి తీసుకున్న పంత్ 2024లో తిరిగి మైదానంలోకి అడుగుపెట్టాడు.

# గిల్ సేనను శనిలా తగులుకున్నాడు 3-ఫార్మాట్ స్టార్‌తో కష్టమే

లీడ్స్ టెస్ట్ పరాజయానికి ప్రతీకారం తీర్చుకో వాలని చూస్తున్న భారత్.. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో చెలరేగి ఆడాలని అనుకుంటోంది. రెండో టెస్ట్‌లో నెగ్గి సిరీస్‌ను సమం చేయాలని పట్టుద లగా ఉంది గిల్ సేన. బ్యాటింగ్‌తో పాటు ఈసారి బౌలింగ్‌లోనూ తడాఖా చూపించాలని భావిస్తోంది. ఆతిథ్య జట్టు బ్యాటర్ల బెండు తీయాలని చూస్తోంది. అందులో భాగంగా పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా నేతృత్వంలో బౌలర్ల బృందం నెట్స్‌లో తీవ్రంగా చెమటో డ్చుతోంది. అయితే ఓ బ్యాటర్ మాత్రం భారత జట్టును ఊపిరి సలపకుండా చేస్తున్నాడు. బౌలి బౌలర్ల బృందం నెట్స్‌లో తీవ్రంగా చెమటో ంగ్ వేయాలంటే భయపడేలా చేస్తున్నాడు. టీమిండియాకు శనిలా దాపురించిన ఆ ఆటగాడు ఎవరు అనేది ఇప్పుడు చూద్దాం.. ఓడించాడు..ఇంగ్లండ్ స్టార్ ఓపెనర్ బెన్ డకెట్ భారత జట్టును భయపెడుతున్నాడు. లీడ్స్ టెస్ట్‌లో టీమిండియా ఓటమికి అతడే ప్రధాన కారణమని చెప్పాలి. ఆ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో 62 పరుగులు చేసిన డకెట్.. రెండో ఇన్నింగ్స్‌లో 149 పరుగుల సూపర్బ్ నాక్‌తో మ్యాచ్‌ను ఇంగ్లండ్ వైపు తిప్పేశాడు. అతడ్ని గానీ ముందే ఔట్ చేసి ఉంటే మ్యాచ్‌లో రిజల్ట్ మరోలా ఉండేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మ్యాచ్ అనే కాదు..



సాధారణంగానే భారత్‌పై డకెట్‌కు మంచి రికార్డులు ఉన్నాయి. 3 ఫార్మాట్లలో అదుర్స్..గత భారత పర్యటనలో ఓ భారీ శతకం బాదాడు బెన్ డకెట్. రాజ్‌కోట్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో 153 పరుగుల వీరోచిత ఇన్నింగ్స్ ఆడాడు. భారత్‌తో మ్యాచ్ అంటే తన బెస్ట్ ఇచ్చేందుకు అతడు ప్రయత్నిస్తున్నాడు. దీనికి తోడు గత రెండేళ్లుగా మూడు ఫార్మాట్లలోనూ అతడు అదరగొడుతున్నాడు. భారీ శతకాలతో ఇంగ్లండ్‌కు కీలక మ్యాచ్ విన్నర్‌గా ఎదిగాడు. నిలకడగా పరుగులు చేస్తూ ప్రత్యర్థులకు గుబులు పుట్టిస్తున్నాడు. దీంతో అతడ్ని ఎలాగైనా ఆపాలని టీమిండియా శిబిరం భావిస్తోంది. డకెట్ కోసం బుమ్రా అండ్ కో స్పెషల్ ప్లాన్స్ వేస్తున్నారని తెలుస్తోంది. అతడ్ని ఔట్ చేస్తే ప్రత్యర్థిని కూల్చడం పెద్ద పనేం కాదని భావిస్తోందట. మరి.. డకెట్‌ను మన బౌలర్లు ఎంతమేరకు నిలువరిస్తారో చూడాలి.

# 6 నెలలు ఒక్క మాట అనలేదు.. హార్దిక్ ఇంత బాధ దాచుకున్నాడా


ప్రతి క్రికెటర్ తన కెరీర్‌లో ఏదో ఒక దశలో గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటారు. ఇటు ఆటలో సరిగ్గా రాణించలేక, అటు జీవితంలోని సమస్యలను పరిష్కరించలేక తీవ్ర ఆటుపోట్లకు గురవుతుంటారు. అయితే ఎన్నో కష్టాలకు ఓర్చి ఆ స్థాయికి చేరిన ప్లేయర్లు.. ఈ దశను కూడా సమర్థవంతంగా దాటి విజయం సాధించడం చూస్తూనే ఉన్నాం. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కూడా అలాంటి కష్టాల కడలిని దాటి సక్సెస్ అయ్యాడు. గతేడాది ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కొన్నాడు పాండ్యా. ఆ సమయంలో కొన్ని నెలల పాటు ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఉండిపోయాడట. ఈ విషయాన్ని స్వయంగా అతడే బయటపెట్టాడు. ఇంతకీ హార్దిక్ ఏమన్నాడంటే..దేశం కోరుకున్న విజయం.. 'టీ20 ప్రపంచ కప్-2024 నెగ్గిన క్షణాలు చాలా ఎమోషనల్. మొత్తం దేశం ఈ విజయా ఎంతో ప్రత్యేకమనే చెప్పాలి. నా చుట్టూ ఎన్నో విషయాలు జరిగాయి. నా విషయంలో చాలా అన్యాయంగా ప్రవర్తించారు. 6 నెలల పాటు నేను ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఎవర్నీ ఏమీ అనలేదు. అయితే నా టైమ్ వస్తుందని నాకు తెలుసు. నా సత్తా చాటేందుకు, నేనేంటో నిరూపించుకునేందుకు అవకాశం వస్తుందని



తెలుసు. అది వరల్డ్ కప్‌తో తీరింది' అని పాండ్యా చెప్పుకొచ్చాడు.కష్టాలకు ఎదురొడ్డి.. టీ20 వరల్డ్ కప్-2024కు ముందు హార్దిక్ ఎక్కువగా వార్తల్లో నిలిచాడు. నటాషా స్టాంకోవిచ్‌కు విడాకులు ఇచ్చేయడంతో ఎక్కడ చూసినా పాండ్యా గురించే న్యూస్, డిస్కషన్స్ నడుస్తూ వచ్చాయి. అదే సమయంలో ఐపీఎల్‌లో గుజరాత్ నుంచి ముంబైకి వచ్చేసిన ఆల్‌రౌండర్.. రోహిత్ శర్మ స్థానంలో ఎంఐ కెప్టెన్‌గా బాధ్యతలు అందుకున్నాడు. దీంతో హిట్‌మ్యాన్ అభిమానులతో పాటు కొందరు ముంబై ఫ్యాన్స్ నుంచి అతడు భారీగా ట్రోలింగ్‌కు గురయ్యాడు. అయితే ఇవన్నీ తట్టుకొని అతడు పొట్టి ప్రపంచ కప్‌లో అదరగొట్టాడు. భారత్ కప్పు గెలుచుకోవడంలో కీలకపాత్ర పోషించాడు.

# నష్టాలతో ప్రారంభం.. ఈరోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే

వరుసగా మూడ్రోజులు లాభాలు ఆర్జించిన దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాన్ని నష్టాలతో ప్రారంభించాయి. దేశీయ సూచీలు తొమ్మిది నెలల గరిష్టానికి చేరడంతో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగారు. మొదట ఫ్లాట్‌గా మొదలైన సూచీలు ఆ తర్వాత నష్టాల బాట పట్టాయి. ఆసియా-పసిఫిక్ ప్రధాన మార్కెట్లు అన్నీ సానుకూలంగానే కదలాడుతున్నాయి. దేశీయ సూచీల నష్టాలకు లాభాల స్వీకరణ మాత్రమే కారణంగా కనిపిస్తోంది. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (84, 058)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత వెంటనే నష్టాల్లోకి కూరుకుపోయింది. టెక్, టెలికామ్ రంగాలు ప్రధానంగా నష్టాల్లో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఉదయం 10 గంటల సమయంలో సెన్సెక్స్ 221 పాయింట్ల నష్టంతో 83, 837 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి




58 పాయింట్ల లాభంతో 25, 578 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో బ్యాంక్ ఆఫ్ బరోడా, హిందుస్థాన్ కాపర్, కెనరా బ్యాంక్, అరబిందో ఫార్మా, ఫెడరల్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. మహానగర్ గ్యాస్, హీరో మోటోకార్ప్, రెడ్డీస్ ల్యాబ్స్, పేజ్ ఇండస్ట్రీస్, ఎస్బీఐ కార్డు షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 104 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 20 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.47గా ఉంది.

# జియో బ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ అప్?డేట్ కనీస పెట్టుబడి ఎంతో తెలుసా


జియో బ్లాక్ రాక్ మ్యూచువల్ ఫండ్ సోమ వారం (జూన్ 30, 2025) తొలి మ్యూచువల్ ఫండ్‌ఆఫర్లను ప్రారంభించింది. ఈ కొత్త ఆఫర్లలో మూడు ఓపెన్ ఎండెడ్ డెట్ స్కీమ్‌లు ఉన్నాయి. వీటిలో జియో బ్లాక్‌రాక్ మనీ మార్కెట్ ఫండ్, జియో బ్లాక్‌రాక్ లిక్విడ్ ఫండ్, జియో బ్లాక్‌రాక్ ఓవర్‌నైట్ ఫండ్ కలవు. ఈ మూడు ఫండ్‌ల కోసం న్యూ ఫండ్ ఆఫర్ జూలై 2 వరకు తెరిచి ఉంటుంది. వీటిలో మీరు కేవలం 500 రూపాయల పెట్టుబడితో కూడా ఈ స్కీమ్‌లలో ఇన్వెస్ట్ చేయవచ్చు. ఈ ఆఫర్‌లను జియో బ్లాక్‌రాక్ ప్లాట్‌ఫామ్ లేదా జీరోధా వంటి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా సబ్‌స్క్రైబ్ చేసుకోవచ్చు.జియో బ్లాక్‌రాక్ ఒప్పందం. .ముకేశ్ అంబానీ నేతృత్వంలోని జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, అమెరికాకు చెందిన ప్రముఖ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ బ్లాక్‌రాక్ సంయుక్తంగా ఈ మ్యూచువల్ ఫండ్ వ్యాపారాన్ని ప్రారంభించాయి. మే నెలలో సెబీ (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) నుంచి ఈ వ్యాపారానికి అనుమతి లభించింది. ఓపెన్ ఎండెడ్ ఫండ్‌లు అంటే పెట్టుబడిదారులు ఎప్పుడైనా ఈ స్కీమ్‌లలో షేర్లను కొనుగోలు చేయవచ్చు లేదా విక్రయించవచ్చు.జియో బ్లాక్‌రాక్ లిక్విడ్ ఫండ్ ఈ ఫండ్ తక్కువ వ్యవధిలో స్థిరమైన ఆదాయాన్ని కోరుకునే పెట్టుబడిదారుల కోసం రూపొందించబడింది. ఇది 91 రోజుల వరకు రెసిడ్యువల్ మెచ్యూరిటీ ఉన్న మనీ మార్కెట్, డెట్ ఇన్‌స్ట్రుమెంట్‌లలో పెట్టుబడి పెడుతుంది. ఈ స్కీమ్‌లో ఎక్సిట్ లోడ్ గ్రేడెడ్ విధానంలో ఉంటుంది. మొదటి రోజు 0.0070% నుంచి మొదలుకాగా, 7వ రోజు నాటికి ఎక్సిట్ లోడ్ పూర్తవుతుంది. ఈ ఫండ్‌లో రిస్క్ స్థాయి తక్కువ నుంచి మోడరేట్ వరకు ఉంటుంది.వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక సైతం ఈ ఆరోపణలకు బలాన్ని ఇచ్చింది. నివేదిక ప్రకారం.. మెటా కంపెనీ ఓపెన్ ఏఐ జ్యూరిచ్ కార్యాలయంలో పని చేసిన ముగ్గురు ప్రముఖ ఏఐ పరిశోధకులు అలెగ్జాండర్ కోలెస్నికోవ్, లూకాస్ బేయర్, జియాహువా జై లను తీసుకుందని.. వీరు




ఓపెన్ ఏఐలో అనుభవజ్ఞులని.. సాంకేతిక నిపుణులుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. కృత్రిమ మేథాలో వెనుకపడిపోతామన్న భయ ంతో మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ సూపర్ అమెరికాకు చెందిన ప్రముఖ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ బ్లాక్‌రాక్ సంయుక్తంగా ఈ మ్యూచువల్ ఫండ్ వ్యాపారాన్ని ప్రారంభించాయి. మే నెలలో సెబీ (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) నుంచి ఈ వ్యాపారానికి అనుమతి లభించింది. ఓపెన్ ఇంటెలిజెన్స్ టీమ్‌ను తీసుకోవాలని నిర్ణయిం చారు. గత కొన్ని సంవత్సరాల్లో మెటా నుంచి అనేక మంది ఏఐ నిపుణులు బయటకు వెళ్లిపోయారు. దాంతో కంపెనీకి చెందిన ఏఐ ప్రాజెక్టుల వేగం మందగించింది. ఈ పరిస్థితిలో మార్పులు తీసుకువచ్చేందుకు రిక్రూట్‌మెంట్‌పై జుకర్ బర్గ్ దృష్టి సారించారు. ఓపెన్ ఏఐ, గూగుల్ వంటి కంపెనీలు ఏఐలో ముందు వరుసలో ఉండగా.. మెటా సైతం తన స్థానాన్ని పదిలం చేసుకు నేందుకు ప్రయత్నిస్తున్నది. ఇది సురక్షితమైన పెట్టుబడి ఎంపిక కోరుకునేవారికి బెస్ట్ ఛాయిస్.మనీ మార్కెట్ ఫండ్ఈ ఫండ్ కూడా స్థిరమైన ఆదాయాన్ని అందించడానికి రూపొందించబడింది. కానీ ఇది ఒక సంవత్సరం వరకు రెసిడ్యూవల్ మెచ్యూరిటీ ఉన్న మనీ మార్కెట్ ఇన్‌స్ట్రుమెంట్‌లలో ఇన్వెస్ట్ చేస్తుంది. ఇది కొంచెం ఎక్కువ వ్యవధి కోసం తక్కువ రిస్క్‌తో పెట్టుబడి పెట్టాలనుకునేవారికి మంచి ఛాయిస్. దీనిలో రిస్క్ స్థాయి కూడా తక్కువ నుంచి మోడరేట్ వరకు ఉండే ఛాన్సుం ది.జియో బ్లాక్‌రాక్ ఓవర్‌నైట్ ఫండ్ఈ ఫండ్ అతి తక్కువ వ్యవధి కోసం పెట్టుబడి పెట్టాల నుకునేవారికి రూపొందించబడింది. ఇది ఒక రాత్రి మెచ్యూరిటీ ఉన్న డెట్, మనీ మార్కెట్ ఇన్‌స్ట్రు మెంట్‌లలో పెట్టుబడి పెడుతుంది. ఈ ఫండ్ వడ్డీ రేటు రిస్క్‌ను తగ్గించడానికి రూపొం దించబడింది. ఇది ఒక రోజు లేదా అంతకంటే ఎక్కువ కాలం పెట్టుబడి పెట్టాలనుకునేవారికి అనువుగా ఉంటుంది. దీనిలో రిస్క్ స్థాయి తక్కువ నుంచి మోడరేట్ వరకు ఉంటుంది.

# దేశవ్యాప్తంగా విస్తరించిన ఈ-పాస్‌పోర్ట్ సేవలు.. ఏంటిది..? దీని వల్ల లాభాలేంటి

దేశంలో పాస్‌పోర్ట్ సేవల వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టింది. పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ (పీఎస్పీ) వెర్షన్ 2.0లో భాగంగా ఈ-పాస్‌పోర్ట్‌ను ప్రవేశపెట్టింది. పాస్‌పోర్ట్‌ల భద్రతను మెరుగు పరచడం, ఇంటర్నేషనల్ ప్రయాణాలను స్ట్రీమ్‌లైన్ చేయడం, నకిలీ, ట్యాంపరింగ్ నుంచి పాస్‌పోర్ట్ హోల్డర్ల వ్యక్తిగత డాటాను సంరక్షి ంచడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఇప్పటివరకు పైలట్ ప్రాజెక్టుగా కొద్ది నగరాలకే పరిమితమైన 'ఈ-పాస్‌పోర్ట్' సేవలను దేశవ్యాప్తంగా విస్తరి స్తున్నట్లు ప్రకటించింది. 'పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ (పీఎస్‌పీ) 2.0' కింద ఈ అత్యాధ ునిక సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ గతవారం అధికారికంగా ప్రకటించిన విషయం



తెలిసిందే. ఈ కొత్త విధానం ప్రయాణికులకు పూర్తిస్థాయి డిజిటల్ ఇండియా అనుభూతిని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఏమిటీ ఈ-పాప్‌పోర్ట్?ఇది సంప్రదాయ పేపర్ డాక్యుమె ంట్ వంటిదే. ఈ-పాస్‌పోర్ట్ కవర్‌పై బంగారు వర్ణపు చిన్న సింబల్ ఉంటుంది. సంప్రదాయ పాస్‌పోర్ట్‌లకు భిన్నంగా ఇందులో ఎలక్ట్రానిక్ చిప్ ఉంటుంది. రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్ఎఫ్ఐడీ) టెక్నాలజీతో ఈ-పాస్‌పోర్ట్ అనుసంధానమై ఉంటుంది. పాస్‌పోర్ట్ కవర్‌లో చిప్, యాంటెన్నా పొందుపరిచి ఉంటాయి. ఈ చిప్‌లోనే పాస్‌పోర్ట్ హోల్డర్ల వ్యక్తిగత, బయోమెట్రిక్ డాటా తదితర కీలకమైన వివరాలు నిక్షిప్తమై ఉంటాయి. తద్వారా అంతర్జాతీయ ప్రయాణాల సమయంలో అథెంటికేషన్ సులభతరం అవుతుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9teluguDaily

# పవన్, విజయ్ దేవరకొండ సినిమాలపై ఒక్కసారిగా అంచనాలు పెంచేసిన నిర్మాత

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తొలిసారి నటిస్తున్న పిరియాడిక్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు' సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. తొలుత జూన్ 12న విడుదల కావాల్సిన ఈ చిత్రం, కొన్ని కారణాల వల్ల జూలై 24కు వాయిదా పడింది. అయితే ఈ లోపు అభిమానుల్లో ఉత్సాహం పెంచేందుకు జూలై 3న ట్రైలర్‌ని విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. అయితే ఈ ట్రైలర్‌పై నిర్మాత నాగ వంశీ సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.మీరు ఏమి ఊహిస్తున్నారో నాకు తెలియదు%ొ% కానీ జూలై 3న రండి. మీకో పెద్ద సర్‌ప్రైజ్ ఉంది!హరిహర వీరమల్లు ట్రైలర్ అసాధారణంగా ఉంటుంది. మీరు గతంలో ఎప్పుడు పవన్‌ని చూడని విధంగా చూస్తారు. అంతేకాదు దానిని ఫీల్ అవుతూనే దానిని గురించి చర్చిస్తారంటూ హైప్ క్రియేట్ చేశారు. ఈ వ్యాఖ్యలతో ఫ్యాన్స్ లో ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పవన్ కళ్యాణ్ యాక్షన్, డైలాగ్ డెలివరీ, స్క్రీన్ ప్రెజెన్స్ ఎలా ఉంటుందో చూడాలని వారు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. పవన్ కళ్యాణ్ ఇందులో ఓ పోరాట యోధుడి పాత్రలో కనిపించనున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మ్యూజిక్ డైరెక్టర్ గా ఎం.ఎం. కీరవాణీ సంగీతాన్ని అందిస్తున్నారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు దాదాపు పూర్తయిన ఈ






సినిమా జూలై 24న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది.పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్, గ్రాండ్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతున్న ఈ యాక్షన్, డైలాగ్ డెలివరీ, స్క్రీన్ ప్రెజెన్స్ ఎలా సినిమా, తెలుగు ప్రేక్షకులకే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించనుంది. మరోవైపు నిర్మాత నాగ వంశీ తాజాగా విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' సినిమా గురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పై సోషల్ మీడియాలో ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై నాగ వంశీ స్పందిస్తూ. "కింగ్‌డమ్‌కు సంబంధించి ఏ పోస్ట్ చేసినా ట్రోల్స్ వస్తున్నాయనేది నిజం. కాకపోతే నన్ను నమ్మండి సినిమా విడుదలయ్యాక, వెండితెరపై అద్భుతం చూపించేందుకు మా టీమ్ ఎంతో కష్టపడుతోంది. ఈ మూవీ చూసిన తర్వాత మీరు ఫీల్ అయ్యే అనుభవం అసాధారణంగా ఉంటుంది అని తెలిపారు.

# కన్నప్పకి పైరసీ దెబ్బ

మంచు విష్ణు, మోహన్ బాబు, ప్రభాస్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్రలలో రూపొందిన కన్నప్ప చిత్రం జూన్ 27న విడుదలై మంచి విజయం సాధించింది. ఈ పాన్ ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకెళ్తోంది. ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని డా. ఎం. మోహన్ బాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో నిర్మించారు. రిలీజ్ అయినప్పటి నుంచే ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. అయితే, ఈ మూవీ సక్సెస్ ఫుల్‌గా నడుస్తున్న సమయంలో 'కన్నప్ప' చిత్రం పైరసీ బారిన పడింది. ఈ విషయంపై హీరో విష్ణు స్పందిస్తూ, ఇప్పటికే 30 వేలకు పైగా పైరసీ లింక్‌లు తొలగించామన్నారు. అయినప్పటికీ పైరసీ కొనసాగుతుండటం బాధాకరమని తెలిపారు."పైరసీలో సినిమా చూడటం అంటే దొంగతనం చేయడమే. మనం మన పిల్లలకు దొంగతనం చేయమని చెప్పము కదా. అలాంటప్పుడు వారిని పైరసీలా సినిమాలు చూడమని ఎలా చెబుతాం?" అని తేలికపాటి ఉదాహరణతో కీలక సందేశం ఇచ్చారు. పైరసీని ప్రోత్సహించకండి. సరైన మార్గంలో సినిమాకు మద్దతు ఇవ్వండి అని విష్ణు విజ్ఞప్తి చేశారు. మేము ఎంతో శ్రమ, పెట్టుబడితో నిరమించే సినిమాలని ఇలా పైరసీ రూపంలో దెబ్బతీయడం కరెక్ట్ కాదు అని విష్ణు పేర్కొన్నారు. సినీ పరిశ్రమకి పైరసీ చాలా



ఇబ్బందిగా మారిందని, పైరసీని అరికట్టేందుకు ప్రేక్షకుల సహకారం కూడా తప్పనిసరి అని ఈ సందర్భంగా విష్ణు పేర్కొన్నారు. సినిమాను థియేటర్లలో లేదంటే అధికారిక ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో మాత్రమే చూసి, తమ కష్టానికి ప్రతిఫలం అందేలా చూడాలని కోరారు.భారీ ప్రాజెక్ట్ గా రూపొందిన కన్నప్ప చిత్రంపౌరాణిక నేపథ్యంతో తెరకెక్కి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. విష్ణు కన్నప్ప మూవీ కోసం తన ఆస్తుల్ని కూడా తాకట్టు పెట్టారు. తనకి ఈ సి నిమా మీదున్న నమ్మకంతో ఇంకా ఎవ్వరికీ ఏ హక్కుల్ని కూడా అమ్మలేదు. సినిమా రిలీజ్ అయిన తరువాత హిట్ టాక్ వస్తుంది.. అప్పుడు తాను చెప్పిన రేటుకే అమ్మేస్తాను అంటూ విష్ణు ఎంతో నమ్మకంగా చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఓటీటీ డీల్ నడుస్తుంది. మరి ఎవరికి హక్కులు దక్కుతాయో, ఓటీటీ డీల్స్‌లో ఎలాంటి చర్చలు జరుగుతాయో.. పది వారాల కంటే ముందుగానే వస్తుందా లేదా తర్వాత వస్తుందా అనేది చూడాలి.

# తనతో మధ్యాహ్నం కూర్చుంటే లేచే సరికి సాయంత్రం అవుతుంది

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలకు కాస్త విరామం ఇచ్చినా, సోషల్ మీడియాలో మాత్రం ఎప్పుడూ ట్రెండింగ్‌లోనే ఉంటుంది. తరచూ ఫోటోలు, రీల్స్ షేర్ చేస్తూ అభిమానులను ఎంటర్‌టైన్ చేస్తోంది. నిన్నటికి నిన్న 'ఫుల్ అప్స్ చేయకపోతే కామెంట్స్ చేయొద్దు' అంటూ ఓ సెటైరికల్ పోస్ట్‌తో ఆకట్టుకున్న సమంత, తాజాగా తన డేలీ లైఫ్‌లోని విశేషాలను పంచుకుంది. మహానటి ఫేం కీర్తి సురేష్‌తో దిగిన ఫోటోను షేర్ చేస్తూ, "లంచ్‌కి మధ్యాహ్నం కూర్చుంటే, లేచేసరికీ సాయంత్రం అయిపోతుంది" అంటూ ఆ పిక్‌కి క్యాప్షన్ పెట్టింది. కీర్తి సురేష్ సమంతకి జిగిరీ దోస్త్ కాగా, వారు అప్పుడప్పుడు కలుస్తూ ఇలా సందడి చేస్తూనే ఉన్నారు.సమంతకి ఇండస్ట్రీలో చాలా మంది స్నేహితులు ఉన్నా, తరచూ కలుసుకునే సన్నిహితులు మాత్రం కొద్ది మంది మాత్రమే. అందులో కీర్తి సురేష్ ముందు వరుసలో ఉంటారు. వీరి స్నేహం 'మహానటి' సినిమా సమయంలో మొదలైంది. సినిమాలో కీర్తి సురేష్ లెజెండరీ నటి సావిత్రి పాత్ర పోషించగా, సమంత జర్నలిస్ట్ మధురవాణిగా కనిపించి అలరించింది.. ఈ సినిమా తర్వాత మొదలైన పరిచయం, ఇప్పటివరకు స్నేహంగా కొనసాగుతోంది. బీచ్ వాల్క్స్, పబ్ పార్టీలు, వెకేషన్లు వీరిద్దరూ కలిసి కనిపించడం చాలా కామన్. తాజాగా వీరిద్దరి లంచ్ మీట్ ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది. "టూ క్యూటీస్ ఇన్ వన్ ఫ్రేమ్" అంటూ ఫ్యాన్స్ కామెంట్ల వర్షం



కురిపిస్తున్నారు.ప్రస్తుతం ఈ ఇద్దరు హీరోయిన్స్ తమ తమ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. సమంత ఇంటర్నేషనల్ సిరీస్ రక్త్ బ్రహ్మాండ్ కోసం పని చేస్తోంది.మరోవైపు తన నిర్మాణంలో మంచి సినిమాని తెరకెక్కించేందుకు పలు కథలు వింటుంది. ఇక కీర్తి సురేష్ విషయానికి వస్తే వరుస సినిమాలతో దూసుకుపోతున్నది. ఆమె నటించిన ఉప్పు కప్పురంబు చిత్రం విడుదలకు రెడీ అవుతుండగా, మరో ప్రాజెక్ట్ "రివాల్వర్ రీటా" షూటింగ్ దశలో ఉంది. వీరిద్దరు ఓ పక్క కెరీర్‌లో బిజీగా ఉంటూనే, మరో పక్క స్నేహానికి విలువ ఇస్తూ కలిసి గడిపే సమయం అభిమానులందరిని ఎంతగానో ఆకట్టుకుంటోంది.

# బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్, ఆయన కుటుంబం గురించి సోషల్

నడుస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. తాజాగా తన ఫ్యామిలీపై నడుస్తున్న ట్రోలింగ్ గురించి అభిషేక్ బచ్చన్ స్పందించారు. తనతో పాటు తన భార్య ఐశ్వర్యరాయ్, కూతురు ఆరాధ్య బచ్చన్ పై సోషల్ మీడియాలో చేస్తున్న అనేక అవమానకరమైన కామెంట్లను అభిషేక్ బచ్చన్ తీవ్రంగా ఖండించారు. తన కుటుంబంపై ఇలాంటి అసత్య ప్రచారాలు ఎలాంటి ప్రభావం చూపుతాయో చెబుతూ ఆన్‌లైన్ ట్రోలింగ్‌ని తీవ్రంగా ఖండించారు. ఈటైమ్స్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన అభిషేక్.. ఒకప్పుడు నాపై వచ్చే విమర్శలను పెద్దగా పట్టించుకునే వాడిని కాదు. కానీ ఇప్పుడు కుటుంబం ఉన్నందున అవి నన్ను ఎంతగానో బాధిస్తున్నాయని అన్నారు. ఈ రోజు నాకు ఒక కుటుంబం ఉంది. ఇలాంటి వార్తలు ఎంతో బాధిస్తాయి. ట్రోలింగ్ గురించి నేను ఏదైనా వివరణ ఇవ్వాలని ప్రయత్నించినా, దాన్ని కూడా వక్రీకరించడం చేస్తారు. నెగెటివ్ వార్తలకే ఇక్కడ ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. నేను ఎవరికైతే జవాబుదారీగా ఉండాలో, వారు మీరు కాదు అంటూ అభిషేక్ అన్నారు.నెగెటివ్ వార్తలు సృష్టించేవాళ్లు తమ మనస్సాక్షికే సమాధానం చెప్పుకోవాల్సిన అవసరం ఎంతైన





ఉంది. ఇలాంటి వాటి వల్ల నేను పెద్దగా ప్రభావితం కాను కానీ ఇందులో కుటుంబాలు కూడా ఇమిడి ఉంటాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రోలింగ్ అనే కొత్త ఫ్యాషన్ నడుస్తోంది అభిప్రాయపడ్డారు అభిషేక్ బచ్చన్.. కంప్యూటర్ స్క్రీన్ వెనుక అజ్ఞాతంగా దాక్కుని ఇష్టం వచ్చిన రాతలు రాయడం చాలా సులభం. కాని ఆ మాటలు ఎదుటివారిని ఎంతగా బాధిస్తాయో కాస్త గ్రహించాలి. ఎంతటి వారినైన ఇలాంటివి చాలా బాధిస్తాయి. మీ విషయంలో కూడా ఇలానే జరిగితే ఎలా ఉంటుంది అని ప్రశ్నించారు. ఒకవేళ మీకు దమ్ముంటే అవే మాటలు నా ముఖం మీద చెప్పండి. నా ముఖం మీదే చెప్పే వారిలో నిజాయితీ ఉందని భావించి గౌరవిస్తాను అంటూ అభిషేక్ పేర్కొన్నారు.

# నితిన్ నువ్వు ఆ స్థాయికి రాలేదు

నితిన్ సినీ జర్నీ గురించి ఉన్నది ఉన్నట్లు ముక్కుసూటిగా చెప్పారు నిర్మాత దిల్ రాజు. నితిన్ హీరోగా ఆయన నిర్మించిన 'తమ్ముడు' జులై 4నపేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో నితిన్ దిల్‌రాజుల మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. 'దిల్'తో నిర్మాత అయిన రాజు దానినే ఇంటి పేరుగా మార్చుకున్నారు. ఈ సందర్భంగా నితిన్ అడిగిన ప్రశ్నకు ముక్కుసూటిగా సమాధానంఇచ్చారు. 'దిల్'కీ'తమ్ముడి'కీ మధ్యలో నితిన్‌లోచూసిన మార్పులేంటి? ప్లస్, మైనస్‌లు రెండూచెప్పండి" అని నితిన్ ప్రశ్నించగా "నటుడిగా 22 ఏళ్లు సుదీర్ఘ జర్నీ చేశావు. నాకంటే చిత్ర పరిశ్రమలో ఒక సంవత్సరం సీనియర్‌వి. నువ్వు 2002లో హీరో అయితే, నేను 2003లో నిర్మాతని అయ్యా. నీకు నాకూ అనుభవం వచ్చింది. నాకు ఎలాగైతే పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే శక్తి వచ్చిందో నీకు అలాగే వచ్చింది.నీకంటే జూనియర్‌నిఅయినా, కెరీర్‌ల ఒక్కోటి సాధించుకుంటూ ఈ స్థాయికి వచ్చా. నిన్ను కూడాఅలాగే ఊహిం చుకున్నా. ఎందుకంటే 'దిల్'తీసేటప్పుడు నువ్వు..'ఆర్య' చేసేటప్పుడుఅల్లు అర్జున్‌లు ఫ్యూచర్‌స్టార్స్ అని నేను భావించాను. దిల్ రాజు భార్య తేజస్విని గతంతో పోల్చితే తన వ్యక్తిగత జీవితంలోనూ, వృత్తిపరమైన విషయాలల్లోనూ ఓపెన్‌గా మాట్లాడుతూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా మారింది. ఇటీవల భర్తతో కలిసి పారిస్‌కి వెకేషన్‌కి వెళ్లిన సందర్భంగా అక్కడి ఫొటోలు తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసి నెటిజన్లను ఆకట్టుకుంది.ఇదిలా ఉండగా, పెళ్లి తర్వాత తొలిసారి ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తేజస్విని తన చదువు, కెరీర్, ప్రేమ, పెళ్లి వంటి ఎన్నో ఆసక్తికర విషయాలను పంచు





కుంది. "హైదరాబాద్‌లో పుట్టి పెరిగాను. నా విద్యాభ్యాసం మొత్తం గర్ల్స్ ఇన్‌స్టి ట్యూషన్లలోనే సాగింది. స్కూలింగ్ సెయింట్ ఆన్స్‌లో, ఇంటర్ శ్రీ చైతన్యలో పూర్తయ్యింది.'దిల్'కీ'తమ్ముడి'కీ మధ్యలో నితిన్‌లోచూసిన మార్పులేంటి? ప్లస్, మైనస్‌లు రెండూచెప్పండి"నాకు ఎలాగైతే పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయా లు సాధించుకుంటూ ఈ స్థాయికి వచ్చా. నిన్ను కూడాఅలాగే ఊహిం చుకున్నా. ఎందు కంటే 'దిల్'తీసేటప్పుడు నువ్వు..'ఆర్య' నేను భావించాను. అని నితిన్ ప్రశ్నించగా "నటుడిగా 22 ఏళ్లు సుదీర్ఘ జర్నీ చేశావు. నాకంటే చిత్ర పరిశ్రమలో ఒక సంవ త్సరం సీనియర్‌వి. నువ్వు 2002లో హీరో అయితే, నేను 2003లో నిర్మాతని అయ్యా. నీకు నాకూ అనుభవం వచ్చింది. డిగ్రీను కస్తూరిబా గాంధీ కళాశాలలో చేసి, నాచారంలోని సెయింట్ పియస్ కళాశాలలో బయోకెమిస్ట్రీలో పీజీ పూర్తిచేశాను. మా అమ్మ హైకోర్ట్ అడ్వకేట్.నువ్వు మాత్రం ఆ మార్కును సాధించలేకపోయావు"అని చెప్పారు దిల్ రాజుమధ్యలో నితిన్ అందుకుం టూ..'తవ మ్ముడి'తో పూర్వ వైభవం వస్తుందా? అనిఅడగ్గా, 'ఈ సినిమాతో సక్సెస్‌ఫుల్ హీరో అవుతావు. ఇది సరిపోదు. కొడితే'ఎల్లమ్మ'తో కొట్టాలి' అని దిల్‌రాజు సమాధానం ఇచ్చారు. 'బలగం' ఫేమ్ వేణు ఎల్దండి దర్శకత్వంలో 'ఎల్లమ్మ' రానుంది. ఈ సినిమాను కూడా దిల్ రాజు నిర్మిస్తున్నారు.ఇక నితిన్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'తమ్ముడు' చిత్రానికి వేణు శ్రీరామ్ దర్శకత్వం వహించారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమీ గౌడ తదితరులు కీలక పాత్ర లు పోషించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్నఈసినిమా జులై 4న విడుదల కానుంది.

# కిరణ్ అబ్బవరం మూవీ ఫస్ట్ లుక్ విడుదల..

## ప్రభాస్ సినిమా ఫస్ట్ లుక్‌ని కాపీ కొట్టావా ఏంటి?

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్‌లో వైవిధ్యమైన చిత్రాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా చిత్రాలు చేస్తున్నారు. ఇక ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఈ చిత్రానికి జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. యుక్తి తర్జా కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాను హాస్య మూవీస్ మరియు రుద్రాంశ్ సెల్యులోయిడ్స్ బ్యానర్లపై రాజేష్ దండ మరియు శివ బొమ్మక్ నిర్మిస్తున్నారు.ఈ రోజు చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో కిరణ్ అబ్బవరం మాస్ అవతారంలో మెరిసాడు.చేతులతో లుంగీ పట్టుకుని స్టైల్‌గా ముందుకు నడుస్తున్న విధానం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఆయన వెనుక భాగంలో ఫైర్ ఎఫెక్ట్‌లతో తయారైన హార్ట్ షేప్ బాటిల్స్ డెకరేషన్ బాగుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే కొన్ని వర్గాలు ఈ పోస్టర్ డిజైన్‌ను ప్రభాస్ నటించిన 'రాజాసాబ్' మూవీ పోస్టర్‌కు పోలికలు ఉన్నాయని అంటున్నారు. ఈ విషయం పై యూనిట్ ఇంకా స్పందించలేదు .ఇక ఈ సినిమాకు చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.కిరణ్ అబ్బవరం %-% చేతన్







భరద్వాజ్ కలయికలో ఇది మూడో చిత్రం.గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'ఎస్ఆర్ కళ్యాణమండపం', 'వినరో భాగ్యము విష్ణు కథ' చిత్రాలు మంచి స్పందన పొందాయి. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధమయ్యారు.చిత్రం 2025లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మాస్ కామెడీ, ఎమోషన్స్, యాక్షన్ అంశాలతో ఈ సినిమా మంచి హైప్‌ను సొంతం చేసుకుంటోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ తో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. మరి కిరణ్ అబ్బవరం ఈసారి బాక్సాఫీస్ దగ్గర ఏ మేరకు మెప్పిస్తారో చూడాలి. ఇక ఇదిలా ఉంటే కిరణ్ అబ్బవరం సతీమణి రహస్య గోరఖ్ ఈ ఏ డాది మేలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ఈ అద్భుతమైన క్షణాన్ని సోషల్ మీడియా వేదికగా ఫ్యాన్స్‌తో ఫొటోను షేర్ చేశాడు. వేళా విశేషంతో మూవీతో పెద్ద సక్సెస్ అందుకుంటాడా అనేది చూడాలి.

# ఈ వారం థియేటర్స్, ఓటీటీలో సందడి చేసే సినిమాలు ఏంటో తెలుసా?

ప్రతి వారం ప్రేక్షకులకి వినోదం పంచేందుకు అటు థియేటర్, ఇటు ఓటీటీలలో వైవిధ్యమైన సినిమాలు రెడీగా ఉంటున్నాయి. ఈ వీకెండ్?లో బ్లాక్?బస్టర్ మూవీలు, ఆసక్తికర వెబ్? సిరీస్?లు రిలీజ్ కానుండగా, వాటి కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నితిన్, సప్తమి గౌడ జంటగా వేణు శ్రీరామ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'తమ్ముడు' చిత్రం జులై 4న థియేటర్స్‌లో విడుదల కానుంది. సిద్ధార్థ్ కథానాయకుడిగా శ్రీగణేశ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం '3 బీహెచ్‌కే' చిత్రాన్ని తెలుగు, పిల్లలతో పాటు పెద్దల్ని విశేషంగా ఆకట్టుకున్న ఈ జురాసిక్ ప్రపంచంలో ఏడో భాగం 'జురాసిక్ వరల్డ్ రీ బర్త్' పేరుతో తెరకెక్కింది. జులై 4న ఈ చిత్రం ఇంగ్లీష్‌తో పాటు, భారతీయ భాషల్లోనూ రిలీజ్? కానుంది.ఇక ఓటీటీ విషయానికి వస్తే.. ఈ వారం ఓటీటీలో వచ్చే చిత్రాలు, వెబ్‌సిరీస్‌లు చూస్తే.. అమెజాన్ ప్రైమ్ వీడియోలో హెడ్ ఆఫ్ స్టేట్ (మూవీ) జులై 2 నుండి స్ట్రీమ్ కానుండగా, ఉప్పు కప్పురంబు (మూవీ) జులై 4 నుండి స్ట్రీమ్ కానుంది. ఇక నెట్‌ఫ్లిక్స్ లో చూస్తే..

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861